08-06Pg1exHMNWJQEV:Layout 1 6/8/23 12:45 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
8-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 128, పేజీలు : 10+6 వెల : 6.50

ఈదురుగాలులకు కదిలిన గూడ్సు, ఆరుగురు మృతి 2లో

ఉద్యోగం మానేస్తున్నారని 8 మంది హత్య 13లో

# 10 వేల మంది 'పెర్మనెంట్'

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ

● జిపిఎస్ పేరిట కొత్త పెన్షన్ విధానం ● గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్‌కు రూ. 445కోట్ల రుణాలు ● గ్రూప్- 1, 2 పోస్టుల భర్తీకి ఆమోదం ● టెన్త్‌లో ఉత్తమ విద్యార్థులకు అవార్డులు ● రాష్ట్రంలో 6840 కొత్త పోస్టుల మంజూరు ● సిఎం జగన్ అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయాలు



**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు-2023(జిపిఎస్) పేరుతో కొత్త పెన్షన్ విధానం అమలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, 12వ పిఆర్సీ ఏర్పాటుకు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. బుధవారం ఉదయం 11గంటలకు వెలగపూడి సచివాలయంలో సిఎం జగన్ నేతృత్వంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.ఈ సమావేశం 63 అజెండా అంశాలను కీలకంగా తీసుకుని చర్చను ప్రారంభించింది. సిపిఎస్ ఉద్యోగుల కోసం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ బిల్లు ప్రవేశపెట్టింది. సిఎం జగన్ తన ప్రజా సంకల్పపాదయాత్రలో భాగంగా సిపిఎస్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు.అయితే వాగ్దానం అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందంటూ ఉద్యోగ సంఘాలు ఆందోళన చేస్తున్న పరిస్థితులున్నాయి.

ఎట్టిపరిస్థితుల్లో సిపిఎస్‌నురద్దుచేస్తామని ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నాయకులతో జరిపిన చర్చల్లో స్పష్టం చేసింది.ఈ క్రమంలో నేడు జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిపిఎస్ రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు.సిపిఎస్ స్థానంలో కొత్తగా గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ ప్రవేశపెట్టేందుకు మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది.ఉద్యోగుల భద్రత కోసం సీపీఎస్ స్థానంలో ఏపీ జీపీఎస్ బిల్లు తీసుకొని వచ్చినట్లు ప్రతిపాదన ఆమోదం సందర్భంగా సిఎం జగన్ వెల్లడించారు. సిపిఎస్ రద్దు చేస్తే అందుకు ప్రత్యామ్నయంగా ఉద్యోగులకు పూర్తి స్థాయి ప్రయోజనం కలిగించేదిశలో నూతన పెన్షన్ విధానం అమలు చేయాలని సిఎం జగన్ అధికారులకు తెలిపారు. గతంలో ఉండే ఒపిఎస్ పథకానికి సమానంగా ఉండేలా జిపిఎస్ అమలవుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తరువాత 50శాతం పెన్షన్ తగ్గకుండా చర్యలు తీసుకుంటారు. గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ ముసాయిదాకు మంత్రిమండలి ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్-1, గ్రూప్-2 పోస్టు భర్తీకి నిర్ణయం తీసుకుంటున్నట్లు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది .మొత్తం 1000 వరకు పోస్టులను భర్తీ చేసేందుకు సిఎం జగన్ సూత్రప్రాయం అంగీకరించారు.

అందుకు అనుగుణంగా మంత్రి వర్గం సమావేశంలో ప్రతిపాదిత అంశాన్ని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసే చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. పిఆర్సీని క్రమం తప్పకుండా తీసుకుని వచ్చే దిశలో 12 వేతనసవరణకు అంగీకరించింది. ఉద్యోగుల వేతనాలను భారీగా సవరిస్తూ, వారికి పూర్తి స్థాయి ప్రయోజనాన్ని కల్పిస్తూ 12వ పీఆర్సీ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.ఈ అంశాన్ని ఇటీవల మంత్రుల కమిటీతో ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల్లో ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ఈ అంశంపై మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది.2022 జనవరి1వ తేది నుంచి ఉద్యోగులందరికి ఏరియర్స్‌తో 2.73శాతం డిఎ వర్తింపచేయనుంది. దీనిపై ఇటీవల జరిగిన మంత్రుల కమిటీసమావేశంలో ప్రభుత్వం కీలక వాగ్దానం చేసింది.మంత్రివర్గంలో ఆ ≫2



## వైద్య విధాన పరిషత్ రద్దు

### కేబినెట్ నిర్ణయం

### - సమాచార మంత్రి వేణు

**విజయవాడ, జూన్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి వైద్య విధాన పరిషత్ (ఏపివివిపి)ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ నిర్ణయాన్ని అనుసరించి అందులో పని చేస్తున్న 14,653మంది సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని సమాచార పౌరసంబంధాలశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ(వేణు) స్పష్టం చేసారు. బుధవారం సాయంత్రం మంత్రి వేణు సిఎం జగన్ అధ్యక్షత జరిగిన మంత్రిమండలి సమావేశంలో నిర్ణయాలను వివరిస్తూ వైద్యపరిషత్ రద్దు ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంద న్నారు.ఈ వ్యవస్థను రద్దుచేస్తూ మంత్రివర్గం నిర్ణయంతీసుకుందన్నారు. పౌరసరఫరాల కార్పొ ≫2

## 'ముందస్తు' ఉండదు

### అన్నీ షెడ్యూలు మేరకే: సిఎం జగన్

**విజయవాడ,జూన్ 7, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికల ఊహాగానాలకు సిఎం జగన్ చెక్ పెట్టేసారు.వచ్చే ఏడాది షెడ్యూల్డ్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని తెల్చిచెప్పారు. ఎపిలో సార్వత్రిక ఎన్నికలు జరగడానికి ఇంకా సమయం ఉన్నప్పటికి సిఎం జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తారు, ముందస్తు ఎన్నికలకు వెళ్తారు అని విపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి,అంతే కాకుండా తామె ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమేనని ప్రకటిస్తున్నాయి.ఆ దిశలో విపక్షాల ప్రయత్నాలు ప్రారంభించాయి. ఈ క్రమంలో బుధవారం జరిగిన మంత్రిమండలి సమావేశం అనంతరం ముందస్తు ఎన్నికలపై మంత్రులతో ఆయా అంశాలపై సిఎం జగన్ మాట్లాడుతూ స్పష్టతను ఇచ్చారు. ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని తెల్చిచెప్పారు. ఎన్నికలకు ఇంకా మిగిలి ఉన్నది తొమ్మిది నెలలేనన్నారు. ఈ తొమ్మిది నెలలు మనం కష్టపడితే మన అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి స్థాయి గెలుపు మనదేనన్నారు. తొమ్మిది నెలలు పాటు కష్టపడండి, మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు. జనంతో కలిసి ఉండటానికి,వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిం ≫2

## కోర్టులో కాల్పులు 3లో

### బుల్లెట్ గాయాలతో గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మృతి

## ఒడిశా రైలు దుర్ఘటన సిగ్నల్ వైఫల్యం కాకపోవచ్చు! 13లో

## ఖరీఫ్‌కు 'మద్దతు' పెంపు



### రైతులకు శుభవార్త చెప్పిన కేంద్రం

### సాధారణ వరి రూ. 2,183, పెసలు రూ. 8,558, వేరుశెనగ రూ. 6,377

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త :** రైతాంగానికి కేంద్రం శుభవార్త చెప్పింది. 2023-24 ఖరీఫ్ సీజనుకు సంబంధించి పంటలపై కనీస మద్దతు ధరను పెంచుతూ కీలక నిర్ణయించింది. ఈ మద్దతు ధర పెంపునకు బుధవారం కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వరి క్వింటాలుకు 143 రూపాయలు చొప్పున, మూంగ్ దాల్ క్వింటాలుకు 803 రూపాయలు చొప్పున, రాగులు క్వింటాలుకు 268 రూపాయలు పెంచింది. సాధారణ వరి క్వింటాలుకు ప్రస్తుతం 2,040 రూపాయలు ఉండగా దానికి అదనంగా 143 రూపాయల మేర పెంచిన కేంద్రం 2,183 రూపాయలుగా నిర్ణయించింది. అలాగే ఎ గ్రేడ్ ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రస్తుతం 2,060 రూపాయలు ఉండగా, దానికి అదనంగా 163 రూపాయలు పెంచిన కేంద్రం, క్వింటాలు 2,203 రూపాయలుగా ఖరారు చేసింది. అదేవిధంగా పెసలు కనీస మద్దతు ధర ప్రస్తుతం 7,755 రూపాయల ఉండగా, దాన్ని 10.4 శాతం మేర పెంచి క్వింటాలుకు 8.558 రూపాయలు చేసింది. హైబ్రిడ్ జొన్నలు క్వింటాలు కనీస మద్దతు ధర 2.970 రూపాయల ఉండగా, దానికి 210 రూపాయలు పెంచి 3,180 రూపాయలకు, రాగులు క్వింటాలు 3,578 రూపాయలు ఉండగా, దానికి 268 రూపాయలు పెంచి 3,846 రూపాయలు, వేరుశెనగ క్వింటాలుకు 3,578 రూపాయల నుండి 268 రూపాయలు పెంచి 6,377 రూపాయలు చేసింది. సజ్జలు ఎంఆర్‌పి రూ.150 పెరిగి ధర రూ.2500కు చేరింది. పత్తి మధ్యస్థాయి పింజ రూ.6,620,పత్తి పొడువుపింజ రూ.7020 కనీస ధర నిర్ణయించింది.

## నీటి నిల్వలు పుష్కలం: మంత్రి అంబటి

### ప్రకాశం బ్యారేజివద్ద డెల్టాకు సాగునీరు విడుదల చేసిన మంత్రి

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు పంటల సేద్యానికి అనుగుణంగా సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలున్నాయని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు.ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ తరుణం ప్రారంభ కావడానికి ఇంకా నెల వ్యవధి ఉన్నా ముందుగానే సాగునీరు విడుదల చేస్తున్నామన్నారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద ఖరీఫ్ సీజన్ వ్యవసాయ అవసరాల కోసం కృష్ణా డెల్టాకు 1000 క్యూసెక్కుల నీటిని మంత్రి అంబటి రాంబాబు బుధవారం ఉదయం విడుదల చేసారు.ఆయనతో పాటుగా మంత్రి జోగి రమేష్,విజయవాడ నగర కేంద్ర,పశ్చిమ నియోజకవర్గాల శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, వెల్లంపల్లి శ్రీనివాస్,దూలం నాగేశ్వరరావు,ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావులు,ఇరిగేషన్ అధికారులు కృష్ణమ్మకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, పూలు, పండ్లు, గాజులు,పసుపు,కుంకుమ,సారెను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కృష్ణా,గుంటూరు జిల్లాల కాల్వలకు నీరు విడుదల చేసినట్లు తెలిపారు.గతంలో జూన్ నెలాఖరుగాని, జూలై మొదటివారంలోగాని నీరు వదిలేవారన్నారు.

అయితే ముఖ్యమంత్రి జగన్ ముందస్తు ప్రణాళికతో రిజర్వాయర్‌లో నీరు సమృద్ధిగా ఉందన్నారు.నీరు ముందుగానే విడుదల చేయడం వలన ఖరీఫ్ సాగు ముందు ఆరంభమగుతుందన్నారు.మూడు పంటల సాగుతో పాటు ప్రకృతి విపత్తుల నుంచి రైతులకు ఇబ్బంది ఉండదన్నారు. పులిచింతలలో 34 టీఎంసీల నీరు ఉందన్నారు. అక్కడి నుంచే నీటిని రైతుకు అందిస్తున్నామన్నారు. పట్టిసీమ నుంచి తీరు తెచ్చే అవసరం ప్రస్తుతం లేదన్నారు. సిఎం జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత సాగునీటికి కొరత లేదన్నారు.వరదలు వచ్చినప్పుడు తట్టుకోవడానికి సన్నద్ధంగా ఉనా న్నమన్నారు.విజయవాడలో కృష్ణానది ముంపు ప్రమాదం ఉన్నచోట రిటైనింగ్ వాల్ కట్టడం వలన ఎంతో ప్రయోజనం ఉందన్నారు.ప్రస్తుతం విడుదల చేసిన నీటి వలన 13 లక్షల ఎకరాల డెల్టాకు ప్రయోజనం లభిస్తుందన్నారు.నీటిని విడుదల చేసినందున రైతులు త్వరగా నారుమళ్లు,పంటలు వేసుకోవాలని రైతులను కోరుతున్నట్లు తెలిపారు.మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ వరుణదేవుడి ఆశీస్సులతో ప్రాజెక్టులన్ని జలకళలో నిండిపోయాయన్నారు. రైతులకు సిఎం జగన్ పాలనలో దిగుబడి అధికంగా వచ్చిందన్నారు.మద్దతు ధర కుడా లభించిందన్నారు.ఈ రోజు కృష్ణా డెల్టా వాసులకు పండుగ రోజనన్నారు.



బుధవారం విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్న మంత్రిఅంబటిరాంబాబు

## వానలు.. వచ్చేశాయ్!

### రేపు కేరళను తాకనున్న నైరుతి పవనాలు, ఆంధ్ర, తెంగాణకు వర్షసూచన



**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** మండుటెండల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. మరో 24 గంటల్లో దేశంలోకి నైరుతి రుతు పవనాలు ప్రవేశించనున్నాయి. ఈ మేరకు ఈ విషయాన్ని బుధవారం భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజాగా ప్రకటన చేసింది. నైరుతి రుతుపవనాలు తొలుత కేరళ తీరాన్ని తాకనున్నాయని వెల్లడించింది. ఆ తర్వాత క్రమంగా దేశంలోని అన్ని ప్రాంతాలకు రుతు పవనాలు విస్తరించనున్నాయని తెలిపింది. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడు, లక్షదీప్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా తీవ్ర తుపానుగా మారిన సైక్లోన్ బైపర్ జాయ్ వల్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా ఈ నెల 4వ తేదీన రుతుపవనాలు కేరళకు రానున్నట్లు మే నెలలో భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ నికోబర్ దీవుల్లో రుతుపవనాల రాక మందగించడంతో మరల అది కూడా వాయిదా పడినట్లు మంగళవారం వెల్లడించింది. అయితే బైపర్ జాయ్ తీవ్ర తుపాను కారణంగా రుతుపవనాల కదలికలో మార్పులు చోటు చేసుకుని వాటి విస్తరణ వేగంగా జరిగింది. దీనికి తగినట్లుగా దక్షిణ అరేబియా సముద్రం మీదుగా గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ వివరించింది. ఈ గాలులు క్రమంగా బలపడుతున్నాయని చెప్పింది. అలాగే ఆగ్నేయ అరేబియా సముద్ర ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై ఉందని, ఇవన్నీ రుతు పవనాల రాకకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కాగా తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.



## ఔను! వాళ్లిద్దరు కౌగిలించు కున్నారు.. ముద్దులు కూడా..

తిరుమల ఆలయం సమీపంలో సినీ నటి కృతిసనన్, దర్శకుడు ఓంరౌత్ తీరు వివాదాస్పదం 3లో

## ఠాకూర్‌తో రెజ్లర్ల భేటీ



### కేంద్ర మంత్రికి 5 డిమాండ్లు ప్రకటించిన రెజ్లర్లు

### 15 దాకా ఆందోళన వాయిదా

**న్యూఢిల్లీ, జూన్ 7:** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటోన్న బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు చేపట్టిన నిరసనలో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఆందోళనపై స్పందించిన కేంద్రప్రభుత్వం వారిని మరోసారి చర్యలకు ఆహ్వానించింది. ఈ క్రమంలోనే కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో రెజ్లర్లు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ముందు రెజ్లర్లు 5 డిమాండ్లను ఉంచినట్లు తెలుస్తోంది. బుధ వారం ఉదయం బజ్‌రంగ్ పునియా, సాక్షి మాలిక్ చర్చల నిమిత్తం అనురాగ్ ఠాకూర్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా రెజ్లర్లు 5 డిమాండ్లను కేంద్ర మంత్రి ముందుంచినట్లు తెలిపింది. ఆ డిమాండ్లు ఇలాఉన్నాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవిని మహిళకు అప్పగించాలి. బ్రిజ్ భూషణ్ గానీ, ఆయన కుటుంబసభ్యులుగానీ రెజ్లింగ్ సమాఖ్యలో భాగంకాకూడదు.రెజ్లింగ్ సమాఖ్యలో అవినీతి ఆరోపణలువచ్చిన నేపథ్యంలో పాలక మండలికి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి. ఏప్రిల్ 28న జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఉద్రిక్తతల కారణంగా మాపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలి. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి.కాగా ప్రభుత్వంతో రెజ్లర్లు చర్చలు జరపడం వారంలో ఇది రెండోసారి.

08-06Pg2exHMNWJQE:Layout 1 6/8/23 12:43 AM Page 1





బుధవారం సెర్బియాలోని బెల్‌గ్రేడ్‌లో మహాత్మాగాంధీ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# పరిహారం కోసం తప్పుడు క్లెయిమ్‌లు!

**భువనేశ్వర్, జూన్7:** ఒడిశా రైలు ప్రమాద ఘటన మిగిల్చిన విషాదం యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తే కొంత మంది దురాశపరులు చనిపోయిన వారి ఆత్మలు కూడా క్షోభించేలా ప్రవర్తిస్తూ మరింత గాయపరుస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం సొమ్ములు కాజేయడానికి ఎంతకైనా తెగిస్తున్నారు. ఇంకా ఎవరూ గుర్తించని మృతదేహాల వద్దకు వచ్చి అవి తమవారివేనంటూ లేని కన్నీళ్లను ఒలకబోస్తున్నారు. ఆదివారం చోటుచేసుకున్న ఓ ఘటనతో ఒడిశా ప్రభుత్వ అధికారులు రైల్వే అధికారులను అప్రమత్తం చేశారు. ఒడిశా రైలు ప్రమాదంలో మృతిచెందిన ప్రయాణికుల మృతదేహాలను భద్రపరిచిన బాలాసోర్‌లోని తాత్కాలిక శవాగారం వద్ద అధికారులు బిజీగా ఉన్నారు. కొంతమంది బాధితులు తీసుకొచ్చిన పత్రాలను పరిశీలిస్తున్నారు. ఇంతలో 40 ఏళ్ల ఓ మహిళ అక్కడికి వచ్చింది. తన పేరు గీతాంజలి దత్తా అని, తాను కటక్ నుంచి వచ్చానని తెలిపింది. జూన్2న ప్రమాదానికి గురైన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైల్లో తన భర్త ప్రయాణించాడని అతడి ఆచూకీ తెలియడంలేదని అధికారులకు చెప్పింది. అధికారులకు ఆమె కొన్ని ఫొటోలు చూపించి అందులో ఆమె భర్త ఉన్నారేమో చూసుకోవాలని పోలీసులు సూచించారు. ఆమె కొన్ని ఫొటోలను చూసిన తర్వాత ఓ వ్యక్తి ఫొటో చూపిస్తూ అతడే తన భర్త అని చెప్పింది. అయితే అలా చెపుతున్నప్పుడు ఆమె ముఖంలో ఎలాంటి విచారణ లేకపోవడాన్ని ఓ అధికారి గుర్తించారు. ఆమె ప్రవర్తనా తీరుపై అనుమానం వచ్చి పక్కకు తీసుకెళ్లి విచారించారు. కటక్‌లో ఆమె ఎక్కడ ఉంటారో చిరుమానా అడిగి తెలుసుకుని అక్కడి పోలీసులను అలర్ట్ చేశారు. కటక్ జిల్లాలోని బారంబాలో ఆమె భర్త బతికే ఉన్నారని అక్కడి పోలీసులు కాసేపటి తరువాత చెప్పారు. గీతాంజలిని అదుపుకలోకి తీసుకుని గట్టిగా మందలించడంతో మృతులకు కుటుంబాలకు ప్రభుత్వం అందించే పరిహారం కోసం తాను అలా చేసినట్లు అంగీకరించింది. ఆమెను మందలించి వదిలేసిన పోలీసులు ఆ తర్వాత అధికారులను అప్రమత్తం చేశారు.

అయితే కథ ఇంతటితో ముగిలేదు. కటక్ వెళ్లిన తర్వాత గీతాంజలికి చేదు అనుభవం ఎదురైంది. ఆమెపై ఆమె భర్త బిజయ్ దత్తా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నేను చనిపోయినట్లు చిత్రీకరించి, ప్రజాధనాన్ని కాజేసేందుకు ప్రయత్నించిన మోసపూరిత చర్యలకు పాల్పడిన నా భార్యపై కఠిన చర్యలు తీసుకోండి అంటూ బిజయ్‌దత్తా తన ఫిర్యాదులో కోరారు. బిజయ్, గీతాంజలి గత 13 ఏళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు.

ఒడిశా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల పరిహారం ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోడీ రూ.2 లక్షల పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ సొమ్మును కాజేసేందుకు కుట్రపూరిత చర్యలకు పాల్పడే ముప్పు ఉన్నట్లు తాజా ఉదంతం బహిర్గతం చేసింది.

# 10 వేల మంది 'పెర్మనెంట్'

మేరకు నేడు తీర్మానం చేసారు. ఉద్యోగులకు అంటే కొత్తగా ఏర్పాటైన జిల్లా ఒప్పంద కాంట్రాకు కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అద్దె అలవెన్సు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. మంత్రి మండలి సమావేశంలో హెచ్‌ఆర్‌ఏను 12శాతం నుంచి 16శాతానికి పెంచుతూ తీర్మానం చేసారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీరణకు ఆమోదం తెలిపింది.దీని వలన 2014 జూన్2నుంచి పనిచేస్తున్న 10వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రయోజనం జరుగుతుంది.జగనన్న అమ్మఒడి పథకాన్ని జూన్ 28వ తేదిన అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.18.58లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు స్మార్ట్ మీటర్లు బిగింపునకు రూ.6,888 కోట్లు వ్యయం చేసేందుకు మంత్రివర్గం ఆమోదించింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ నెట్ కోసం రూ.445 కోట్ల రుణాల కోసం కెబినెట్ అనుమతినిచ్చింది రాష్ట్రంలోని కొత్త మెడికల్ కళాశాలలకు 706 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.చిత్తూరు డైరీ ప్లాంటుకు చెందిన 28 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదిక ఇచ్చేందుకు కేబినెట్ అంగీకరించింది. ఏపీ పౌరసరఫరాల కార్పోరేషన్ ద్వారా రూ.5వేల కోట్లు రుణ సేకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.పదో తరగతి పరీక్షల్లో ప్రతి కనబర్చిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రధానం చేయడానికి నిర్ణయించింది.జూన్12 నుంచి 17వ తారీఖుకు వరకు పాఠశాలల విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి విద్యాకానుక వారోత్సవాలను నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. విశాఖపట్టణంలో మార్చిలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ఎంఓయూలుపై సంతకాలు చేసిన పలు కంపెనీలకు భూమిని కేటాయించాలనే నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్-1, గ్రూప్-2 పోస్టు భర్తీకి నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం 1000 వరకు పోస్టులను భర్తీ చేసేందుకు సిఎం జగన్ సూత్ర ప్రాయం అంగీకరించారు.అందుకు తగినట్లుగా మంత్రిమండలి సమావేశం గ్రూప్-1,గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది.రాష్ట్రంలో 6,840 కొత్త పోస్టుల మంజూరు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇందులో పోలీసు బెటాలియన్ ఖాళీలు 3,920 పోస్టులు ఉన్నాయి.2,118కొత్త మెడికల్ కాలేజీలతో సహా మరి కొన్ని శాఖల్లో ఖాళీ పోస్టులు ఉన్నాయి.ఇవన్ని భర్తీ చేయడానికి మంత్రిమండలి ఆమోదించింది. బిసి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో రెగ్యూలర్ ఉద్యోగుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. సహకార సంఘాల్లో సూపర్ న్యూమరీ పోస్టుకు, కడప మానసిక వైద్య కళాశాలల్లో 116 పోస్టుల భర్తీకి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అప్‌గ్రేడ్‌కు ,కొత్తగా 23 పోస్టులకు కేబినేట్ ఆమోదం తెలిపింది.పలాసలో కిడ్నీ రెసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్‌కు 41 మెడికల్ ఆఫీసర్లుకు ఆమోదం కేబినేట్ ఆమోదం తెలిపింది.476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నైట్ వాచ్‌మెన్ పోస్టులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.అ గ్రికల్చర్ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ ఈఈ పోస్టును ఈఈగా అప్‌గ్రేడ్ చేసారు.రాష్ట్రంలోని వివిధ శాఖల్లో గుర్తించిన శాఖల్లో ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని ఈ సమావేశంలో సీఎం జగన్ ఆదేశించారు.కొత్తగా నిర్మించి అయిదు మెడికల్ కాలేజీల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి 706 వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన ఆధునీక వైద్యవిధానం అందాలని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.

# 'ముందస్తు' ఉండదు

చండి. మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు. గడప, గడపకు కార్యక్రమంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచిచొరవ చూపించారన్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలిగామన్నారు. 10వేల మంది ఒప ్పంద ఉద్యోగులకు క్రమబద్ధీకరించామన్నారు.మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే,దానికి కారణం చేస్తామన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామన్నారు.చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు.మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు,జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన,చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు.వాటిని కుడా సమన ్వయంతో తట్టుకోవాలన్నారు.ఎన్నికలకు ఇంకా 9 నెలలు కాలం ఉందనే అలసత్వం లేకుండా ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు.



బుధవారం నవీముంబయిలో టిటిడి ఆలయ నిర్మాణం భూమిపూజలో పాల్గొన్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్, టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి తదితరులు

# కెనడాలో 700 మంది భారత విద్యార్థుల ఆందోళన

**కెనడా, జూన్ 7:** కెనడాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థుల్లో సుమారు 700 మంది భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఫేక్ అడ్మిషన్ లెటర్లతో దేశంలోకి అడుగుపెట్టారని ఆరోపిస్తూ వారందరిని ఇండియా పంపించేందుకు కెనడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈ విద్యార్థులకు నోటీసులు జారీచేశారు. చదువు పూర్తిచేసి ఉద్యోగాలు చేసుకుంటున్న వారికీ నోటీసులు అందాయి. దీంతో విద్యార్థులంతా ఆందోళనకు దిగారు. కెనడాలోని వివిధ వర్సిటీల్లో చదువుతున్న ఇండియన్ స్టూడెంట్లు, వివిధ ఉద్యోగాలుచేస్తున్న వారు రోడ్డెక్కారు. నోటీసులు అందుకున్న వారిలో ఎక్కువ మంది పంజాబ్‌కు చెందిన వారేనని సమాచారం. మిస్సుసాగా సిటీలోని కెనడా బార్డర్ సర్వీస్ ఏజెన్సీ (సిబిఎస్ఎ) ప్రధాన కార్యాలయం ముందు భారతీయ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. లంగర్ తరహాలో రోడ్డుపైనే వంటలు చేసుకుని తింటూ, రాత్రుళ్లు కూడా అక్కడే నిద్రిస్తున్నారు. చదువులో టాపర్లుగా ఉన్న తమకు ఫేక్ అడ్మిషన్ లెటర్లతో కెనడా రావాల్సిన అవసరం ఏముందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. తమలో కొంత మంది ట్రావెల్ ఏజెంట్ల చేతిలో మోసపోయామని చెప్పారు. బాధిత విద్యార్థులపైన చర్యలు తీసుకోవడమేంటని వారు నిలదీస్తున్నారు. సాయం చేయాలంటూ ఇమ్మిగ్రేషన్ వ్యవహారాల మంత్రి సియాన్ ఫ్రాజర్‌ను అభ్యర్థించగా, న్యాయం చేస్తామంటూ ఆయన హామీ ఇచ్చారని విద్యార్థులు చెబుతున్నారు. కాగా కెనడాలోని కొంతమంది రాజకీయ నాయకులు ఈ ఆందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు.

# ఈదురుగాలులకు కదిలిన గూడ్సు

## చక్రాల కిందపడి ఆరుగురు దుర్మరణం

**ఝాజ్‌పూర్,జూన్ 7:** ఒడిశాలో ఐదురోజులక్రితం జరిగిన మూడురైళ్ల ఢీ ప్రమాదం మరువకముందే వరుసవెండి ప్రమాదాలు ఎదురవుతున్నాయి. సికింద్రాబాద్ అగర్తలా ఎక్స్‌ప్రెస్‌రైలులో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడింది. అదేవిధంగా బెంగాల్‌లోని కోల్‌కత్తా సెక్షన్‌లో అజ్మీర్‌వెళ్లే రైలులో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడటంతో ప్రయాణీకులు బెంబేలెత్తిపోయారు.ఇపుడు తాజాగా మరో రైలు ప్రమాదంజరిగింద. ఇక్కడి ఝాజ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో గూడ్స్‌రైలుకు చెందిన నిరుపయోగ బోగీ చక్రాలకింద నలిగి ఆరుగురు కార్మికులు మృతిచెందారు. రైల్వేస్టేషన్‌లో కొంత కాలంగా ఇంజన్‌లేని గూడ్స్‌రైలు నిలిపి ఉంది. బుధవారం రైల్వేమరమ్మతులు చేయడానికి కార్మికులు రాగా ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీనితోగూడ్స్‌బోగీ కింద రైల్వే కార్మికులు తలదాచుకున్నారు. ఆ సమయంలో భారీ ఈదురుగాలులకు బోగీలు కదలడంతో రైలు చక్రాల కింద నలిగిపోయి ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి.

### వారం - వర్జ్యం

**8-6-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
పంచమి రా.10-41; శ్రవణం రా.10-51
శే.వర్జ్యం ఉ.05-42;
తిరిగి వర్జ్యం తె.02-34 ల 04-03
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** వ్యాపారులకు ఆశించిన లాభాలు ఉండకపోవచ్చు. విద్యార్థులకు విజయం.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. విద్యార్థులకు బాగుంటుంది.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రుణాలు చేస్తారు.

**మీనం:** సోమరితనం దరిచేరనివ్వకండి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అత్యంత ఖరీదైన నగరంగా న్యూయార్క్



**వాషింగ్టన్, జూన్ 7:** ప్రవాసులు నివసించడానికి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా న్యూయార్క్ నిలిచింది. గతంలో ఈ స్థానంలో ఉన్న హాంకాంగ్ ఇప్పుడు ద్వితీయ స్థానానికి చేరింది. మరోవైపు అద్దెలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో సింగపూర్ ఈ జాబితాలో తొలి ఐదు స్థానాల్లోకి ఎగబాకింది. అధిక ద్రవ్యోల్బణం, అద్దెలు పెరగడమే న్యూయార్క్‌లో ప్రవాసులు నివసించడం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిందని 'ఈసీఏ ఇంటర్నేషనల్స్ కాస్ట్ ఆఫ్ లివింగ్ ర్యాంకింగ్స్ 2023' నివేదిక తెలిపింది. జెనీవా, లండన్ ఈ జాబితాలో వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. గత యేడాది 13వ స్థానంలో ఉన్న సింగపూర్ ఈ సారి ఏకంగా తొలి ఐదు నగరాల జాబితాలోకి ఎగబాకడం విశేషం. సాధారణంగా ఆసియా నగరాలు ఈ జాబితాలో కిందకు వెళుతూ ఉంటాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ద్రవ్యోల్బణం తక్కువగా ఉండడమే దీనికి కారణం. కానీ ఈ సారి ట్రెండ్‌కు భిన్నంగా సింగపూర్‌పైకి ఎగబాకింది. ఈ జాబితాలో ఇస్తాంబుల్ ఏకంగా 95 స్థానాలు పైకి ఎగబాకి 108వ స్థానంలో నిలిచింది. అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆర్థిక విధానాల వల్ల ఇటీవల టర్కీలో ధరలు 80శాతం పెరిగాయి. ఇదే ఇస్తాంబుల్ తక్కువ సమయంలో ఖరీదైన నగరంగా మారడానికి దోహదం చేసింది. వినియోగ వస్తువులు, సేవల ధరలు, అద్దెలను ఆధారంగా చేసుకొని ఈసీఏ ఇంటర్నేషనల్ ఈ జాబితాను సిద్ధంగా చేస్తుంది. 120 దేశాల్లోని మొత్తం 207 నగరాలకు ర్యాంకులను కేటాయిస్తోంది.రష్యా నుంచి వలసలు పెరుగుతున్న నేపథ్యంలో దుబాయ్‌లో అద్దెలు దాదాపు 33 శాతం పెరిగాయి. దీంతో ఈ నగరం జాబితాలో 12వ స్థానంలో నిలిచింది. ఐరోపాకు చెందిన చాలా నగరాలు ఈ జాబితాలో పైకి ఎగబాకాయి. కానీ నార్వే, స్వీడన్ సిటీలు మాత్రం బలహీన కరెన్సీల కారణంగా కిందకు దిగజారాయి. తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా ఫ్రాన్స్ నగరాలు కూడా ఖరీదైన నగరాల జాబితాలో కిందకు వెళ్లాయి. బలహీన కరెన్సీ, తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా ఫ్రాన్స్ నగరాలు కూడా ఖరీదైన నగరాల జాబితాలో కిందకు వెళ్లాయి. బలహీన కరెన్సీ, తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా చైనా నగరాలు కూడా ప్రవాసులు నివసించడానికి ఖరీదు విషయంలో అనువుగా మారాయి.

# వైద్య విధాన పరిషత్ రద్దు

రేషన్ ద్వారా రూ.5వేల కోట్లు రుణసేకరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. సిఎం జగన్ అన్ని వర్గాలకు ప్రయోజనం కల్పించే దిశలోనే నిర్ణయాలు తీసుకుంటారన్నారు.అన్నట్లుగానే ఉద్యోగులు సిపిఎస్‌ను రద్దు చేసి జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.అనంతపురం,సత్యసాయి జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపినట్లు స్పష్టం చేసారు.రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలను కమిటీలకు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ ఆలయాల నిర్వహణ బాధ్యత అర్చకులదేనన్నారు.ఐదేళ్ల పాటు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.పాడి రైతులకు సరైన ధర కల్పించామన్నారు. ఇవాళ పాలసేకరణ పెరిగిందన్నారు.పాల ధర పెరిగిందన్నారు.అమూల్ వల్ల పాడి రైతులకు మేలు జరిగిందన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి విద్యాకానుక కిట్స్‌ను విద్యార్దులకు అందించాలని మంత్రివర్గం నిర్ణయించుకుందన్నారు.మూడవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్దులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపుకు నిర్ణయాన్ని మంత్రి మండలి తీసుకుందన్నారు.విశాఖ మానసిక వైద్యశాలలో 11 పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటనల్లో మృతులకు కేబినెట్ సంతాపం తెలిపినట్లు వెల్లడించారు.బాధితుల కోసం 50 అంబులెన్స్ పంపించినటు ్ల తెలిపారు.ఇందుకు మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలో ఆధార్‌కార్డుకు చట్టబద్ధతను కల్పించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్-2023 ద్వారా చట్ట సవరణ చేసారు.దీని వలన ఆధార్ కార్డు లీగల్ ఐడెంటీ వస్తుంది,ఈ ఆర్డినెన్స్‌ను మంత్రి వర్గం ఆమోదించింది. 2017- డెఫ్ ఒలింపిక్స్ టెన్నిస్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం విజేత ఇండియన్ డెఫ్ టెన్నిస్ కెప్టెన్ కుమారి షేక్ జాఫ్రిన్‌కు సహకార శాఖొ డిప్యూటీ రిజిస్ట్రార్ గ్రూప్-1 సర్వీసు కింద నియమాకం చేసేందుకు మంత్రి సమావేశం నిర్ణయించింది.,సమచార పౌరసంబంధాల రాష్ట్ర కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/06/23

| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 155144 | 1st Prize Rs.100000/- 639591 |
| 2nd Prize Rs.7000/- 58069 | 2nd Prize Rs.7000/- 79651 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19432 20365 41968 49674 60954 | 17385 60688 66142 74922 81842 |
| 62230 67203 70064 70411 79332 | 88026 93223 96029 99281 99624 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1390 1642 2885 3431 4343 4466 5671 | 0746 1051 1661 3349 3566 5444 5480 |
| 8524 8703 9506 | 6006 8152 9350 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0029 1628 6630 7564 7733 7785 7841 | 0828 1110 1213 1615 1641 1868 1933 |
| 8197 8709 9063 | 2115 5466 9043 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1569 2722 4506 6151 7414 8924 | 0106 1364 2907 3979 5211 6786 8526 |
| 0184 1616 2832 4543 6174 7530 8991 | 0170 1500 2987 4000 5359 7051 8562 |
| 0198 1621 2852 5097 6306 7647 9229 | 0349 1562 3078 4101 5448 7353 8675 |
| 0305 1708 2876 5147 6421 7671 9290 | 0432 1591 3154 4129 5470 7465 8777 |
| 0424 1717 3122 5232 6588 7884 9413 | 0519 1617 3254 4147 5553 7543 8850 |
| 0440 1724 3435 5276 6727 7918 9490 | 0546 1625 3383 4314 5619 7729 9271 |
| 0443 1880 3497 5327 6743 7931 9796 | 0629 1949 3513 4364 5869 7855 9462 |
| 0622 2002 3543 5521 6931 8025 9819 | 0696 1969 3564 4532 5961 7910 9485 |
| 0642 2316 3664 5576 6954 8440 9874 | 0786 2123 3699 4601 6070 8016 9695 |
| 0871 2370 3748 5642 6964 8519 9977 | 0788 2207 3722 4701 6264 8221 9861 |
| 0963 2449 4027 5864 6988 8534 | 0867 2424 3750 4802 6275 8254 |
| 0977 2529 4084 5868 7038 8551 | 0871 2573 3767 5051 6296 8289 |
| 1010 2556 4115 5931 7149 8592 | 1050 2662 3823 5072 6382 8340 |
| 1182 2626 4139 6033 7236 8683 | 1179 2743 3832 5105 6490 8375 |
| 1526 2631 4471 6093 7395 8849 | 1197 2795 3854 5150 6624 8410 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:07/06/23

| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 623329 | 1st Prize Rs.100000/- 489765 |
| 2nd Prize Rs.7000/- 09361 | 2nd Prize Rs.7000/- 11959 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04122 19132 21793 28898 29486 | 05423 06572 15355 18747 26627 |
| 65246 66329 69100 71068 85846 | 62247 75570 87175 95817 99115 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0077 0215 1234 2248 2753 5633 6119 | 1141 4157 4850 5309 6352 7015 7197 |
| 6206 7588 8928 | 9011 9357 9892 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0909 3157 4226 4349 4805 6857 7079 | 1264 1492 2014 3031 3454 4966 7062 |
| 7651 8758 8857 | 8083 8222 9009 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1509 3093 5024 6197 7610 9355 | 0048 2718 4151 5700 6842 8342 9164 |
| 0371 1612 3287 5107 6199 7757 9479 | 0367 2735 4163 5735 6865 8353 9241 |
| 0391 1733 3344 5209 6327 7864 9550 | 0464 2830 4252 5885 6931 8373 9283 |
| 0531 1737 3364 5216 6386 8071 9562 | 0525 2918 4283 5890 7055 8535 9444 |
| 0535 1757 3781 5397 6443 8103 9580 | 0531 2967 4357 5903 7201 8548 9485 |
| 0561 1990 3786 5463 6491 8152 9755 | 0755 3041 4489 5908 7232 8565 9527 |
| 0709 2035 3793 5497 6516 8244 9765 | 0816 3068 4555 5984 7390 8627 9714 |
| 0844 2075 3818 5548 6836 8305 9792 | 0947 3109 4586 6062 7668 8823 9728 |
| 0890 2198 3854 5554 6881 8443 9831 | 1066 3123 4668 6154 7710 8831 9782 |
| 1059 2393 3902 5663 7096 8639 9878 | 1479 3270 4710 6287 7816 8833 9828 |
| 1203 2574 4027 5717 7338 8756 | 1582 3310 4844 6577 7840 8848 |
| 1213 2744 4141 5852 7398 8923 | 1629 3477 5041 6582 7846 8864 |
| 1242 2751 4599 5881 7478 8929 | 1841 3925 5144 6620 7855 8876 |
| 1460 2889 4852 6048 7490 9105 | 1921 3990 5603 6655 8047 8971 |
| 1474 3014 4992 6054 7533 9316 | 2248 4034 5634 6793 8210 9088 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/06/23

| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.100000/- 747643 | 1st Prize Rs.50000/- 417482 |
| 2nd Prize Rs.7000/- 75269 | 2nd Prize Rs.7000/- 41053 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09125 25920 34759 59533 78524 | 02181 06796 25161 26347 67685 |
| 78601 83241 86019 86422 95642 | 75903 76227 79750 94836 99020 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0364 2483 2662 4040 4253 5733 5942 | 2743 3558 3981 4962 5095 7533 7700 |
| 7000 7482 7486 | 8370 9083 9960 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0274 1139 2013 2278 2354 4374 5991 | 0998 1583 2447 2586 3146 3236 4169 |
| 7257 7544 9014 | 4752 7077 8799 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1833 3556 5077 6522 7856 9314 | 0203 1387 2043 3362 4694 7627 9220 |
| 0298 1938 3675 5136 6547 7924 9362 | 0333 1468 2108 3444 4785 7784 9230 |
| 0342 2127 3805 5419 6664 8005 9601 | 0446 1692 2164 3478 4839 7818 9287 |
| 0394 2173 3818 5580 6829 8103 9622 | 0483 1722 2165 3552 4929 8170 9449 |
| 0553 2337 3904 5603 6971 8255 9671 | 0512 1759 2254 3568 5620 8284 9452 |
| 0621 2696 4056 5690 7080 8392 9718 | 0525 1843 2340 3810 5663 8285 9521 |
| 0696 2699 4074 5715 7128 8415 9829 | 0683 1852 2523 3845 5919 8288 9566 |
| 0730 2713 4102 5823 7195 8599 9841 | 0736 1913 2834 3848 6071 8432 9736 |
| 0743 2763 4150 5834 7303 8732 9930 | 0866 1928 2843 3903 6113 8435 9744 |
| 0929 2775 4476 5836 7323 8794 9934 | 0898 1964 2866 3948 6153 8460 9856 |
| 1106 2905 4495 6016 7437 8857 | 0961 1979 2892 3991 6246 8499 |
| 1134 3075 4684 6056 7512 8922 | 1146 1996 2900 4031 6545 8554 |
| 1159 3122 4723 6083 7697 8930 | 1153 2000 3267 4077 7051 8717 |
| 1771 3296 4743 6268 7764 9215 | 1199 2002 3300 4263 7355 8888 |
| 1796 3297 4896 6302 7769 9294 | 1211 2018 3356 4581 7457 8969 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 549904 | 1st Prize Rs.50000/- 647762 |
| 2nd Prize Rs.7000/- 19543 | 2nd Prize Rs.7000/- 06336 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05018 05627 09386 54206 61880 | 02030 22324 40108 43445 55365 |
| 64080 77724 84479 85053 93604 | 69384 72057 75730 77103 90511 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0289 0725 2445 2844 3012 3881 4362 | 1899 4141 4694 4813 5859 6357 6437 |
| 4738 4797 7281 | 6803 8189 8196 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0733 2078 2143 2432 2680 3422 3865 | 0138 0249 2264 2443 4006 6079 6954 |
| 4714 5556 9426 | 7840 8945 9310 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 1612 3040 4115 5738 7717 9154 | 0033 1373 2780 4299 6168 7801 9357 |
| 0071 1702 3053 4155 5873 7720 9185 | 0056 1618 2946 4426 6339 7807 9380 |
| 0106 1720 3286 4327 5899 7911 9187 | 0166 1627 2951 4770 6428 8136 9651 |
| 0122 2151 3360 4330 5974 7917 9323 | 0205 1632 2964 4792 6470 8167 9672 |
| 0215 2280 3565 4380 6161 8068 9408 | 0253 1765 3001 4804 6682 8249 9700 |
| 0273 2326 3620 4387 6295 8069 9455 | 0528 1766 3112 4940 6875 8269 9716 |
| 0352 2329 3644 4572 6315 8074 9582 | 0809 2038 3166 5016 6907 8932 9809 |
| 0749 2510 3662 4794 6605 8256 9583 | 0886 2044 3235 5030 6982 8951 9870 |
| 0886 2554 3686 4867 6630 8308 9680 | 0936 2215 3266 5354 7001 8986 9919 |
| 1114 2790 3777 4933 6670 8354 9977 | 1014 2299 3320 5522 7069 8997 9924 |
| 1250 2909 3791 5012 6716 8621 | 1049 2401 3618 5793 7071 9000 |
| 1279 2957 3990 5062 6997 8780 | 1153 2428 3663 5798 7117 9107 |
| 1309 2988 3997 5083 7020 8982 | 1180 2465 3913 5951 7118 9143 |
| 1399 3007 4015 5280 7333 9041 | 1270 2532 3955 5996 7511 9225 |
| 1466 3010 4108 5630 7495 9143 | 1351 2740 4124 6084 7566 9356 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/06/23

| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.50000/- 745841 | 1st Prize Rs.50000/- 454354 |
| 2nd Prize Rs.7000/- 34379 | 2nd Prize Rs.7000/- 43919 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00974 14054 25475 28032 56503 | 16305 23613 35118 58816 82140 |
| 67581 68641 81620 84360 95763 | 92911 93134 94758 95575 95781 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1505 2689 3964 4237 4578 4989 5903 | 0043 0331 2376 2867 2897 3799 9186 |
| 5936 7062 9462 | 9582 9841 9984 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1072 1168 1893 5996 7431 7572 8027 | 0815 1476 2339 2444 2710 5657 6539 |
| 8167 9102 9642 | 6980 7581 7950 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0161 2254 3646 5060 6513 8382 9621 | 0047 1495 2721 4050 5637 7360 9225 |
| 0336 2315 3649 5624 7096 8420 9628 | 0060 1737 2848 4183 5827 7390 9269 |
| 0443 2445 3692 5802 7223 8551 9668 | 0202 1758 2880 4206 5962 7682 9413 |
| 0598 2674 3758 5848 7232 8709 9730 | 0275 1876 2884 4238 5967 7686 9526 |
| 1098 2698 3820 5929 7307 8716 9761 | 0610 1912 2917 4439 6184 7820 9542 |
| 1179 2916 4009 5930 7394 8831 9806 | 0752 1992 2986 4682 6190 7861 9594 |
| 1333 3110 4035 5972 7485 8842 9870 | 0958 2159 3151 4855 6206 7967 9914 |
| 1640 3167 4070 6047 7541 8916 9873 | 0972 2172 3277 4872 6285 8057 9923 |
| 1720 3252 4077 6134 7551 9026 9965 | 1043 2283 3418 4985 6353 8116 9948 |
| 1734 3322 4331 6173 7556 9078 9966 | 1177 2452 3496 5230 6389 8126 9995 |
| 1793 3401 4546 6197 7653 9225 | 1204 2461 3542 5304 6524 8329 |
| 1966 3422 4626 6268 7773 9313 | 1245 2520 3638 5327 6802 8625 |
| 2092 3462 4658 6336 7812 9314 | 1316 2592 3841 5360 6937 8645 |
| 2125 3494 4968 6387 7955 9483 | 1361 2637 3864 5385 7210 8701 |
| 2169 3627 4981 6425 8143 9579 | 1397 2659 3999 5632 7327 8937 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/06/23

| SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 859233 | 1st Prize Rs.50000/- 836708 |
| 2nd Prize Rs.7000/- 61444 | 2nd Prize Rs.7000/- 58375 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15520 26847 37409 48169 48984 | 14713 25193 25924 36534 47442 |
| 59729 72307 83421 94139 94645 | 58876 69436 71624 82626 93452 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0269 3533 4032 4391 5415 6044 6358 | 2146 2625 3818 4114 4639 5734 6256 |
| 7655 9186 9253 | 7178 7705 8163 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0789 1528 1587 2378 3228 3557 5662 | 0996 1309 1492 2757 3135 3725 4115 |
| 6134 7295 8182 | 4579 7027 7149 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1520 2848 3983 5452 7021 8827 | 0020 1613 3191 5474 6267 7168 8346 |
| 0051 1646 2897 3989 5590 7269 8858 | 0025 1776 3226 5478 6270 7257 8351 |
| 0166 1682 2977 4002 5682 7371 9107 | 0119 1798 3233 5595 6289 7258 8499 |
| 0196 1742 2982 4094 5786 7592 9133 | 0141 1889 3360 5645 6334 7371 8577 |
| 0337 1744 3107 4183 5895 7705 9397 | 0332 1942 3422 5674 6336 7392 8706 |
| 0441 1770 3125 4451 5980 7800 9536 | 0367 1962 3440 5694 6347 7408 8762 |
| 0609 1980 3178 4488 6130 8121 9741 | 0447 2086 3521 5695 6365 7628 8943 |
| 0636 2016 3196 4845 6246 8159 9746 | 0513 2217 3595 5727 6368 7732 9758 |
| 0654 2283 3204 5013 6266 8259 9831 | 0598 2264 4824 5758 6369 7780 9783 |
| 0798 2327 3263 5030 6447 8340 9970 | 0732 2295 4998 5760 6413 7810 9999 |
| 0805 2336 3264 5173 6491 8425 | 0985 2583 5098 5763 6461 7872 |
| 0848 2465 3449 5190 6572 8448 | 1144 2665 5309 5823 6674 7874 |
| 1195 2504 3624 5300 6762 8549 | 1222 2891 5418 6042 6811 7977 |
| 1285 2673 3776 5314 6903 8590 | 1417 2995 5426 6128 6871 7980 |
| 1329 2751 3929 5339 7001 8823 | 1549 3153 5452 6215 7087 8025 |

# ఔను! వాళ్లిద్దరు కౌగిలించుకున్నారు..ముద్దులు కూడా..



## తిరుమల ఆలయం సమీపంలో సినీ నటి కృతిసనన్, దర్శకుడు ఓంరౌత్ తీరు వివాదాస్పదం, మండిపడుతున్న భక్తులు, ప్రజాసంఘాలు

**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో 'ఆదిపురుష్' చిత్రం దర్శకుడు ఓమ్‌రౌత్, సినీనటి కృతి సనన్‌ను హగ్‌చేసుకుని, ముద్దులు పెట్టడం వివాదాస్పదంగా మారింది. దేవుడి పట్ల భక్తి విశ్వాసాలతో,రామాయణం ఇతిహాసంతో ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మిత మైన 'ఆదిపురుష్'చిత్రం ప్రీరిలీజ్ తిరుపతిలో జరిగిన తరువాత దర్శకుడు ఓమ్‌రౌత్, సినీనటి కృతి సనన్‌తో కలసి బుధవారం ఉదయం తిరుమలకువచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఇద్దరూ చిత్రబృందంతో కలసి దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయంలో రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం తీసుకున్నారు. శ్రీవారితీర్థప్రసాదాలు అందుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన సినీనటి కృతి సనన్, దర్శకుడు ఓమ్‌రౌత్ ఇద్దరూ పదిఅడుగులు ముందుకేసి వైభవోత్సవ మండపం సమీపంలో ఇద్దరూ హగ్ చేసుకున్నారు. ఆ తరువాత ముద్దులు పెట్టుకుని వీడ్కోలు పలికారు. ఈ చేష్టలతో ఒక్కసారిగా అక్కడ ఉన్న భద్రత సిబ్బంది, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా రంగానికి చెందినవారైనా ఆలయసాంప్రదాయాలు, మర్యాద పాటించరా?అనే ప్రశ్నలు, విమర్శలు వెల్లువెత్తాయి. సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయం పరిసరాలు పవిత్రంగా భావిస్తారు. అలాంటిది బుధవారం ఉదయం ఏకంగా వైభవోత్సవ మండపం వద్ద ఇలా వికృత చేష్టలు చేసుకోవడంతో అటు భక్తులు ఇటు ప్రజాసంఘాలు, బిజెపి, ఆర్ఎస్ఎస్, సినీ దర్శకుడు త్రిపురనేని చిట్టిబాబు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదేవుని సన్నిధిలో ఇలాంటి చిల్లరపనులు ఏంటని భక్తులు మండిపడుతున్నారు. బాలీఉడ్ కల్చర్ అయినా దేవుని చెంత ఇలా చేయడం తప్పుకాదా?దేవుని పట్ల భక్తితో ఉండటం గోప్పఅని వ్యాఖ్యానించారు. ఏకంగా చిత్ర యూనిట్‌పైనే భక్తులు తమ కోపాన్ని వ్యక్తం చేశారు. తిరుమల ఆలయం సమీపంలో ఆదిపురుష్‌చిత్రం నటి కృతి సనన్, దర్శకుడు ఓంరౌత్ చేసిన తీరు పెద్ద వివాదంగా మారింది. గతంలో ఏకంగా ఓ సినీనటి, భర్తతోకలసి పాదరక్షలు ధరించి ఆలయం ముందు ఫోటోఫోజులుకు దిగి, చివరకు భక్తుల ఆగ్రహంతో క్షమాపణలతో సరిపెట్టేశారు. తాజాగా బుధవారం ఉదయం ఆలయం సమీపంలో జరిగిన ఈ చేష్టలపై అటు టిటిడి అధికారులు ఇటు భద్రత విభాగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సిందే. ఇదిలా ఉండగా తిరుమల ఆలయం ముందు సినీనటి, దర్శకుడు ముద్దులు పెట్టుకోవడం జుగుప్సాకరంగా ఉందని. వెంటనే భక్తులకు క్షమాపణలు చెప్పాలని బిజెపి నాయకులు రమేష్‌నాయుడు, భానుప్రకాష్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ సంఘటన్ ప్రతినిధి తురగా శ్రీరామ్ డిమాండ్ చేశారు.



## నేడు జమ్మూ ఆలయంలో మహాసంప్రోక్షణ

### భక్తులకు గోవిందుని దర్శనం

**తిరుమల,జూన్ 7ప్రభాతవార్త ప్రతినిధి:** మంచుకొండ జమ్మూకాశ్మీర్‌ప్రాంతంలో మజీన్ గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణకు ముహూర్తం సిద్ధమైంది. ఆలయంలో శాస్త్రోక్తంగా బుధవారం ఉదయం వైదిక కార్యక్రమాలు జరిపించిన అర్చకులు యాగశాలలో కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన(విగ్రహప్రతిష్ట)సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహించారు. నేటి ఉదయం 7.30గంటల నుండి 8.15 గంటల వరకు మిధున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహించనున్నారు. ఉదయం 9.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఢిల్లీ ఆలయ సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కంకణ భట్టార్ రామకృష్ణ దీక్షితులు, డిప్యూటీ ఇఒలు గుణ భూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ రఘువర్మ, ఇఇ ఎలక్ట్రికల్ చెంగల్రాయలు, ఎఇఒ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్ సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో దేశప్రజలు సుభిక్షంగా ఉండాలి

### విద్యాప్రసన్నతీర్థస్వామి

**తిరుమల, జూన్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు దక్షిణ కర్నాటక కుక్కేసుబ్రమణ్యమఠం పీఠాధిపతి హెచ్‌హెచ్ విద్యాప్రసన్న తీర్థ స్వామి తెలిపారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు చేరుకున్న స్వామికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయఅర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న విద్యాప్రసన్న తీర్థస్వామి తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శనం చేసుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కమీషన్ల కోసమే స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**గుంతకల్లు టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :** అదాని ఇచ్చే కమీషన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అదానితో చేతులు కలిపి విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మోపుతోందన్నారు. బుధవారం అనంతపురం జిల్లా గుంతకల్లులోని స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత జూన్ నెలలోనే విద్యుత్ చార్జీలు మూడు మార్లు పెంచడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తూచా తప్పకుండా పాటిస్తున్నారన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆ సంస్కరణలు వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌ను 2020 డిసెంబర్ చివరికి పూర్తి చేస్తామని మూడుమార్లు తేదీలు మార్చినా పూర్తిచేయలేకపోయారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజలను మభ్యపెట్టేందుకే అమలుకాని హామీలు ఇస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తున్న నవయుగ కంపెనీని పక్కన పెట్టి రివర్స్ టెండరింగ్ పేరుతో ఇతర కంపెనీలకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పనులు అప్పచెప్పారన్నారు. పూర్తిస్థాయి నీటి మట్టం 150 అడుగుల ఎత్తుకు నిర్మించాల్సిన పోలవరంను 135 అడుగులకు కేంద్ర ప్రభుత్వం కుదించిందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ 150 అడుగుల ఎత్తు వుంటే కృష్ణా, డెల్టా, రాయలసీమకు నీరు తరలించడం సులువు అవుతుందని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెప్పడం జరిగిందని గుర్తుచేశారు.

అలాగే కర్నాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ వల్ల రాయలసీమ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కలుగచేసుకుని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో ఒక ప్రాజెక్ట్ కాదుకదా కనీసం ఒక కాలువ కూడా నిర్మించలేకపోయిందని ఎద్దేవాచేశారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్ష, ప్రతిపక్షపార్టీలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆయన తెలిపారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ దేశంలోనే అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటను రైతులు అత్యధికంగా 25 లక్షల ఎకరాల్లో పండించే వారన్నారు. విత్తనాలు, మందులు, ఎరువుల ధరలు పెరగడంతో కేవలం 6 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగుచేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి నాణ్య మైన విత్తనాలతో పాటు ఎరువులు, మందులు సబ్సిడీతో పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, మండల కార్యదర్శి రాముడురాయల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎంచే 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' ఆటోలకు పచ్చజెండా

### తాడేపల్లిలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సురేష్



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి మంత్రి ఆదిమూలపు సురేష్

**గుంటూరు,జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' (క్లాప్) కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి జూన్ 8న 26 జిల్లాలకు సంబంధించి 516 ఆటోలకు జెండా ఊపి ప్రారంభించనున్నందున అక్కడి ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, గుంటూరు మేయర్ కావటి మనోహర నాయుడు,తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి పరిశీలించారు.

సిఎం కార్యక్రమానికి సంబంధించి సభాస్థలి ఏర్పాట్లు, బారికేడ్లు, వాహనాల పార్కింగ్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సురేష్ చర్చించి తగిన సూచనలు జారీ చేశారు. డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిపిఒ కేశవరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోర్టులో కాల్పులు

### బుల్లెట్ గాయాలతో గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మృతి

### లాయర్ దుస్తుల్లో వచ్చి కాల్పులు జరిపిన దుండగులు

### ఇద్దరు పోలీసులు, ఓ మహిళ, బాలికకు గాయాలు

### లక్నోలో దారుణ ఘటన

**లక్నో, జూన్7:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. కోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్‌ను ప్రత్యర్థులు కాల్చి చంపారు. లాయర్ దుస్తుల్లో వచ్చిన ఓ వ్యక్తి హత్యకేసులో నిందితుడి ఉన్న సంజీవ్‌జీవి అనే గ్యాంగ్‌స్టర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో సంజీవ్ జీవా అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యాడు. లాయర్ దుస్తులు ధరించి వచ్చిన దుండగుడు ఒక్కసారిగా కాల్పులకు తెగబడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో అక్కడ ఉన్న వారు అంతా ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే సంజీవ్ జీవా కుప్పకూలిపోయాడు. ఈ ఘటనలో అక్కడే ఉన్న మరికొంతమంది కూడా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. లక్నో సివిల్ కోర్టు ముందు ఈ ఘటన చోటు చేసుకుంది. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ అతని సోదరున్ని కాల్చి చంపిన 2 నెలలకే అలాంటిదే మరో సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాల్పుల్లో చనిపోయిన ముక్తార్ అన్సా రీతో గ్యాంగ్‌స్టర్ సంజయ్‌జీవాకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు.

బిజెపి ఎమ్మెల్యే బ్రహ్మదత్ ద్వివేది హత్యకేసులో ముక్తార్ అన్సారీ ప్రధాన నిందితుడిగా ఉండగా సంజయ్ జీవా రెండో నిందితుడిగా ఉన్నాడు. ఈ హత్యకేసు విచారణలో భాగంగా పోలీసులు సంజీవ్ జీవాను బుధవారం కోర్టుకు తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే కాల్పులు చోటు చేసుకున్నాయి. కాల్పుల తర్వాత దుండగులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో పక్కన ఉన్నవారికి కూడా గాయాలైనట్లు తెలుస్తోంది. కోర్టు హాలు సమీపంలోనే ఈ సంఘటన మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగింది. వెనుక వైపు బుల్లెట్ గాయాలయ్యాయి. ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. ప్రస్తుతం వారిప్రాణాలకు ముప్పులేదు. ఒకమహిళ ఆమె చిన్నపిల్లకూడా గాయాల పాలయినట్లు తేలింది. సంజీవ్‌జీవాను ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చనిపోయినట్లు ధృవీకరించారని లక్నో పోలీస్ జాయింట్ సిపి ఉపేంద్ర అగర్వాల్ వెల్లడించారు. దాడికి పాల్పడిన నిందితుడినికూడా అరెస్టుచేసినట్లు తెలిపారు.

నిందితుడితోపాటు మరికొందరు ఆతనికి మద్దతుగా వచ్చారు. వీరిలో ఒకరిని పట్టుకుని న్యాయవాదులు పోలీసులకు అప్పగించారు. గ్యాంగ్‌స్టర్ సంజీవ్ ఆకుపచర్చరంగు టీషు, నీలిరంగుడెనిమ్స్ ధరించి వచ్చాడు. లక్నోలోని కైసర్‌బాగ్ ప్రాంతంలో ఉనన స్థానిక కోర్టుకు తీసుకువచ్చారు. కోర్టు హాలులోకి ప్రవేశిస్తుండగానే ఆతనిపై కాల్పులుజరిపారు. సంజీవ్ జీవాపై దజనుకుపైగా క్రిమినల్‌కేసులు నమోదయి ఉన్నాయి. రాష్ట్రంలో అనేక క్రిమినల్ సిండికేట్లను కూడా నడిపాడు. కొన్నేళ్లపాటు జైలులో ఉన్నాడు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 50కిపైగా క్రిమినల్‌కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో కొందరు ప్రముఖ గ్యాంగ్‌స్టర్లతో సంబంధాలున్నాయి. వారిలో ముక్తార్ అన్సారీ కూడా ఒకరు. అయితే పోలీసు తనిఖీలను తప్పించుకుని రివాల్వర్‌తో కోర్టుగదిలోకి ఎలా రాగలిగాడన్నది అంతుబట్టకుండా ఉంది. ఆదిశగా కూడా పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

## హజ్‌యాత్రను ప్రారంభించిన డిప్యూటీ సిఎం అంజాద్ బాషా



బుధవారం నంబూరులోని మదర్సా నుంచి హజ్ యాత్రకు బయలుదేరి బస్సును జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

**గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం గుంటూరుజిల్లా నంబూరులోని సిరాజుల్ ఉలూమ్ మదర్సాలో ఏర్పాటుచేసిన తాత్కాలిక హజ్ హౌస్ నుంచి బుధవారం ఉదయం మొదటి రోజు హజ్‌ల బస్సును డిప్యూటీ సిఎం, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ జకీయా ఖానం, ఎపి హజ్ కమిటీ ఛైర్మన్ బద్వేల్ షేక్ గౌసుల్ అజామ్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, గుంటూరు 'పశ్చిమ' ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య , మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ చేరుకున్న పిదప 170 మంది ప్రయాణికులు విమానంలో సౌదీ అరేబియాలోని జెద్దాకు బయలుదేరి వెళ్లారు. 41 రోజుల పవిత్ర హజ్ యాత్రను ముగించుకుని మదీనా నగరం నుంచి హాజీలు విజయవాడకు చేరుకుంటారు. ఈకార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు జియాఉద్దీన్, డిఎస్ హాబిబుల్లా, ముఫ్తీ సయ్యద్‌షా, గుంటూరు వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తియార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారయత్నం

**కందుకూరు(నెల్లూరు),జూన్7,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరులో మంగళవారం అర్ధరాత్రి ఓ మహిళపై ముగ్గురు అగాంతకులు అత్యారానికి ప్రయత్నించబోయారు. సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్‌లోని పనిమనుషులు పట్టుకుని నిరోధించి వారిని చితకబాది పోలీసులకు అప్పగించారు. అర్ధరాత్రి 11గంటల సమయంలో పామూరు రోడ్డులో బస్సు కోసం వేచియున్న మహిళను ముగ్గురు వ్యక్తులు గమనించి కాపుకాసారు. ఊర్లకు వెళ్లే ట్రిపుల్ ఆటోలా వచ్చి ఆ మహిళను ఎక్కించుకున్నారు.ఏ ఊరు అని అడిగి మాచవరం వైపు ఆటోను పోనించారు. ఊరి బయట ఉన్న పెట్రోల్ బంకు వద్ద ఆపి వారి మనసులో ఉన్న కర్కస బుద్ధిని బయటపెట్టారు.ఆమెను బలవంతంగా దించి నిర్మానుష్య ప్రదేశంలో బలత్కారానికి తెగబడ్డారు. చీకట్లో అలజడులు,కదలికలకు గమనించిన పెట్రోల్ బంకు వర్కర్లు దగ్గరకు వెళ్లి ముగ్గురు వ్యక్తులను పట్టుకుని చితకబాది పోలీసులకు సమాచారం అందించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు 9వరకు రద్దు

**విజయవాడ,జూన్7, ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో పలు ట్రైన్స్ రద్దును ఈ నెల 9వ తేది వరకు కొనసాగిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు 22831 హవ్‌డా-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 12839 హవ్‌డా- చెన్నయి సెంట్రల్, తాంబరం-సంత్రాగచ్చి, 22503 కన్యాకుమారి- దిబ్రూగడ్, 12864 బెంగుళూరు-హవ్‌డా,2288 బెంగుళూరు -హవ్‌డా, 22832 శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం- హవ్‌డా 18048 వాస్కోడిగామా-షాలిమార్,12503 బెంగుళూరు -అగర్తలా -హవ్‌డా, 18048 వాస్కోడిగామ-షాలిమార్,12503 బెంగుళూరు- అగర్తలా రైళ్ల రద్దయ్యాయి, ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన నేటి రైళ్ల రద్దు అయ్యాయి.

## మహారాష్ట్రవాసులకు తిరుమల బాలాజీ ఆశీస్సులు

### నవీముంబైలో వెంకన్న ఆలయనిర్మాణానికి భూమిపూజ



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్రప్రజల చిరకాల కోరికను నెరవేర్చి మనల్ని ఆశీర్వదించడానికి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి(బాలాజీ) నవీముంబైలో కొలువుదీరనున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే సంతోషం వ్యక్తం చేశారు. 'వేంకటరమణా గోవిందా' అంటూ ముఖ్యమంత్రి షిండే రాబోయే రోజుల్లో ముంబైలోనే శ్రీబాలాజీ దర్శనం చేసుకునే అదృష్టం మహారాష్ట్ర ప్రజలకు లభించనుందని చెప్పారు. నవీముంబైలోని ఉల్వేలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల స్థలంలో వందకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం ఉదయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేందర్‌ఫడ్నవీస్, రేమాండ్స్ సంస్థ అధినేత గౌతమ్‌సింఘానియా, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు మిలింద్‌నర్వేకర్, అమోల్‌కాలే,రాజేశ్‌శర్మ, సౌరభ్‌బోరా, సిడ్కోవిసి డాక్టర్ సంజయ్‌ముఖర్జీ, టిటిడి ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి,మహారాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం తరహాలోనే నవీముంబైలో బాలాజీ ఆలయం నిర్మాణం జరగనుందని ఛైర్మన్ సుబ్బారెడ్డి వెల్లడించగా, దివ్యకార్యంలో భాగంకావడం నా అదృష్టమని గౌతమ్‌సింఘానియా తెలిపారు. తిరుమలకు వెళ్లి బాలాజీని దర్శించుకునే అదృష్టం అందరికీ ఉండదని, అందుకే అలాంటి భక్తుల కోసం ముంబైలోనే బాలాజీ ఆలయం రానుందన్నారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్‌లోని 22 కిలోమీటర్లు పొడవైన సింగిల్ బ్రిడ్జి త్వరలో మహాలక్ష్మి ఆలయానికి అనుసంధానించబడుతుందన్నారు. ఈ పనులన్నీ బాలాజీ ఆశీర్వాదంతో జరుగుతున్నాయని మహారాష్ట్ర సిఎం, ఉపముఖ్యమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం పూర్తిసహాయ సహకారాలందిస్తుందని తెలిపారు. అందరి సహకారంతో ఆలయాన్ని అత్యంత వేగంగా నిర్మిస్తామన్నారు. అనంతరం మహారాష్ట్ర సిఎం షిండే,ఉపముఖ్యమంత్రి పడ్నవీస్, రేమాండ్స్ అధినేత సింఘానియాలను శ్రీవారి పుష్పప్రసాదం చిత్రపటం,ప్రసాదాలతో సత్కరించారు.

## సిపిఎస్ రద్దు అపోహలు మాత్రమే

**తిరుమల, జూన్ 7ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవత్సరాలుగా సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ పునఃప్రవేశపెట్టాలని నాలుగు లక్షలమంది ఉద్యోగులు అడుగుతుంటే బుధవారం ఉదయం మంత్రివర్గ సమావేశంలో ఓపిఎస్ రద్దుచేసి, జిపిఎస్ అమలుచేస్తున్నామని చెప్పిన ప్రకటన అవాస్తవమని, సిపిఎస్ రద్దుచేయలేదని టిటిడి ఉద్యోగుల సంక్షేమసంఘంనేత,రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల నేత చీర్లకిరణ్ తెలిపారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.

**Case No. O.A. 333/2023**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

**Union Bank of India (e-AB)**
Seethammadhara Branch, Visakhapatnam - 530013.
**VS**
**M/s Sarat Hospitality and F & B Services**

To,
**Defendant-1: M/s Sarat Hospitality and F & B Services** Prop: Sri Chalamuri Durga Sai Sarat Kumar, S/o Ch. Surya Rao, Sivaji Park Road, D.No: 9-6-44, MVV Bavan, Sivaji Palem, Visakhapatnam-530017.
**Defendant-2: Sri Chalamuri Durga Sai Sarat Kumar, S/o Ch. Surya Rao**, D.No: 1-241, Venne Village, Jami Mandal, Vizianagaram-535250.

**PAPER PUBLICATION**

WHEREAS, OA 333/2023 was listed before Hon'ble Presiding Officer/Registrar on 21.06.2023
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.22,66,263.65/-** (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
(vi) You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 21.06.2023 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this Date: 31.05.2023.**

**Signature of Officer Authorized to issue Paper Publication**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

8-6Pg4 :Layout 1 6/8/23 12:42 AM Page 1



వార్త

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.

-బర్క్

## ఆకస్మిక నిరసనలతో జనం పాట్లు!


ఎందరో నాయకులు, మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, ధర్నాలాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఒక నియమ నిబంధనలంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పు లేకపోవచ్చు.కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. తమ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదనో, మురికి కాలువలు నిర్మించలేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి మామూలు రోడ్లపైనే కాదు ఏకంగా జాతీయ రహదారులపై కూడా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతోముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలనుకునేవారు, విమాన ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కున్న దేశ వ్యాప్తంగా లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు సుప్రీంకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళనల పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి.ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది.1858లో దేశంలో బ్రిటిష్ ప్రత్యక్షపాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859లో వర్క్‌మెన్ బ్రీచ్‌ఆఫ్ యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంత వరకు తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించినమేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికీ చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోయినా లోకమాన్యబాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబాయిలో కార్మికలోకం సంఘటితమై తీవ్ర నిరసన తెలిపింది. ఆ నిరసన సమ్మెతో సంఘటితం కావడం ఆరంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభించారు.1920 ట్రేడ్‌ఆఫ్ డిస్ప్యూట్ యాక్ట్ అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30న లాలలజపతిరాయ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటయింది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఇదేచట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెంది ఎన్నో మార్పులు, చేర్పులు చేశారు. ఇలా ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సమ్మె ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులులభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు, నిరసనలకు ధర్నాలకు ప్రజా మద్దతు ఎంతోఉండేది. రానురాను పరిస్థితి మారిపోతున్నది. ఈ హక్కును కొందరు దుర్వినియోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు నిర్వహించే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత యేడాది ఆకస్మిక ఆందోళనల్లో ప్రధానమంత్రి కూడా ఇరుక్కుపోయిన సంఘటన చోటు చేసుకున్నది. గత యేడాది జనవరి మొదటివారంలో పంజాబ్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నమోడీకి అనూహ్య పరిణామం ఎదురైంది. బహుశ భారతదేశ చరిత్రలో ఏ ప్రధానికి అలాంటి అనుభవం జరిగి ఉండకపోవచ్చు. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బఠిండా విమానాశ్రయంలో దిగి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని హుసేనివాలాకు వెళ్లాల్సి ఉంది. హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం సహకరించకపోవడంతో రోడ్డుమార్గంలోనే ప్రధాని బయలుదేరారు. మరో ముప్పై నిమిషాల్లో ప్రధాని కాన్వాయ్ గమ్యస్థానానికి చేరుకుంటున్న దశలో అకస్మాత్తుగా వందమందికిపైగా రైతులు కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. ఎంతకీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో పావుగంటపైనే రోడ్డుపైనే వేచి చూసిన ప్రధానితిరిగి విమానాశ్రయం చేరుకొని కార్యక్రమాలు రద్దుచేసుకొని ఢిల్లీ వెళ్లిపోయారు.ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ తీవ్రంగానే స్పందించింది. ఆ దర్యాప్తు ఏమైందో ఇప్పటికీ తెలియదు. దేశప్రధానికి ఇలాంటి పరిస్థితి ఎదురైతే మామూలు ప్రజల సంగతి ఏమిటి? తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఎలాంటి తప్పులేదు. దానికో పద్ధతిఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకానీ తమ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు రహదారులపైకి వచ్చి గంటల తరబడి రాస్తారోకోలు చేస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బందిపెట్టడం ఏరకంగా న్యాయం కాదు. ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అన్పించినా ఇది వాస్తవం.

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.



సోక్రటీస్

మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.



ఎడ్మండ్ బర్క్

## ప్రజావాక్కు



### రాజకీయాలకు దూరంగా ఉండాలి

దేశం బాగుపడాలంటే ఏరాజకీయవాది విద్యార్థుల జోలికి పోకూడదు. విద్యార్థులు కూడా తమ చదువు పూర్తి అయ్యేవరకు చదువు తప్ప మరొక సంగతిని పట్టించుకోకూడదు. విజ్ఞాన సంపదలో నిమగ్నులై, భావిపౌరులుగా శిక్షణ పొందేంతవరకు రాజకీయాల్లో పాల్గొనడం,రాజకీయనాయకుల ఆదేశాల ప్రకారం ప్రదర్శనలో పాల్గొనడం విద్యార్థులకు మంచిదికాదు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉంటూ, చదువు మీద దృష్టి పెట్టడం వల్ల తమలోతాము ఐక్యతతో, సోదరభావంతో తమ చదువుకు ఏమాత్రం అంతరాయం లేకుండా పూర్తి చేసుకోగలుగుతారు. ఇలా చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులు తరువాత ఏ రాజకీయ పార్టీలో చేరినా, దేశాన్ని ప్రగతిపథంలో నడిపించగలవారవుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### రైల్వేల్లో ఖాళీలను భర్తీ చేయాలి

ఇండియన్ రైల్వేలో దాదాపు మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా పడి ఉన్నాయి. ఏటికేడు ఈ సంఖ్య పెరుగుతూపోతోంది.అలాగే రైల్వేలో రక్షకదళం అయిన ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్, ఎస్సైలాంటి పోస్టులు వేలకు వేలు ఖాళీగా పడిఉన్నాయి. వీటిని భర్తీ చేయక దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తోంది. ఆర్ఆర్‌బి, ఆర్ఆర్‌సి బోర్డు నుంచి రిక్రూట్మెంట్ జరపడం లేదు. ఫలితంగా ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతోంది. ప్రభుత్వంమాత్రం ఖజానా నింపుకోవడానికి ప్రయత్నం చేస్తోంది.కానీ ఖాళీగాపడి ఉన్న ఉద్యోగాల భర్తీనిగాలికి ఒదిలేసింది. ఫలితంగా రైలుప్రమాదాలు జరిగి అధిక ప్రాణనష్టం సంభవిస్తోంది. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి, ఉద్యోగాలను భర్తీ చేసి రైలు ప్రమాదాలను నిలువరించాలి.

-బిల్లు కుళ్లాయప్ప, సత్యసాయిజిల్లా

### లోసుగుల పాలనకు పరదాలు!

పోలవరం ప్రాజెక్టువద్ద మీడియాపై ఆంక్షలు, విశాఖ రుషికొండ అక్రమాలు చూడకుండా ప్రతిపక్షాలపై నిర్బంధాలు, ఇకముఖ్యమంత్రి గారిపర్యటనలో విధిస్తున్నఆంక్షలు ప్రత్యేకంగాచెప్పనవసరంలేదు.ప్రజాభిమానం చూరగొన్న నేతకు ఇన్ని నిర్బంధాలువిధిస్తున్నాయంటే అర్థం ఏమిటి? పాలన వైఫల్యాలుప్రజలకు తెలియకూడదన్న భయమే ఈ నిర్బంధకాండకు అసలు కారణం! ఈ పోకడలు చూస్తుంటే అసలురాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు అని చెప్పాల్సివస్తుంది. ప్రతిదానికి గగ్గోలుపెట్టిన మేధావులుపెదవివిప్పడం లేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎరువులపై సబ్సిడీ తగ్గింపు

పోషక విలువలుగల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట ఆశని పాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి.ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి.రైతులు ప్రకృతివైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు,వర్షాభావపరిస్థితుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్పున్నారు.వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.సాయిప్రతాప్, శ్రీకాకుళం

### కట్టిన పన్నులు ఏమవుతున్నాయి?

ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కుడుతుంటే మీడియాకు వచ్చిన ఇబ్బంది ఏమిటని పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశ్నిస్తున్నారు. నిజంచెప్పాలంటే గతంలో లేని పన్ను ఇప్పుడు ఎందుకు చెల్లించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు! అసలు ఆ చెత్త పన్ను లక్ష్యం ఏమిటి? కట్టిన పన్నులు ఏమవుతున్నాయి. అనే మీడియా ప్రశ్నిస్తున్నది.అది మీడియా బాధ్యత. మీడియాలో వచ్చిన కథనాలకు కార్యదర్శి ఎదురు ప్రశ్నలు బాధ్యతారాహితం అని చెప్పాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో మీడియాపాత్ర కీలకం అన్న మౌలిక అంశాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వారి దురహంకారాన్ని తెలియచేస్తున్నది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్నిరంగాల్లోవెనుకబడి కుంగిపోతున్న తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపుకులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్నతెలగ కులాన్నిబిసిగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగ కులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు.రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగాలు సంపాదించలేకపోయారు. రాజకీయాల్లో రాణించలేకపోయారు. వారిజీవితాల్లో ప్రగతిసూర్యోదయాన్ని చూడలేక పోతుంది.

-గన్ని అశోక్‌కుమార్, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓయు పరిస్థితుల్లో మార్పు వచ్చేదెప్పుడు?

**యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి.వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి చాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యూరిటీగార్డ్సు,పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు. విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసి భుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది.**

డా.పెంటకృష్ణ

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యకు తలమానికం ఉస్మానియా యూనివర్సిటీ. ఈ సమాజానికి ఎంతో మంది మేధావులు, రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలను అందించడంలో కీలకభూమిక పోషిస్తోంది. అటువంటి యూనివర్సిటీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన కునారిల్లుతుంది. పరిశోధనలకు కాలపరిమితి విధించి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయడం, తక్షుల పేరిట నిధులవృధా. ఈ విధంగా విద్యార్థి,అధ్యాపకుల వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ఒకరకంగా వర్సిటీని నిర్వీర్యం చేశారు.అందువలన జాతీయస్థాయిలో ఒయు ర్యాంకు 64వ స్థానానికి పడిపోయింది. తిరిగి మళ్లీవర్సిటీ పునర్ వైభవం అంటూ అబద్దపు రాతలురాస్తూ వాటిని నిజం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతకుముందు విసిలు అలా కాకుండా మొదట అవర్లోనే క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠం బోధించి ఆ తరువాత పాలనవ్యవహారాలలో నిమగ్నమయ్యేవారు. ఆ విధంగా తనతోటి ఆచార్యులకు కూడా మార్గదర్శకంగా నిలిచేవారు. కానీ ప్రస్తుత వర్సిటీలో అటువంటి పరిస్థితులు లేవు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. కానీ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ఫీజులను భారీగా పెంచారు. ప్రస్తుతం యూనివర్సిటీలో అమలులో ఉన్న ఫీజులను ఒకేసారి పదింతలుగా పెంచారు. ఈ ఫీజులు ప్రైవేట్ కాలేజీల యూనివర్సిటీలలో ఉన్న విధంగా ఉన్నాయి. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వ యూనివర్సిటీలో ఫీజులు పెంచడం అనేది పరోక్షంగా ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహించడమే అవుతుంది. అందువలన గ్రామీణ ప్రాంతాల నుండి ఒయుకు చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు ఈ నిర్ణయం ఆశనిపాతమైంది. దీనితో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. కావున వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం ఫీజుల పెంపు విషయంలో మొండిగా పోకుండా పునరాలోచించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయవద్దు అని అన్ని విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. మేము పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకోవడం కాదు. నాణ్యమైన పరిశోధనలు జరగాలంటే విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలనే దృఢ సంకల్పం ఉండాలి. అందుకు ఆచరణాత్మక పనివిధానంతోడవ్వాలి. అలా కానప్పుడు అది అబద్దమే అవుతుంది. యూనివర్సిటీలో నాణ్యమైన పరిశోధనలు జరగాలి. అవి సమాజానికి ఉపయోగపడేవిధంగా ఉండాలి. కానీ ఒయులో పరిశోధన విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి ఫెలోషిప్‌లు ఇవ్వకపోవడం వలన వారు తమ పరిశోధనలు సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. కానీ పరిశోధన విద్యార్థులంతా ఖచ్చితంగా వారి కాలపరిమితిలోనే తమ పరిశోధనలు పూర్తి చేయాలి.లేదంటే అడ్మిషన్లు రద్దు చేస్తామని సర్క్యులర్ జారీ చేయడంతో చేసేదేమీ లేక కొందరు తమ పరిశోధనలు పూర్తి చేశారు. కానీ ఇంకావందల మంది తమ పరిశోధనను పూర్తి చేయలేకపోయారు. దానితో వారి అడ్మిషన్లు రద్దు అయ్యాయి. ఇటువంటి అనాలోచిత నిర్ణయాల వలన నాణ్యమైన పరిశోధనలు జరుగకపోగా అసలు పరిశోధనల ఉద్దేశ్యం నీరుగారే ప్రమాదం ఉంది.ఇటువంటి పనుల వలన యూనివర్సిటీకి గాని, సమాజానికి కానీ ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఒయులో రీసెర్చ్ సెంటర్లను చూస్తే ఒకింత బాధ



కలుగుతుంది. ప్రాంతీయ పట్టణ పర్యావరణ అధ్యయన కేంద్రం అనేది ఒయులోని ఒక రీసెర్చ్ సెంటర్. తొమ్మిది రాష్ట్రాలకు చెందిన దీని ప్రాంతీయ కార్యాలయం ఒయులో ఉంది. ఇక్కడ పట్టణ పర్యావరణ సంబంధిత సమస్యల పరిష్కారాలకై మునిసిపల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమే కాకుండా పరిశోధనలు కూడా చేపడతారు.ఈ సెంటర్‌కు నిధులు గ్రాంట్ల రూపంలో కేంద్రంలోని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ నుండి వస్తాయి. ఈ సెంటర్లో గత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న 12 మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని అకారణంగా తొలగించారు. ఎందుకు ఈ ఉద్యోగులను తొలగించారో ఇప్పటివరకు ఎటువంటి సమాధానం లేదు. అయినా ఈ ఉద్యోగుల వలన అటు రాష్ట్ర ప్రభుత్వంపై కానీ వర్సిటీపై కానీ ఒక రూపాయి కూడా ఆర్థిక భారం పడదు. ఇది ఇలాఉంటే ఈ మధ్యనే ఒయులో మూడు కొత్తగా రీసెర్చ్ సెంటర్లు నెలకొల్పారు. కానీ ఈసంస్థలకు నిధులు లేవు. కేవలం అలంకారప్రాయంగా మాత్రమే వాటికి బోర్డులు తగిలించారు. అక్కడ సిబ్బంది కూడా లేరు.ఇది ఒయులో రీసెర్చ్ సెంటర్ల వాస్తవ పరిస్థితి.ప్రభుత్వం నుండి యూనివర్సిటీకి రావాల్సిన బ్లాక్ గ్రాంట్ నిధులు వర్సిటీకి తేవడంలో విసిలది ప్రధాన పాత్ర ఉంటుంది. ఈ నిధులు తీసుకురావడంలో విసిలు అలసత్వం ప్రదర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా వర్సిటీలు నేడు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వంనుండి ప్రతినెల ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లకు మాత్రమే నిధులు విడుదల చేస్తుంది. కానీ వర్సిటీ అభివృద్ధికి అంతర్గత నిధులతోనే కాలం వెళ్లదీస్తున్నాయి.ప్రభుత్వం వర్సిటీలకు ఇవ్వాల్సిన బ్లాక్ గ్రాంట్‌నిధులు ఇచ్చి యూనివర్సిటీలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది.వాటిని ప్రభుత్వంతో మాట్లాడి తెచ్చుకునే పని విసిలపై ఉంది.అప్పుడుమాత్రమే యూనివర్సిటీలు ఆర్థికంగా మనుగడ సాధింగలుగుతాయి.వర్సిటీల టీచింగ్ పోస్టుల భర్తీని ఉమ్మడి నియామక రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనలను మొదట ఆమోదించింది ఒయు వైస్ ఛాన్సలర్. ఈ నిర్ణయం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసేవిధంగా ఉంది.యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలకు వ్యతిరేకం. చివరకు వర్సిటీల ఉమ్మడి నియామక రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బిల్లును విరమించుకొని వర్సిటీలలో పాతపద్ధతిలోనే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేయాలి.దానికి ప్రభుత్వంపై వైస్ ఛాన్సలర్‌లు ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. వర్సిటీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్న ప్రభుత్వనిర్ణయాలు ఏమైనావాటికి ఆమోదం తెలిపేటప్పుడు వైస్‌ఛాన్సలర్‌లు ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన అవసరం ఎంతో ఉంది. వర్సిటీలలో నియామకాలు ఆలస్యం కావడానికి ప్రభుత్వ నిర్లక్ష్యంతోపాటు విసిల వైఖరి కూడా ప్రధాన కారణం. యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి.వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి చాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యూరిటీగార్డ్సు,పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడునిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు.విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసిభుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది. ●

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

ఎస్.ఆర్.కిష్టయ్య

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. ప్రపంచ మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు. భూమిలో 70 శాతం మహా సముద్రాలున్నాయి. మహాసముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97శాతం మహా సముద్రాలలో ఉంది.మనం ఊపిరి పీల్చుకోవాల్సిన ఆక్సిజన్‌లో 70 శాతం మహాసముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరంలో 70-80శాతం నీరే ఉంటుంది. సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారం ప్రపంచ జనాభాలో 25 శాతం సముద్ర తీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు. ఏ ప్రాణీ బతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానం చేపలదే. తరువాత తాబేళ్లు, తిమింగళాలు, సీల్సు,మున్నగునవి. సముద్ర తీరాన్ని ఆధారంగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకం. ఇవికాక కోరల్స్, ముత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థం లేదు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి యేటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది.సముద్ర రక్షణగురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.1992లో బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భంగా సముద్రాల మీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్‌లను మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005లో వచ్చిన సునామీ అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని తీర్మానించుకున్నారు. 2008లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభమైనది. నాటి నుండి ప్రతియేటా జూన్8న సముద్ర దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం మహాసముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది.



ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలుగా విభజించారు. ఐదు మహాసముద్రాలతో కలిపి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించవచ్చును. వీటిలో అట్లాంటిక్‌లో అత్యధికంగా 40, పసిఫిక్‌లో 33,ఆర్కిటిక్‌లో 17,అంటార్కిటిక్‌లో 11, హిందూమహాసముద్రంలో 9 ఉన్నాయి. భూగోళం మీద మూడింట రెండు వంతుల మేర సముద్రం ఆవరించి ఉంది. విస్తారమైన ఉప్పు నీటి భాగాన్నే సముద్రం అంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు, మొదలగు మత్స్యసంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూలంగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడం వల్లనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలను సముద్ర గర్భం నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీలో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం ప్రజలకు, సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగపడుతుంది. నీటి ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి. సైనిక జలాంతర్గాములు నీటికింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి,సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పనిఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతోపాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడిఉంటుంది.సముద్రాలకు జరిగే ప్రధాన నష్టంకాలుష్యం. ఏదైనా సముద్రానికి కాలుష్యానికి, ప్రత్యేకమైన స్థిరమైనమూలం ప్రవహించే నదులు. అనేక నగరాల నుండి వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్యగా మారింది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. సముద్రజలం వల్ల లబ్ధిపొందుతున్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించుకోవడం లేదు. తన చర్యల వల్ల కాలుష్యం అధికమై భూతాపం పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్ర మట్టం పెరుగుతుందని గమనించి మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ●

# చెరువుల అనుసంధానమే లక్ష్యం!



డా.సంగని మల్లేశ్వర్

తెలంగాణలో వ్యవసాయం పూర్తిగా చెరువులపైనే ఆధారపడి ఉండేది. నిజాం పాలన వరకు తెలంగాణ ప్రాంతంలో ట్యాంకులలో 244 టిఎంసిల సామర్థ్యం ఉండేవి. 1956లో 70వేల ట్యాంకుల కింద సాగునీరు (ఆయకట్టు) దాదాపు 25 లక్షల ఎకరాలు ఉండేది. 2014 నాటికి 46,531 ట్యాంకులు మిగిలిఉన్నాయి. వాటిలో దాదాపు సగం ఎండిపోయా యి. రైతులు సాగునీటి బావులపై ఆధారపడటం ప్రారంభించారు. నీటి మట్టం తగ్గడంతో బావులు ఎండిపోవడంతో రైతులు బోర్‌వెల్‌లు తవ్వడం ప్రారంభించారు. అవి కూడా భూమి, భూగర్భజలాలు లేకపోవడంతో ఎండిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమం వల్ల రాష్ట్రంలోని చెరువులు, కాలువలు నీటితో కళకళలాడాలన్న ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం మిషన్ కాకతీయ (మన ఊరు, మన చెరువు)ను ప్రారంభించింది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, కొన్ని దశాబ్దాలుగా పూడుకుపోయిన దాదాపు 46 వేలకుపైగా చెరువులను మళ్లీ పునరుద్ధరించడమే మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యంగా చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 46,531 చెరువులు, సరస్సులలో 265 టిఎంసి నీటిని నిల్వ చేయడం కోసం ఇది రూపొందింది. చెరువులను నింపడంలో సిఎం మానసపుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు కీలక భూమిక పోషిస్తున్నది. మూడేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రూపురేఖలను మారుస్తున్నది. 2014 జూన్‌లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన తొలి కార్యక్రమం ఇది. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి పూడిక తొలగించడానికి ట్యాంకులు, సరసులను తవ్వారు. ఆయకట్టు ప్రాంతంలో గృహ వ్యవసాయాదాయం కూడా 78.50 పెరిగింది. నీటి వనరుల సంరక్షణ, చెరువుల పరిరక్షణ అంశంలో ఇప్పుడు యావత్తు దేశానికే ఈ పథకం దిక్సూచిగా నిలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కాకతీయ, రెడ్డిరాజులకు దండం పెట్టి మేం కచ్చితంగా మా చెరువులు కళకళలాడేటట్టు చేసుకుంటామని ఉద్యమ సందర్భంలో చెప్పినట్టుగానే మరో చరిత్రాత్మక సంకల్పాన్ని తెలంగాణ భుజానికెత్తుకున్నది. అగజూడు వాళ్లు కాకతీయ మిషన్ ఎట్ల చేసుకున్నారో, అగజూడు రోడ్లెట్ల చేస్కుంటున్నారో అని చెప్పి అద్భుతంగా దేశం ముందు మనం



నిలిచి, గెలిచి చూపెట్టాలే సమైక్య పాలకుల దశాబ్దాల వివక్షను సమాధి చేస్తూ కొత్తరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ తన ఆయువుపట్టయిన చెరువులను పునరుద్ధరించుకునేందుకు ఇప్పుడు మరో ఉద్యమానికి సిద్ధమైంది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, దశాబ్దాలుగా నిర్లక్ష్యం పూడుకుపోయిన దాదాపు 46వేలకుపైగా చెరువులను మళ్లీ జలకళలాడించేందుకు కంకణం కట్టుకున్నది. మునుపైతే ఎండకాలమొస్తే చాలు ఎడ్లబండ్లతోనైనా సరే చెర్లమట్టంతా పొలాల్లకు కొట్టేది. భూమిలో మంచి సారం పెరిగేది. చెర్లన్నీ పూడిక తీయించుకున్నాం.దాని ఫలితంగా చెర్లన్నీ తాంబాళంలాగా మారిపోయినాయి. పూడికతో నిండిపోయిన పాత చెరువు ఇప్పుడు కొత్త కాంతులీనేందుకు తయారైంది. రాష్ట్రంలో పాత చెరువుల రూపురేఖలు మార్చేందుకు ఉద్దేశించిన ప్రతిష్టాత్మక మిషన్ కాకతీయ కార్యక్రమానికి అంకురార్పణ చేసిన ముఖ్యమంత్రి దీనిని పవిత్ర యజ్ఞంలా భావించాలని సిఎం కెసిఆర్ గడ్డపార చేతబట్టి చెరువులోని పూడిక మట్టి తట్టఎత్తి ఉత్సాహాన్ని నింపినారు. ఎరువులకు తోడుగా చెరువులు నుంచి తవ్విన పూడికలో మట్టి పోషకాలు అధికంగా ఉన్న మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకున్నారు. తాంబాళాలుగా ఉన్న చెరువులు గంగాళాలుగా మారి చెట్ల జాగల నీళ్ల తళకులు కనబడి అన్నదాతలకు సంతోషమైంది. నాడు తెలంగాణలో ఎక్కడచూసినా చుక్కనీరులేక పడావు పడ్డ భూములు, చేతినిండా పనిలేక వలసపోయిన ఊళ్లు. నేడు స్వరాష్ట్రంలో కాకతీయుల స్ఫూర్తితో సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టిన మిషన్ కాకతీయ పథకంతో ఊరొక ఊట చెలిమెఅయింది. ప్రతి పల్లె కనుచూపు మేర పరుచుకొన్న పచ్చదనంతో కొత్త అందాలను సంతరించుకొన్నది. వలసెల్లిన ఎత్తిపోతల దృశ్యాలు ఎగసిపడుతూ మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నుంచి చెరువుల తూముల నుంచి ఎర్రసెలకలమీదికొచ్చి నిక్షిప్తమైంది. ఇప్పటివరకు నాలుగు దశల్లో రూ. 9,155 కోట్లతో 27,627 చెరువులను పున రుద్ధరించారు. ప్రస్తుతం 5వ దశలో భాగంగా మిగిలిన చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. మిషన్‌కాకతీయ పథకం ఇప్పుడు తొమ్మిదిఏళ్ల కాలంలోనే అద్భుత ఫలితాలను అందిస్తున్నది. ఆయా చెరువుల్లో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా పెరగడంతో గ్రామాల్లో భూగర్భ జలాల మట్టం పైపైకి వచ్చింది. గొడ్డు గొదకి నీళ్ల కొరత లేకుండా పోయింది. నీటివనరుల వృద్ధితో తెలంగాణ క్రమంగా పూర్వవైభవాన్ని సంతరించుకొన్నది. పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతుండగా రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలుసైతం క్రమంగా తగ్గిపోతున్నాయి. యేఏటికేడు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కూడా పెరుగుతున్నది.ఒక్కమాటలో చెప్పాలంటే మిషన్‌కాకతీయ పథకం పల్లెకు జీవం పోయడంతోపాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఊతమిస్తున్నది. ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానం మొత్తంగా పూర్తయితే గతంలోని పూర్తిస్థాయి ఆయకట్టుకు రెండు పంటలకు భరోసాకు ఢోకాలేదు. ఈ పథకం ఫలితాలపై యావత్ దేశమే ప్రశంసలు కురిపిస్తున్నది. నీటిరంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు వేనోళ్ల కొనియాడుతున్నారు. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 8 జూన్, 2023




## చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన గండి బాబ్జీ

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

విజయవాడ ఉండవల్లిలో మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జోన్-1లో అన్ని నియోజకవర్గాలలో మీ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉన్నందుకు పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలు విజయవంతంగా దక్షిణ నియోజకవర్గంలో చేస్తున్నారని అభినందించారు.

## వార్డులో మౌలిక వసతులు కల్పిస్తాం

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి


7లో

## నోట్ల మార్పిడి పేరుతో భారీ టోకరా


7లో

- రూ. 500 నోట్లును, రూ.2000 నోట్ల కింద మారుస్తామని నమ్మించిన వైనం - రూ,60 లక్షల బ్యాగుతో పరారైన ముఠా - రంగంలోకి దిగిన విశాఖ పోలీసులు - ముగ్గురు అరెస్ట్.. మోసగించబడిన నగదు స్వాధీనం









ఆర్ఐఎన్ఎల్‌కు చెందిన ఉక్కునగరం క్లబ్ మల్టీపర్పస్ హాలులో ప్రపంచ పర్యారణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీఎండి అతుల్ బట్ (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## నేడే సిఎంఆర్ జ్యూయలరీ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్

### పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా...

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద గ్రూప్ సిఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూయలర్స్ తమ ఎక్స్‌క్లూజివ్ జ్యూయలరీ షోరూమును సుఖన్య థియేటర్ ఎదురుగా గోపాలపట్నంలో విశాఖలో జూన్ 8వ తేదీ గురువారం ఉదయం 11.01 గం.లకు సీఎంఆర్ జ్యూయలరీ షాపింగ్ మాల్‌ను పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్‌చే ఘనంగా ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించబడును నని ముఖ్యఅతిథులుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పిజివిఆర్ నాయుడు (గణబాబు), విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్‌రాజ్, విశాఖ మేయర్ జి.హరివెంకటకుమారి, కంకటాల గ్రూప్ ఛైర్మన్ కంకటాల మల్లిక్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## అవినీతిలో రాజీపడని అంగన్వాడీ కార్యకర్తలు

### మరో 6 నెలలు డిప్యూటేషన్ పెంపు

పాయకరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలోని ముగ్గురు అంగన్వాడీ కార్యకర్తల్లో అవినీతి పెరిగిపోవడంతో మరోసారి డిప్యుటేషన్‌పై వేరేప్రాంతాలకు బదిలీచేశారు. దీనికి సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పాల్మన్‌పేట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఆశోకచక్రవర్తి ఇచ్చిన ఫిర్యాదులపై పాల్మన్‌పేట, రాజయ్యపేట, కొర్లయ్యపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలపై అంగన్వాడీ సూపర్వైజర్ సౌజన్య విచారణ నిర్వహించారు. ఈ విచారణలో గతంలో ఏవిధంగా ఈ ముగ్గురు అంగన్వాడీ కార్యకర్తలు అవినీతికి పాల్పడ్డారో అదేవిధంగా ఈసారికూడా అవినీతికి పాల్పడినట్టు రుజువుకావడంతో గతంలో అవినీతిచేసే సమయంలో ఈ మూడు ప్రాంతాల వారికి 6 నెలలు పాటు డిప్యుటేషన్‌పై వీరిని వేరేప్రాంతాలకు బదిలీచేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఈసారి కూడా వీరిలో మార్పు రాకపోవడంతో మరోసారి అంగన్వాడీ సూఫర్వైజర్ సౌజన్య వీళ్ళను మరో ప్రాంతానికి డిప్యుటేషన్‌పై వేశారు. ఈ అంగన్వాడీ కార్యకర్తల మీద పుడ్‌కన్సల్టేషన్ రికార్డు ట్యాంపరింగ్ కొలతల ప్రకారం అర్హులకు సరుకులు ఇవ్వకపోవడం లబ్దిదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం వంటి పిర్యాదులు నిజమని రుజువు కావడంతో వీరికి మరోసారి డిప్యుటేషన్ తప్పలేదు. పాల్మన్‌పేటలో ఉద్యోగం చేస్తున్న దంతులూరి వెంకటలక్ష్మి రాజయ్యపేటకు అదేవిధంగా రాజయ్యపేట అంగన్వాడీ కార్యకర్త మంగను కొర్లయ్యపేటకు, కొర్లయ్యపేట అంగన్‌వాడీ కార్యకర్త వెంకటలక్ష్మిని మిగతా 7లో

## పారదర్శకంగా పోలీసు సిబ్బంది బదిలీల ప్రక్రియ

- సంతోషంగా ఉద్యోగం చేయించడమే ధ్యేయం

విశాఖ నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ వర్మ



7లో

## ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తే ఉపేక్షించను

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


7లో


## క్రీడలలో విశాఖకు మంచి గుర్తింపు తేవాలి

### మేయర్ గొలగాని హరి వెంకట కుమారి




7లో

## 60 లక్షలు రూపాయలతో గిరిపై ఉన్న అనంత పద్మనాభుని ఆలయ పునర్నిర్మాణానికి కొలతలు


7లో

## వైకాపా రాష్ట్ర నాయకులు వీసంను సత్కరించిన వాకర్స్


7లో

## 29, 30వ వార్డుల్లో పర్యటించిన జివిఎంసి కమిషనర్




7లో

# జనసేన పార్టీ ఇన్‌చార్జిని నియమించరా

## పాయకరావుపేటలో రాష్ట్రనాయకుల్ని నిలదీసిన కార్యకర్త



పాయకరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోనే పాయకరావుపేట నియోజకవర్గం జనసేనపార్టీకి కంచుకోటని అటువంటి నియోజకవర్గానికి ఇప్పటివరకూ ఇంచార్జిని ఎందుకు నియమించలేదని జనసేన కార్యకర్త సంజీవ్ రాష్ట్రనాయకులను ప్రశ్నించారు. స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న కొంతమంది జనసేన కార్యకర్తలతో జససేన వారాహిరాష్ట్ర యాత్ర బహిరంగసభ విజయవంతం చేసే ప్రక్రియలో భాగంగా అందుబాటులో ఉన్న కొంతమంది నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఈచర్చించే సమయంలో కార్యకర్త సంజీవ్ లేచి తీవ్ర ఆగ్రహానికి లోనై పాయకరావుపేట నియోజకవర్గానికి జనసేనపార్టీ ఇంచార్జిని నియమించరా అని నాయకులను ప్రశ్నించారు. జనసేనపార్టీని నమ్ముకుని అనేకమంది గెడ్డంబుజ్జి న్యాయకత్వంలో పార్టీలో చేరామని వారందరికీ సమస్యలు ఏమైనా వస్తే చూసుకోవడానికి ఒక ఇంచార్జిని నియమించాలి కదా కార్యకర్తలను అన్నివిధాలుగా చూసుకోలేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ప్రక్కనే ఉన్న యలమంచిలి నియోజకవర్గంలో జనసేనపార్టీకి ఇంచార్జిని నియమించారని మరి పేటనియోజకవర్గానికి ఎందుకు నియమించలేదని అన్నారు. ఎలమంచిలిసీటు జనసేన పార్టీకి కేటాయించి పాయకరావుపేట టికెట్ జనసేన పార్టీకి కేటాయించరనే కారణంతోనే ఇక్కడ ఇంచార్జిని నియమించనట్లు ప్రచారం జరుగుతుందని అదే జరిగితే జనసేన పార్టీని నమ్ముకుని వచ్చిన కార్యకర్తల పరిస్థితి ఏమిటని అన్నారు. ఇక్కడ ఇంచార్జి నియమించడమే కాకుండా టికెట్ కూడా జనసేనకు కేటాయించి కార్యకర్తలకు భరోసా ఇవ్వాలని సంజీవ్ కోరారు.

# వారాహియాత్ర విజయవంతం పట్ల ఈనెల 10వ తేదీన

## కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం



పాయకరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త

జనసేనపార్టీ కొత్తపార్టీ కాబట్టికొన్నిలోటుపాట్లు ఉండటం సహజమని వీటన్నింటిని కార్యకర్తలు అర్ధంచేసుకుని సర్దుకుపోవాలని వారాహియాత్ర పాయకరావుపేట అసెంబ్లీనియోజకవర్గ సమన్వయకర్తలు మూగిశ్రీనివాస్, గడసాల అప్పారావు అన్నారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రత్యేకంగా ఇక్కడ ఇంచార్జిని నియమించకపోయినా గెడ్డంబుజ్జి ఈప్రాంతానికి నాయకుడని ఏసమస్య వచ్చినా కార్యకర్తలు ఆయన వద్దకు వెళ్తే మీకు ఎలాంటిసమస్య లేకుండా చూస్తారన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దించడమే టార్గెట్‌గా పెట్టుకుని కార్యకర్తలంతా పనిచేయాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసాడని ప్రభుత్వానికి చెందిన అనేక ఆస్తులను తాకట్టుపెట్టేసాడని మనకు తెలియకుండానే మన ఆస్తులను కూడా తాకట్టుపెట్టే అవకాశం ఉందని అందువల్ల ఇటువంటి జగన్మోహన్‌రెడ్డిని దించేందుకు ముందు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి జనసేనపార్టీని గెలిపించుకోవాలని ఆతరువాత రాష్ట్రస్థితిగతులు చక్కదిద్దవచ్చునని అన్నారు. రైలు వచ్చినప్పుడు రైలు ఎక్కాలని అదుపు దాటిపోయిన తరువాత ఫ్లాట్‌ఫారంమీదే నిలబడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అందువల్ల కార్యకర్తలంతా రాష్ట్రాన్ని తాకట్టుపెట్టేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అర్జెంటుగా గద్దెదించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నారు. జనసేనపార్టీ సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి మాట్లాడుతూ జనసైనికులు ఈనెల 14వతేదీన కత్తిపూడిలో జరిగే వారాహియాత్ర బహిరంగసభకు ఏవిధంగా తరలివెళ్ళాలన్న విషయంపట్ల ఈనెల 10వతేదీన ప్రత్యేకసమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుందామని కార్యకర్తలకు సలహా ఇచ్చారు. జనసేనరాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ మాట్లాడుతూ వైఎస్సార్ విముక్తి ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్న వారాహిరాష్ట్రయాత్రలో భాగంగా నిర్వహించనున్న బహిరంగసభను అంతా జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు గెడ్డంచైతన్య, జగ్గన్నదొర, అరట్లకోటసర్పంచ్ అప్పలనర్స, నారపురెడ్డిపద్మ, ఆచంటిదొర, బిఎస్ఎన్, సిహెచ్‌నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వాసాగు యజమానికి తహశీల్దార్ జయప్రకాష్ వార్నింగ్

## సాగునిలిపివేయకపోతే సివిల్‌క్రిమినల్ చర్యలు-చెరువుల విద్యుత్‌కనెక్షన్ తొలగించమని విద్యుత్‌శాఖకు ఆదేశాలు



పాయకరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త

మండలంలోని గజపతినగరం గ్రామంలో సుమారు 14ఎకరాల్లో నిభందనలకు విరుద్దంగా చేస్తున్న ఆక్వాసాగు నిలిపివేయాలని లేకపోతే సాగుచేస్తున్న వ్యక్తిపై సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జయప్రకాష్ హెచ్చరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీరాంపురం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 284, 278, 290లలో పశ్చిమగోదావరి జిల్లావీరవాసరం మండలం కొనితివాడ గ్రామానికి చెందిన ఎరకరాజుసత్యనారాయణ, స్థానిక గజపతినగరం గ్రామంలో సుమారు 14ఎకరాల్లో మత్స్యశాఖ నిభందనలకు విరుద్ధంగా చెరువులు సాగుచేస్తున్నారు. ఈచెరువులవల్ల రాజానగరం, వెంకటనగరం తదితర గ్రామాలు ఉప్పునీటిమయం అయ్యాయి. ఈకారణంగా రాజానగరంలో డెంగ్యూకూడా వ్యాపించింది. గ్రామసర్పంచ్ వంకాయలవెంకటరమణ ఫిర్యాదుపై తహసీల్దార్, ఫిషరీస్ ఏడి విచారణ నిర్వహించగా నిభందనలకు విరుద్ధంగా చెరువులు సాగుచేస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది.



ఈనేపధ్యంలో చెరువుల యజమానికి తహసీల్దార్ 10రోజులక్రితం నోటీసులు కూడా జారీచేసారు. అయినప్పటికీ చెరువుల్లో బోర్లద్వారా నీరుతోడుతున్నట్లు తెలిసింది. దీంతో తహసీల్దార్ తీవ్రంగా స్పందించి తక్షణమే ఆక్వాసాగు నిలిపివేయకపోతే సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీచేసారు. అంతేకాక ఈచెరువులకు విద్యుత్ సరఫరా చేస్తున్న విద్యుత్‌శాఖ కూడా విద్యుత్‌సప్లై నిలిపివేయాలని తహసీల్దార్ మంగళవారం ఆదేశాలు జారీచేసారు. అయితే తహసీల్దార్ ఆదేశాలు జారీచేసినప్పటికీ విద్యుత్‌సప్లై నిలిపివేయలేదని సర్పంచ్ వంకాయలవెంకటరమణ విద్యుత్‌శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. దీనిపై విద్యుత్‌శాఖఅధికారుల వివరణ కోరగా విద్యుత్‌సప్లై నిలిపివేయమని తహసీల్దార్ ఆదేశాలు జారీచేయడం వాస్తవమేనని అయితే చెరువుల సర్వేనెంబర్లు వేయడం వల్ల ఆచెరువుల విద్యుత్‌కనెక్షన్లు ఎక్కడ ఉందో తెలియక ఇంకా విద్యుత్‌కనెక్షన్ తీయలేదని తహసీల్దార్‌కు ఆచెరువుల ప్రాంగణం చూపించాలని చెప్పామని బుధవారం రెవెన్యూ అధికారులు చెరువులు చూపించిన వెంటనే ఆచెరువుల బోర్లకు ఉన్న విద్యుత్‌కనెక్షన్ తొలగిస్తామని హామీ ఇచ్చారు.

# యలమంచిలిలో ఈదురుగాలులతో వర్షం బీభత్సం

## నేలకొరిగిన విద్యుత్‌స్థంభాలు భారీవృక్షాలు



యలమంచిలి, జూన్ 7 ప్రభాతవార్త

యలమంచిలిలో గతరోజు సాయంత్రం ఈదురుగాలులతో కూడిన కుంభవోతగా భారీవర్షం కురిసింది. పలుప్రాంతాలలో కొబ్బరిచెట్లు, విద్యుత్‌స్థంభాలు నేలకొరిగాయి. పట్టణం అంతా అంధకారమయమైంది. లోకమామ గుడిసమీపంలో ఉన్న చెట్లుపక్కకు ఒరిగింది. స్థానిక ఒరుగునిలాలి రోడ్డుకు అడ్డంగా పలుచెట్లు వాలిపోయాయి. అలాగే కొబ్బరిచెట్టు ఒకబిల్డింగ్‌పై పడింది. రంగావారి వీధిలో రోడ్డుకు అడ్డంగా విద్యుత్ వైర్లనుంచి చెట్లునేలకొరిగాయి. సాయంత్రసమయం 6గంటలు మొదలుకుని విద్యుత్‌సరఫరా నిలిపివేయడంతో పట్టణం అంతా చీకటిలమునకుంది. విద్యుత్‌శాఖకు భారీగా నష్టం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్‌సరఫరాను పునరుద్దరించే పనులు చేపట్టారు.

# పులపర్తి గ్రామ పంచాయితీ హైస్కూలు నందు

## ఎంపిపి చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం



యలమంచిలి, జూన్ 7 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహమి పథకం ఆధ్వర్యంలో భాగంగా యలమంచిలి మండలంనందు పులపర్తిగ్రామపంచాయితీ హైస్కూలు నందు 250 కొబ్బరిమొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపిపి బోదెపుగోవింద్ ప్రారంభించారు. ఈకార్యక్రమంనందు పులపర్తి గ్రామసర్పంచ్ కొండబాబు, కోఆప్షన్ మెంబరు సిద్దాబత్తులశేఖర్‌బాబు, కొత్తలిసర్పంచ్ మజ్జిరాజు, గ్రామస్తులు ఉపాధిసిబ్బందికూలీలు రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపిపి బోదెపుగోవింద్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాల సందర్భంగా యలమంచిలి మండలంనందు ఉన్న వివిధగ్రామాలలో సుమారు 6వేలమొక్కలు నాటించే కార్యక్రమాన్ని ఉపాధిహమిపథకంనందు చేపట్టడం జరిగిందని చెరువుగట్లపై కొబ్బరిమొక్కలు చెరువు గర్భంలో ఎగువభాగంలో మొక్కలు నాటేకార్యక్రమం జరుగుతుందని అన్ని ప్రభుత్వకార్యాలయాలలో అలాగే రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం జరుగుతుందని మొక్కలు వేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లాకలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు గ్రీన్‌మిలినియం మొక్కల పెంపకంలో భాగంగా అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామాకేర్‌సెంటర్ ఏర్పాటుచేయాలి



నక్కపల్లి, జూన్ 7 ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్‌సెంటర్ ఏర్పాటుచేయాలని కోరుతూ బుధవారం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జనార్ధన్‌కి సిపియం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎంఅప్పలరాజు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ తుని తాండవాబ్రిడ్జి నుంచి యలమంచిలి వరకూ జాతీయ రహదారిపై నిరంతరం రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రాంతాన్ని ఆక్సిడెంటల్ జోన్‌గా ఇప్పటికే ప్రభుత్వం గుర్తించినట్లు చెప్పారు. ఇక్కడ జరుగుతున్న ప్రమాదాల కారణంగా గాయపడినటువంటి క్షతగాత్రులను నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఇక్కడగల వైద్యులు ప్రాధమిక వైద్యం అందించి మెరుగైన వైద్యంకొరకు ఇక్కడ సౌకర్యాలు లేనికారణంగా గాయాలు పాలైనకారణంగా క్షతగాత్రులను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి విశాఖపట్నం కెజిహెచ్‌కు రిఫర్‌చేస్తున్నారని దీనికారణంగా గాయపడిన క్షతగాత్రులు మార్గమధ్యంలోనే మరణించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రమాదాలకు గురౌతున్న భాదితుల పరిస్థితులను అర్ధంచేసుకుని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామాకేర్‌సెంటర్ ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. రాష్ట్రముఖ్యమంత్రి కొత్తగా ఏర్పడిన జిల్లాలలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఇప్పటికే హామీ ఇచ్చి ఉన్నారని ఆహామీమేరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లిప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామాకేర్‌సెంటర్ ఏర్పాటుచేయడం ఎంతైనా అవసరమని సిపియంపార్టీగా విజ్ఞప్తిచేస్తున్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లాకార్యదర్శివర్గసభ్యులు భరణికులరాము, సిఐటియు జిల్లానాయకులు మామిడినానాజీ తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లి మండలం దోసలపాడు అగ్రహారం గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ఠ శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ఠ



నక్కపల్లి, జూన్ 7 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం దోసలపాడు అగ్రహారం గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ట శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట దోసలపాడు అగ్రహారం పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో రంగరంగవైభవంగా జరిగింది. ఈ దేవాలయ ప్రతిష్ట గ్రామపెద్దలు గ్రామప్రజలు సహకారంతో పురోహితులు శ్రీపాదసత్యభాస్కర ప్రసాదశర్మ పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ ప్రతిష్టాకార్యక్రమం బుధవారం ఉదయం 7.46కు సుమూహూర్తంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రతిష్టా కార్యక్రమం 5వ తేదీన ప్రారంభమై నేడు పూర్ణప్రతిష్ట అనంతరం పూర్ణాహుతితో పరిపూర్ణమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వినాయకుని పూజ, పుణ్యాహవాచనం, ఆలయశుద్ధి, స్థలశుద్ధి, భూమిపూజ, పంచాదివాసములు క్షీరాదివాసము, ధాన్యాధివాసము, పుష్పాధివాసము, నవగ్రహహోమం, కృష్ణహోమం,



అష్టమండపదిక్పాలక దేవతాసైత హోమములు యోనిమండపహోమాలు పూర్ణాహుతి కార్యక్రమం విగ్రహప్రతిష్ట తదనంతరం పంచలోహాలు ప్రతిష్టింపబడిన విగ్రహాల పూజాకార్యక్రమాలు యావత్తూ నిర్వహించినట్లు తెలిపారు. పండితులు శ్రీపాదసత్యభాస్కరప్రసాదశర్మ, ప్రతిష్టకార్యక్రమం శివపురోహితులైన శివకు, సన్నాయిమేళం గురువులకు పలువురికి సన్మానకార్యక్రమాలు చేశారు.

# స్కూటీ దగ్ధం



యలమంచిలి, జూన్ 7 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణం మెయిన్ రోడ్డుపై అయ్యప్పస్వామి గుడి సమీపంలో ప్రమాదవశాత్తూ స్కూటీ దగ్ధం చెందింది. స్కూటీకి వెల్డింగ్ చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ద్విచక్రవాహనం పూర్తిగా దగ్ధమైంది. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బంది సమాచారం మేరకు వారు వచ్చి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు.

# యలమంచిలి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణవేణి బదిలీ

యలమంచిలి, జూన్ 7 ప్రభాతవార్త



యలమంచిలి ముని స్పాలిటీ కమిషనర్ కృష్ణవేణి బదిలీ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ముందుగా మున్సిపల్ వీరయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు ఉద్యోగస్థులు కమిషనర్‌తో నిర్వహించిన విధులు గురించి తమ అనుభవాలను వివరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ పనిపట్ల నిబద్ధతతో పనిచేయడంతో పాటుగా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. తాను ఇక్కడ మూడు సంవత్సరాల కాలంలో చాలా విషయాలు తెలుసుకున్నానని నా భవిష్యత్‌లో ఇక్కడ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది విదుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. సచివాలయంనకు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఒకవేళ ఏదైనా సమస్య ఉంటే పైఅధికారులకు తెలియచేయాలని అన్నారు. తాను విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఏ ఉద్యోగస్తున్ని ఇబ్బందులకు గురిచేయలేదని ఎవరినైనా పనిచేయమని మాత్రం అడుగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ ఉద్యోగులు సచివాలయం ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడేళ్లు.. ఇంకా కొనసాగాలి చాన్నాళ్లు

## అల్లూరి యువగిరిజన సేవాసంఘం మూడేళ్ల సేవాకార్యక్రమాల పోస్టర్



కొయ్యూరు, జూన్7, ప్రభాతవార్త

సేవాసంఘం ప్రారంభించి ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలసాధక, బాధకాల్లో పాలుపంచుకుంటూ ముచ్చటగా మూడేళ్ల పూర్తిచేసుకున్న అల్లూరి యువ గిరిజనసేవాసంఘం మరిన్నిఏళ్ల సేవాకార్యక్రమాలతో ముందుకుకొనసాగాలని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తంచేసారు. ఈ సంధర్భంగా మూడుసంవత్సరాల సేవాకార్యక్రమాలతో కూడిన పోస్టర్‌ను బుధవారం నర్సీపట్నం ప్రముఖవైద్యులు డా.పి.మల్లిఖార్జున్, అమ్మహాస్పిటల్ డా.జివిరాజు, వివిఎస్ నర్సింగ్‌హోం డా.రాజు తదితరులు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు సంఘంచేస్తున్న సేవాకార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యువగిరిజన సేవాసంఘం అధ్యక్షులు టి.మల్లేష్, సేవాసంఘం మరియు హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు జి.తిరుపతిబాబు, నర్సింగ్‌మాస్టారు. నారాయణమాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# ఉరిపోసుకుని యువకుడు మృతి

యలమంచిలి, జూన్ 7 ప్రభాతవార్త

యలమంచిలి మండలంనకు చెందిన యువకుడు ఉరిపోసుకుని మృతిచెందినట్లు రూరల్ ఎస్సై సన్నిబాబు బుధవారం తెలియచేసారు. దుర్గాప్రసాద్ (22) అమ్మమ్మ ఇంటికి మంగళవారం విజయవాడనుంచి వచ్చి బుధవారం ఉదయం అమ్మమ్మ తాతయ్య ఇంట్లోలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరిపోసుకుని ఉండగా కొన ఊపిరితో ఉన్న దుర్గాప్రసాద్‌ను అనకాపల్లి ఎన్టీఆర్ ఫ్రైమ్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్సపొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. విజయవాడలో తల్లిదండ్రులతో నివాసం ఉంటున్న దుర్గాప్రసాద్ డిగ్రీ మొదటిసంవత్సరం చదువుతున్నాడు. తల్లిదండ్రులతో గొడవపడి అమ్మమ్మ ఇంటికి వచ్చి తనువు చాలించాడని దుర్గాప్రసాద్ తల్లిదండ్రులు బోరున విలపించారు. దుర్గా ప్రసాద్ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సైసన్నిబాబు తెలియజేశారు.

# వడదెబ్బకు గుర్తుతెలియని వ్యక్తిమృతి

## మృతుని వివరాలకై పోలీసుల ముమ్మరప్రయత్నం

కొయ్యూరు, జూన్7, ప్రభాతవార్త



గురువారం మండలంలోని మర్రిపాలెం గ్రామసమీపంలో గుర్తుతెలియని వ్యక్తి వడదెబ్బకు గురై మృతిచెందాడు. అయితే మృతుని పూర్తివివరాలు తెలియకపోవడంతో ఆరా తీయడంలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఈమేరకు మృతుని ఫోటోను కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు పలువాట్సాప్‌గ్రూపుల్లో ఫార్వార్డ్‌చేసి పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నంచేస్తున్నారు. అయితే ప్రాధమిక సమాచారం ప్రకారం మృతుడు పేరు రాజు అనీ, అతను నర్సీపట్నం పరిసరగ్రామాల్లో చెత్తను ఏరుకునే వ్యక్తిగా అనుమానిస్తున్నారు. అయితే ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి వివరాలు తెలిసినవారు కొయ్యూరు సిఐ 9440904218, కొయ్యూరు ఎస్ఐ 9440904241, మంప ఎస్ఐ 9440904217 సెల్‌నెంబర్లకు తెలియజేయాలని కోరుతున్నారు.

# స్వాతంత్ర్యోద్యమంలో గిరిజన భాగస్వామ్యం.. ఎంతోగర్వకారణం

## గంటందొర శతవర్ధంతి వేడుకల్లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

## కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపిమాధవి, ఐటిడిఎపిఓ, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, జూన్ 7, ప్రభాతవార్త

స్వాతంత్ర్య ఉద్యమంలో గాంగంటందొర, గాంమల్లుదొర, బోనంగి పండుపడాల్, తగ్గివీరయ్యదొర వంటి గిరిజనయోధులు భాగ్యస్వాములవడం ఒక గిరిజన ఎమ్మెల్యేగా తనకెంతో గర్వకారణంగా ఉందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. మన్నెంవీరుడు అల్లూరి సీతారామరాజు ప్రధాన అనుచరుడైన గిరిజన యోధుడు గాంగంటందొర శతవర్ధంతి వేడుకలను బుధవారం మండలంలోని బట్టపనుకుల పంచాయితీ, లంకవీధిలో గాంగంటందొర శతవర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గంటందొర కాంస్యవిగ్రహాన్ని అరకుపార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి, పాడేరు ఐటిడిఎపిఓ అభిషేక్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా గంటందొర కుటుంబీకులకు ఇళ్లపట్టాలను మంజూరుచేసి, వచ్చేఏడాది వర్ధంతినాటికి పక్కాగృహాల నిర్మాణాలు పూర్తిచేయాలని నిర్ణయించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ- దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన గంటం దొర కుటుంబీకులు నిలువనీడ లేకుండా ఉండటం విచారకరమన్నారు. దీనిపై అధ్యయనంచేసి, వారికి ఇళ్లపట్టాలు పంపిణీకి, పక్కాగృహాల నిర్మాణాలకు పూనుకున్న ఎన్‌సిసి వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అల్లూరి సీతారామరాజు ఒక క్షత్రియ వర్గానికి చెందినవారు అయినప్పటికీ స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజనులను భాగస్వాములుచేసి, గంటందొర, మల్లుదొర, పండుపడాల్ వంటివారికి శిక్షణనిచ్చి బ్రిటీష్‌వారు నుంచి దేశానికి విముక్తికోసం పోరాటంచేసేలా యోధులుగా తీర్చిదిద్దారన్నారు. ఆనాడు ఆదివాసీనేతలు చేసిన పోరాటాన్ని నేడు మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.



గిరిజన మహిళ ద్రౌపదిముర్మును భారత రాష్ట్రపతిగా అత్యంతగౌరవాన్ని అందించిన ప్రధాని నరేంద్రమోడీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంతవరకు దేశాన్ని ఎన్నో ప్రభుత్వాలు పాలించినా నరేంద్రమోడీ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన గౌరవాన్ని మరేప్రభుత్వం ఇవ్వలేదని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కొనియాడారు. ఆజాదికా అమృత మహోత్సవ్ పేరుతో దేశంలోని వివిధప్రాంతాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి గౌరవించుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. అటుపై గంటందొర కుటుంబీకులతో మాట్లాడిన ప్రజాప్రతినిధులు, అధికారులు వారిని అన్నివిధాలుగా ఆదుకోవడానికి సిద్ధమన్నారు. గంటందొర కుటుంబీకుల్లోని నిరుద్యోగులకు ఉపాధిఅవకాశాలు చూపించే ఆలోచనచేస్తున్నట్టు వివరించారు. ఇప్పటికే ఐటిడిఎపిఓ అభిషేక్‌తో చర్చించినట్టు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్ల సూరిబాబు, క్షత్రియసేవాసమితి అధ్యక్షులు నాని, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్లు శోభా సోమేశ్వరి, షేక్‌మీరా, బిసిడైరెక్టర్ గాడినాగమణి, బుజ్జి, వైసిపినేతలు గాడి సత్యనారాయణ, గొడ్డేటిమహేష్, ముసిలినాయుడు, శేఖర్, అప్పారావు, ఎంపిటిసిగాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఈప్రభుత్వంలోనే ప్రజాసంక్షేమ పాలన : ప్రతీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు :

## ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



రాజవొమ్మంగి, జూన్ 7, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రతీ ఇంటికీ వద్దకే సంక్షేమ పథకాలను చేర్చుతూ ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు పార్టీ శ్రేణులు గ్రామ ప్రారంభంలోనే పూలమాలలను వేసి హారతులను ఇచ్చి ఘనస్వాగతం పలికారు. రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో పురోహితులు భానుమూర్తి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలచే సాయిబాబా విగ్రహానికి పాలాభిషేకాన్ని చేయించారు. ప్రత్యేకపూజలను చేసి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వధించారు. మెయిన్‌రోడ్డు, కమ్మరిపేట మీదుగా కార్యక్రమం సాగింది. రాజవొమ్మంగి పంచాయతీకి అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమ పథకాలకు ప్రభుత్వం రూ.50 కోట్లు వెచ్చించినట్లు అనంతబాబు వెల్లడించారు. ఎస్సీకాలనీలో సిసి రోడ్లు కావాలని కోరగా, గడపగడపకూ కార్యమ్రం ద్వారా రూ.10 లక్షలుతో రోడ్లను వేయించనున్నట్లు ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. వంచంగి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్ర లక్ష్మణ ఆంజనేయ స్వాములు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీలను వంచంగి సర్పంచ్‌కె.కాంతం, కమిటీ సభ్యులు పూలమాలలను వేసి సన్మానించారు.



ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ యంపిపి సప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, కోసూరి చిన్నాలమ్మ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, చీడి శివ, సవిరాల చంద్రుడు, ఉపసర్పంచులు అధికారి సత్యనారాయణ, కొర్రాబు పద్మావతి, ఎంపిడిఓ కె.బాపన్నదొర, డిప్యూటీ తహశీల్ధారు అల్లి సత్యనారాయణ, హౌసింగ్ ఏఇ చలపతి, విద్యుత్ ఏఇ సురేష్‌కుమార్, సిఐ షేక్ బాజీలాల్, వెలుగు ఏపియం ఆదినారాయణ, ఐసిడియస్ సూపర్‌వైజర్ అరుణలత, వైకాపా నాయకులు నాగులపల్లి కుశరాజు, జుర్రా జాన్‌బాబు, చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి రాజబాబు, బొడ్డు వెంకటరమణ, సింగిరెడ్డి రవి, అంకం రవికుమార్, కనిగిరి వీరబాబు, మంతెన ముసలయ్య, మంచిగంటి సత్యమూర్తి, కోసూరి ధర్మరాజు, జయబాబు, గోము అక్కమ్మ, అర్జున్, ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు పాల్గొన్నారు. రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ఐలు తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, షరీప్ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

# అడివివరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



పెందుర్తి, జూన్ 7 ప్రభాతవార్త

స్థానిక 98వ వార్డు ఇటీవల మరణించిన అడవివరం యువకుడు రాజనాల రామిరెడ్డి జ్ఞాపకార్ధంగా అడవివరం యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిధిలుగా 98వ కార్పొరేటర్ పి.వి.నరసింహం టిడిపి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పట్నాల ధర్మరాజు బుచ్చిబాబు అడవివరం యూత్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం -డీసీపీ విద్యాసాగర్ నాయుడు

ఆరిలోవ, జూన్ 7, ప్రభాతవార్త





క్రీడలతో విద్యార్ధులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించాలని జోన్-1 డీసీపీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆరిలోవ సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరం బుధవారంతో ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డీసీపీ విద్యాసాగర్ నాయుడుతో పాటు ఏసీపీ ఆర్‌విఎస్‌ఎన్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి చదువుతో పాటు ఆటల్లో కూడా ఉత్సాహంగా పాల్గొన్నాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి విద్యార్ధులతో స్నేహం చేసి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పేద విద్యార్థులు ఎంతో మంది క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించారన్నారు. పేద విద్యార్ధులకు క్రీడల్లో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన సీఐ సోమశేఖర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కోచ్‌లకు ప్రసంశా ప్రతాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, పినాకిల్ ఆసుపత్రి ఏవో ఇందిరా, అపోలో వైద్యులు డా॥ రాజేష్ వెంకట్, ఆరిలోవ ఎస్.ఐ సూర్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో మౌలిక వసతులు కల్పిస్తాం

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

వార్డులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పిస్తామని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ పార్వతి నగరంలో సుమారు రూ. 35.80 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. 11వ వార్డులో ఇప్పటికే చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేప్టటడం జరిగిందని నేడు గెడ్డ ఆధునీకరణ డ్రైన్లు రోడ్లు నిర్ మ్ంచేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అలాగే రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని త్వరలో విశాఖ నుంచి పరిపాలన కొనసాగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని చర్యలు తీసుకుంటూన్నరని ఇదే జరిగితే విశాఖ నగరం మరింత అభివృద్ధి చెంది ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ సిబ్బంది ఇతర వైఎస్ఆర్పిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నోట్ల మార్పిడి పేరుతో భారీ టోకరా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కొత్త కొత్త మార్గాల్లో అమాయకులను దోచుకొనే ముఠాను పుట్టుకొస్తున్నాయి. మోసపోయే వాళ్లు ఉంటే.. మోసం చేసేవాళ్లు పుట్టుకొస్తూనే ఉంటారు. మనిషికి ఆశ అనేది సహజం కానీ అత్యాశ ఏమాత్రం పనికి రాదు. అత్యాశకు పోతే జరిగే పరిణామాల లెక్కేవేరుగా ఉంటుంది. తాజాగా విశాఖలో జరిగిన ఓ భారీ మోసం ఇందుకు ఉదాహారణగా నిలిచింది. నోట్ల మార్పిడి పేరుతో భారీగా టోకరా వేసి రూ.60 లక్షలతో ఓ ముఠా పరారైంది. రంగంలోకి దిగిన పోలీసులు గంటల వ్యవధిలోనే ముఠాను పట్టుకొన్నారు. దీనికి సంభందించిన వివరాలను బుధవారం డిసిపి-1 కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాంతిభద్రతల డీసీపీ-1 విద్యాసాగర్ నాయుడు తెలియజేశారు. పొదిలాపు ధర్మారావు అనే వ్యక్తికి కాకినాడ కి చెందిన అహ్మద్ మొహిద్దిన్ పరిచయం ఉంది. ఆ పరిచయంతో, ఇటీవల రెండు వేల నోట్లు రద్దు చేసు_్నట్లు ప్రకటించిన నేపధ్యంలో, ధర్మారావు ఐదు వందల నోట్లును, రెండు వేల నోట్లు కింద మార్చుకుంటే 10 శాతం కమిషన్ వస్తుందని, అహ్మద్ మొహిద్దిన్‌తో మాట్లాడుకొని, అహ్మద్ మొహిద్దిన్‌కి పరిచయం ఉన ్ని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులైన అప్పల రాముల రెడ్డి, రామారావులకు చెప్పారు. దీంత కమిషన్ కోసం అత్యాశపడి వారికి తెలిసిన విజయవాడకు చెందిన కిశోర్ అనే వ్యక్తి వద్ద భూమి కొనుగోలు చేయ్యడానికి అని చెప్పి, డబ్బులు తెచ్చారు. ఈనెల 3న మధ్యాహ్నం 3.45 గంటల సమయంలో పొదిలాపు ధర్మారావు, డాలా సునీల్, ఐదు వందల నోట్లును, రెండు వేల నోట్లు కింద మారుస్తామని చెప్పి, రూ.60 లక్షలు ఐదు వందల నోట్లు బ్యాగ్‌ను పట్టుకొని పరారయ్యారు. ఈమేరకు బాధితుడు విజయవాడకి చెందిన టి.కిశోర్ పోలీస్ స్టే షన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి, రూ. 60 లక్షలు ఐదు వందల నోట్లు బ్యాగ్‌ను పట్లుకొని పారిపోయిన ధర్మారావు, డాలా సునీల్‌ను పట్లుకొని, వారివద్ద ఉండి మొత్తం నగదును రికవరీ చేశారు. ఈ కేసులో నిందితులైన కాకినాడకు చెందిన అహ్మద్ మొహిద్దిన్, విశాఖలోని కొట్ట సాలిపేటకు చెందిన పొదిలాపు ధర్మారావు, డాలా సునీల్ ఎస్/ం లేట్ రాజులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మిగిలిన వ్యక్తుల కోసం దర్యాప్తు చేరుస్తున్నారు.

# అవినీతిలో రాజీపడని అంగన్వాడీ కార్యకర్తలు

5వ పేజీ తరువాయి

పాల్మన్‌పేటకు డిప్యుటేషన్ వేశారు. గతంలో 6 నెలలు డిప్యుటేషన్‌పై వీరికి పనిష్మెంట్ ఇచ్చినప్పటికీ వీరిలో మార్పు రాకపోవడంతో ఈనెల 7వ తేదీ నుంచి 12వ నెల డిసెంబర్ వరకూ మరోసారి డిప్యుటేషన్‌పెంచుతూ ఆదేశాలు జారీ చేశారు. డిప్యుటేషన్‌పై బదిలీ అయిన అంగన్వాడీ కార్యకర్తల్లో ఒకరిద్దరు పొలిటికల్ సఫోర్టు ఉందని వారు మళ్ళీ పాతస్థానాల్లో వచ్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అంగన్వాడీ సూపర్వైజర్ మీద కొంతమంది రాజకీయ నాయకులు ఒత్తిడి తీసుకువస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది.

# 48వ వార్డు కొండవాలుప్రాంతంలో మేజర్ డ్రైనేజీ క్లీనింగ్ పనులు

జగదాంబ, జూన్ 7, ప్రభాతవార్త



48వ వార్డు కార్పొరేటర్, జివిఎంసి బిజెపి ఫ్లోర్‌లీడర్ గంకల కవిత అప్పారావు పారిశుధ్య కార్మికులతోకలిసి చేపట్టారు. గ్రేటర్ విశాఖ కొండవాలు ్రఆంతంలో 48వ వార్డులో గల ఇందిరానగర్ 3 ప్రాంతంలోగుడ్‌మార్కింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ప్రధాన సమస్య అయిన మెయిన్ డ్రైనేజి సమస్యపై వచ్చిన సమస్య మేరకు 48వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు పారిశుధ్యకార్మికులతో కలిసి పర్యటించి ఇందిరానగర్‌లోగల డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను, పారిశుధ్య కార్మికుల సహాయంతో తొలగించి డ్రైనేజి ఐరువైపుల బ్లీచింగ్ చల్లించారు.సాయంత్రం భరత్‌నగర్‌లో దోమలనివారణకు ఫాగింగ్ పనులు చేపట్టారు.అనంతరం స్థానికుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, డ్రైనేజి పనులు దగ్గరుండి పరిశీలించి చేయించిన కార్పొరేటర్ గంకలకవిత అప్పారావుకు స్థానికులు సంతోషం వ్యక్తం చేసారు.

# ఉపాధి పనుల పరిశీలన

నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త

మండలంలోని కాగిత గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎండిఒ దెందుకూరి సీతారామరాజుబుధవారం పరిశీలించారు. అక్కడ ఉన్న కూలీలకు సంబంధించిన జాబ్ కార్డులను చూసి కూలీలతో మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని కూలీలకు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎపివో ఈశ్వరరావుకు, టెక్నికల్ అసిస్టెంట్‌కు తెలిపారు. ప్రధానంగా గొల్లవాని చెరువునందు పరిశీలించిన పనులను చూసిన ఆయన వీర్పిని అభినందించారు.

# రైలు ప్రమాద బాధితుల కోసం క్లెయిమ్‌ల ప్రక్రియను సడలించిన ఐసిఐసిఐ

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

ఒడిశా రైలు ప్రమదంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తన క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియను సడలించింది ఈవిషాద ఘటనలో ప్రభావితమైన కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం అందించడానికి కంపెనీ తమ క్లెయిమ్ పరిష్కారాన్ని సైతం వేగవంతం చేసిందని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ ఆపరేషన్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్‌అమిత్ పాల్కర్ తెలిపారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద కవర్ చేయబడిన వారితో సహా అందరికీ మరణం ఆరోగ్య క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ కేవలం మూడు ప్రాథమిక పత్రాల ఆధారంగా చేయబడుతుందన్నారు. కంపెనీ ప్రత్యేక 24 గంటలు అందుబాటులో ఉండే హెల్ప్‌లైన్ నెంబర్ 18602667766 ఏర్పాటు చేసామని చెప్పారు.

# బజాజ్ ఫైనాన్స్‌తో టయోటా కిర్లోస్కర్ మోటర్ ఎంఓయు

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

వినియోగదారుల అనుభవాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో టయోటా కిర్లోస్కర్ మోటార్ నేడు ఇండియాలో ప్రముఖ వైవిధ్యభరితమైన ఆర్థిక సేవల సంస్థలలో ఒకటైన బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్‌లో భాగమైన ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించింది. టయోటా వాహనాన్ని కొనుగోలు చేసే ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన మెరుగైన రిటైల్ ఫైనాన్స్ ఎంపికలను అందించడానికి ఈఎంఓయూ తోడ్పడనుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. బజాజ్ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం వినియోగదారులకు అనుకూలమైన ఆకర్షణీయమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అందిస్తుందని చెప్పారు.

# ఫోన్ పే స్మార్ట్ స్పీకర్స్ ఇకపై తెలుగులో వాయిస్ పేమెంట్ నోటిఫికేషన్లు

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

ఫోన్ పే తన స్మార్ట్ స్పీకర్లలో వాయిస్ పేమెంట్ నోటిఫికేషన్లను తెలుగులో వినగలిగే ఫీచరను ఈ రోజు ప్రకటించింది. ప్రాంతీయ భాషలలో నోటిఫికేషన్లను అందించడం ద్వారా ఇకపై వ్యాపారుల తమ కస్టమర్ల పేమెంట్లును తమకు కావాల్సిన భాషలలోనే వినిపిస్తాయని ఫోన్ పే స్మార్ట్ స్పీకర్లను ప్రస్తుతం దేశవ్యాప్తం స్పోర్కెర్లను 19వేల పిన్ కోడ్‌లలోని వ్యాపార భాగస్వాములు వాయిస్ పేమెంట్ నోటిఫికేషన్ల కోసం ఉపయోగిస్తున్నారు. కేవలం ఏపీ 16లక్షల వ్యాపార భాగస్వాములకుపైగా ఫోన్ పే ఈ డిజిటల్ టెక్నాలజీ ని అందిస్తోంది. నెలకు 4కోట్ల లావాదేవిలు జరుగుతున్నాయంటే అవి ఎంత జనాదరణ పొందాయో అర్థమవుతుంది. వ్యాపారం ఫోన్‌పే స్మార్ట్ స్పీకర్‌లో తమకు నచ్చిన భాషను డౌన్‌లోడ్ చేసుకుని ఎంచుకునేందుకు ఏం చేయాలో తెలిపే గైడ్ వ్యాపారుల ఫోన్‌పే స్మార్ట్ స్పీకర్‌లో తమకు నచ్చిన భాషను డౌన్‌లోడ్ చేసుకుని ఎంచుకునేందుకు ఏం చేయాలో తెలిపే గైడ్‌ను సూచించామని అని తెలిపారు.

# బ్లూ ఆఫ్-రోడర్ జిమ్నీ5-డోర్ లభ్యం

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

సాహసం ఉత్సాహ ఉల్లాసాల కొత్త యుగాన్ని ఆరంభిస్తూ మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తమ గొప్ప ఆఫ్ రోడర్ జిమ్నీ ని రూ. 1,274,000 (ప్రారంభపు ధర)తో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. అన్ని నెక్సా షోరూంలలో జిమ్నీ నేటి నుంచి డెలివరీల కోసం అందుబాటులో ఉంటుంది. ప్రయాణించని ప్రాంతాలను ఆకర్షించే రాజీలేని నిబద్ధతతో రూపకల్పన చేయబడి దృఢత్వం కలిగి జిమ్నీ(5డోర్)ఆలిగ్రిడ్ నైపుణ్యమున్న ఎస్‌యువి పోర్టావెలను ఉత్తేజపరిచే లక్ష్యానికి ఆటోమేటిక్ మేన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో జెటా ఆల్ఫా వేరియంట్స్ లో లభిస్తోంది. మేనేజింగ్ డైరెక్టర్ సీఈవో మారుతీ సుజుకి ఆల్‌గ్రిప్ ప్రో టెక్నాలజీ ద్వారా మద్దతు చేయబడిన శాశ్వతమైన డిజైన్ సాటిలేని ఆఫ్ రోడ్ సామర్థ్యాలతో ప్రపంచంలో తొలిసారిగా ఆరంభమైంది.

# నర్సీపట్నంలో ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలన ఉత్సవాలు

నర్సీపట్నం, జూన్7, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన ఉత్సవాలలో భాగంగా బిజెపి నియోజకవర్గ సీనియర్ నాయకులు కాళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం నియోజకవర్గం సీనియర్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు విచ్చేసి సీనియర్ కార్యకర్తలకు శాలువ కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఈరోజు ప్రపంచస్థాయిలో ఇంతమంది కార్యకర్తలతో నిండి ఉంది అంటే పార్టీ స్థాపన దగ్గర నుంచి ఈరోజు వరకు పార్టీ కోసం పని చేసిన సీనియర్ కార్యకర్తల కృషి ఎంతో ఉందని తెలిపారు. ప్రస్తుత కార్యకర్తలు సీనియర్ కార్యకర్తలు దగ్గర వారు పార్టీ కోసం అను సరించిన పద్ధతులను అలవర్చుకోవాలని. ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ అధికారం వచ్చే దిశగా కార్యకర్తలు నాయకులు అందరూ కూడా పనిచేయాలని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు అయిన కోట్ని రామస్వామి నాయుడు, డాక్టర్ వి.వి. రామచంద్ర రాజు, గంగతల్లి, కామేశ్వర రావు, రమణ తదితర సీనియర్ నాయకులను సన్మానించి వారి దగ్గర ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి వివి.వర్మ రాజు, నర్సీపట్నం మండల అధ్యక్షులు బోలెం శివ, నాతవరం మండల అధ్యక్షులు లాలం వెంకటరమణరావు, బీజేవైఎం రాష్ట్ర పదాధికారి అడిగర్ల సతీష్ సీనియర్ నాయకులు చిందాడ సూకేశ్వర రావు, నర్సీపట్నం బీజేవైఎం అధ్యక్షుడు కర్రి శ్రీను నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు కార్యాచరణపై చర్చ వేదిక

మాడుగుల, జూన్ 7, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన భవిష్యత్ గ్యారెంటీ అనే మేనిఫెస్టోపై నియోజకవర్గ చర్చ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టోలో భాగంగా మహిళలకు అండగా ఉండాలని ఉద్దేశంతో, మహాశక్తి పథకంలో భాగంగా 18 ఏళ్ల నిండిన స్త్రీకి ఆడబిడ్డ కింద నెలకు రూ.1500లు నేరుగా అకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చారన్నారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు వేస్తామని హామీ ఇచ్చారన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టిక్కెట్‌లేని ప్రయాణం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న రైతులందరిని ఆదుకోవాలని భావంతో అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం ఇస్తామన్నారు. అలాగే యువగళం పేరుతో యువత యొక్క కష్టాలను తెలుసుకొని, యువతను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగి ఉద్యోగం వచ్చేవరకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు వేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బీసీలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని వాటి దృష్ట్యా బిసిలకు రక్షణ చట్టంతెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పి అన్నారు. అలాగే ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేసి పేదలను సంపన్నులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైల ప్రసాదరావు కూడా భవిష్యత్తు గ్యారంటీ పథకంపై కార్యకర్తలకు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకులు అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, పుప్పాల రమేష్ రంజిత్ వర్మ, గొల్లవెల్లి శ్రీరామూర్తి, పోతల పాత్రి నాయుడు, కశిరెడ్డి అప్పలనాయుడు, జూరెడ్డి రాము, సబ్బవరపు రామునాయుడు, లెక్కల మల్లేశ్వరావు, దొగ్గ దేముడునాయుడు, చల్ల నానాజీ, కశిరెడ్డి గణపతి,బండారు రామారావు కొమర బాబురావు, నందవరపు సన్యాసిరావుసుంకర సింహాచలం నాయుడు, అప్పాన రమణ, ప్రభాకర్, పైలా నారాయణ మూర్తి, సింహాద్రప్పడు, అప్పాన భాస్కరావు, వంతాల అప్పారావు, అల్లంగి దాడి రామలక్ష్మణ్, యల్లపు రాము. తనకాల శివ, సుబ్బారావు పంతులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్లో గర్భిణుల నమోదు ప్రారంభం

నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని చందనాడ అంగన్వాడీ సెంటర్ నందు గర్భిణుల నమోద కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ తల్లా రోహిణి భార్గవి సమక్షంలో కార్యకర్త బొడ్డు వరలక్ష్మి, ఏఎన్ఎం సింహాచలంలు కలసి నమోదు చేశారు. అనం తరం ఎఎన్ఎం సింహాచలం గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, వాడవలసిన టాబ్లెట్స్ ప్రతి గర్భిణులు నెలల్లో నుండి లోపు 11 ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని, ప్రతి గర్భిణీ ఐరన్ మాత్రలు కాలుష్యం మాత్రలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఆ విధంగా వాడితే ఆరోగ్యవంతమైన బిడ్డలు పుడతారని గర్భిణులందరికి వివరించారు. ఈ కార్యక్రమంలో అశా తల్ల రామలక్ష్మి, వెలుగు సిఎ తల్లా ఆదిలక్ష్మి హాజరయ్యారు.

# గిరిజనులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూన్ 7, ప్రభాతవార్త




జనన ధృవీకరణ పత్రాలు జారీకి నోటరీ చేయాలని గిరిజనులను ఇబ్బందులు పెడితే రెవెన్యూ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయపు వీడియో సమావేశ మందిరం నుండి పాడేరు, రంప చోడవరం డివిజన్ల పరిధిలోని సర్వే అధికారులు, తహశీల్దారులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో చేపట్టిన భూముల రీ సర్వే, పివిటిజి ఓటర్ల నమోదు, ఫారం7, ఫారం 6 సేకరణ, ఎస్సైన్మెంటు భూముల గుర్తింపు, కులధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవ పత్రాలు జారీ, ఫిర్యాదుల పరిష్కారాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. వి ఆర్ ఓలు, గ్రామ సర్వేయర్లు డేటా ఎంట్రీ పూర్తి చేసి గ్రామ సభలు నిర్వహించి రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించాలని స్పష్టం చేశారు. తహశీల్దారులు విఆర్ఓలతో సమావేశాలు నిర్వహించి నిర్దేశించిన గడువులోగా డేటా ఎంటీ పూర్తి చేయించాలన్నారు. ఎసై ఎన్మెంట్ భూముల సేకరణ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు.

### విఆర్ఓలు సచివాలయాలకు రావడం లేదు


గ్రామ సచివాలయాల సందర్శించినపుడు విఆర్ఓలు సక్రమంగా హాజరు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ రోజు విఆర్ఓలు సచివాలయాలకు రాకపోతే డ్యూటీ సర్టిఫికేట్లు జారీ చేయ కూడదని తహశీల్దారులకు సూచించారు. కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ లబ్దిదారులు తిరగ కూడదని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, రంపచోడవం పిఓ సూరజ్ గనోరే, ట్రైనీ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ పి.అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే నాగేశ్వరరావు, తహశీల్ధారులు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు సహాయం అందజేసిన సర్పంచ్ సంతోష్ శర్మ

నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని నెల్లిపూడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను సర్పంచ్ కొలుకులూరి సురేష్ శర్మ పరిశీలించి కూలీలతో కలిసి పనుల్లో పాల్గొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలకు సురేష్ వర్మ మజ్జిగ ప్యాకెట్లుతో పాటు టిఫిన్లు ఏర్పాటు చేశారు. ఈ



విధంగా ముందుకొచ్చిన సర్పంచ్ సురేష్ వర్మను ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఎపివో ఈశ్వరరావులు అభినందించారు.

# వైకాపా రాష్ట్ర నాయకులు వీసంను సత్కరించిన వాకర్స్

నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త

పట్టణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణను బుధవారం నక్కపల్లిలో వాకర్స్ సత్కరించారు. ఆర్య, వైశ్య సంఘం అధ్యక్షులు కక్కిరాల సురేష్, నున్నా నర్సింహ గుప్తా, అడ్డూరి ఈశ్వరరావు (ఎల్ఐపి) శివ నల్లా సత్యనారాయణచే (ఎఎల్సి) సీనియర్ పాత్రికేయులు దేవవరపు వెంకటరమణ, వేమన శ్రీనివాసరావు, నగేష్, శ్రీను, నాని ఉంగరాలలు అభినందించారు. సమాజానికి ఎవో రక్తం ఉపయోగపడాలనే ఆలోచనతో ముందుకు పోతున్నానని నా ఆశ తీరాలంటే అందరి సహకారం కావాలని వీసం రామకృష్ణ అన్నారు.

# రూ.60 లక్షలతో అనంత పద్మనాభుని ఆలయ పునర్నిర్మాణానికి కొలతలు

పద్మనాభం జూన్ 7, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామంలో ఉన్న గిరిపై కొలువైయున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు బుధవారం కొలతలు చేసి అంచనాల తయారు చేశారు. ఆరేళ్ల క్రితం పిడుగు పాటుకు అనంతపద్మనాభుని గోపురం దెబ్బ తినడంతో దేవాదాయ శాఖ 48 లక్షలు మంజూరు చేసింది. సింహాచల దేవస్థానం రూ.12 లక్షలు మంజూరు చేయడంతో అధికారులు కొలతలు తీసుకున్నారు.

# క్రీడలలో విశాఖకు మంచి గుర్తింపు తేవాలి : మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

క్రీడలలో విశాఖ విద్యార్థులు మన నగరానికి మరింత పేరు తీసుకురావాలని, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయంగా కూడా పతకాలు తేవాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు ఉత్సవాలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. బుధవారం ఆమె స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ, పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 98 వార్డులలో 363 శిక్షణా కేంద్రాలు నిర్వహించగా సుమారు 10వేల మంది పిల్లలు వివిధ అంశాలలో శిక్షణ పొందారన్నారు. చదువుతో పాటు క్రీడలలోనూ పిల్లలు రాణించాలనే సదుద్దేశ్యంతో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం ఆమె తెలిపారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగావకాశాలూ లభిస్తాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మేయర్ తెలిపారు. త్వరలో మరిన్ని స్టేడియాల నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ కరోనా కారణంగా మూడేళ్లపాటు నిల్చిపోయిన సమ్మర్ క్యాంపులు ఇకపై కొనసాగించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. పిల్లలకు ఆహ్లాదంతో పాటు శారీరక ధృడత్వం మిగిల్చే క్రీడల్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. అంతేకాకుండా స్వర్ణభారతి స్టేడియానికొచ్చిన పిల్లల్ని శిక్షణా శిబిరాల వినియోగంపై ఆరా తీస్తూ ఏదో ఒక శిక్షణలో ప్రావీణ్యం పొంది విశాఖ నగరానికి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విశాఖ నగరంలో క్రీడల కొరకు మరిన్ని స్పోర్ట్స్ ఆడిటోరియంలు అభివృద్ధి చేస్తామన్నారు. తదుపరి నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పిల్లలు తమకు నచ్చిన క్రీడాంశాలలో ప్రావీణ్యం పొందాలని ఆకాంక్షించారు. ఏపీలో క్రీడలలో పతకాలు సాధించే వారి సంఖ్య అధికం కావాలన్నారు. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియానికి వచ్చిన విద్యార్థుల్ని ఆయన అభినందించారు. ప్లకార్డులు పట్టుకుని వారంతా మార్చ్ ఫాస్ట్ చేయగా పోలీస్ కమిషనర్ సంతోషించారు. అనంతరం వక్తల చేతుల మీదుగా విజేతలు సర్టిఫికెట్లతో పాటు, పతకాలు కూడా అందించారు. అంతేకాకుండా పిల్లలు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వేదిక పైన ఉన్న పలువురు క్రీడలపై తమ సందేశాలను అందించారు.

# 29, 30వ వార్డులలో పర్యటించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ బుధవారం నాలుగవ జోన్‌లోని 29, 30వ వార్డుల పరిధిలోని జగదాంబ, మహారాణిపేట, పెంటవీధి, దండు బజారు, చందక వీధి, కోడి పందాల వీధి, వార్డు బాయ్స్ వీధి, రెల్లి వీధి తదితర ప్రాంతాలలో ఆయా కార్పొరేటర్లు ఊరకూటి నారాయణ రావు, కె అప్పల రత్నంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా 29, 30వ వార్డులోని కాలువలు, రోడ్లుతో పాటు భూగర్భ మురుగు నీటి కాలువలు పురాతనమైనందున, అవి శిధిలావస్థలో ఉన్నందున మురుగునీరు సరిగా పోవడం లేదని వాటిని పునర్నిర్మించాలని, అలాగే చెత్త తరలించే వాహనం సరిగా రావడం లేదని, సైంట్ జోసఫ్ స్కూల్ వద్ద ఉన్న 40 అడుగుల రోడ్డును 60 అడుగుల రోడ్డుగా మార్పు చేయాలని, రెల్లి వీధిలో రోడ్డు వెడల్పు చేయాలని ఆయా కార్పొరేటర్లు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, సభ్యులు తెలిపిన సమస్యలపై స్పందిస్తూ వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని సభ్యులకు తెలుపుతూ, కొన్ని ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే రాత్రి వేళల్లో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని, అధికారులు పారిశుధ్య పనులపై దృష్టి సారించి పర్యవేక్షించాలన్నారు. జగదాంబలోని, మహారాణి పేట ఫుడ్ కోర్ట్ సందులో ఆక్రమణలను తొలగించాలని, వార్డులలో చెత్త అధికంగా పడుతుందని చెత్త అధికంగా పడే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయాలని, పెంట వీధిలో స్థానికులతో మాట్లాడుతూ చెత్త తరలించే వాహనం ప్రతి రోజూ వస్తుందా, తడి-పొడి చెత్త ఏ విధంగా వేరు చేసి ఏ ఏ రంగు డబ్బాలో ఇస్తున్నారని ఆరా తీశారు. 30వ వార్డులోని కోడి పందాలు, వీధిలో ప్రధాన కాలువలు, పూడికలు వలన మురుగు నీరు సరిగా పోవడం లేదని వెంటనే పూడికలు తొలగించాలని అధికారులను ఆదేశించారు.

# పారదర్శకంగా పోలీసు సిబ్బంది బదిలీల ప్రక్రియ

## సంతోషంగా ఉద్యోగం చేయించడమే ధ్యేయం -విశాఖ నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పనిచేస్తున్న పోలీస్ సిబ్బందికి పారదర్శకంగా సాధారణ బదిలీలు నిర్వహించారు. నగర వ్యాప్తంగా ఉన్న 5 సబ్ డివిజన్ లోని 679 మంది కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను నిర్వహించారు. రానున్న ఏడాది సాధారణ ఎన్నికలతో పాటుగా మరిన్ని సవాళ్ళతో కూడుకొని ఉండడంతో స్వయంగా సి.పి త్రివిక్రమ వర్మ ప్రతి కానిస్టేబుల్ సర్వీస్, వారి వయసు పరిగణలోనికి తీసుకొని వీలైనంత వరకూ వారు కోరుకొన్న మొదటి ఐదు ప్రాధాన్యతలనూ పరిగణలోనికి తీసుకొని స్థాన చలనం చేశారు. మునుపెన్నడు లేని విధంగా స్వయంగా సి.పీ త్రివిక్రమ వర్మ రెండు రోజులుగా ప్రతీ అంశాన్ని పరిశీలించి, ప్రతి స్టేషన్‌కు, నగరానికి ఉత్తమ సేవలు అందే విధంగా ఈ బదిలీలను నిర్వహించారు. ముందుగా నగర వ్యాప్తంగా ఉన్న ఖాళీలను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపచేసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతీ కానిస్టేబుల్‌తో మాట్లాడుతూ నిబంధనలు అనుసరించి బదిలీ ప్రక్రియను నిర్వహించారు. 5సం.లు పూర్తి చేస్తుకున్న ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్ల బదిలీల్లో 10 మంది ఏఎస్సైలు, 61 మంది హెడ్ కానిస్టేబుల్స్ కు బదిలీ జరిగాయి. ఖాళీలను ప్రొజెక్టర్‌పై ప్రదర్శింపచేసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిబంధనలు అనుసరించి బదిలీ ప్రక్రియను నిర్వహించారు. పారదర్శకతతో, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఖాళీల ఆధారంగా స్థాన చలనం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం బదిలీలు, ఇందులో నిబంధనలు పక్కాగా అమలు చేసినప్పటికి అనారోగ్యం, స్పౌజ్, ప్రత్యేక అవసరాల కేసుల్లో మాత్రం అభ్యర్ధనలను పరిగణలోనికి తీసుకొన్నారు. ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ సమస్యలో ఉన్న బాధితులకు అండగా నిలవాలని, నిర్వర్తించే విధుల్లో పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించాలని, బదిలీపై కొత్త స్థానాలకు వెళుతున్న సిబ్బందికి తెలియజేసారు. నచ్చిన చోట పోస్టింగ్ ఇచ్చి నిక్కచ్చిగా, సంతోషంగా ఉద్యోగం చేయించడమే ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులతో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్ నందు బదిలీ కలిగి ఉన్న సిబ్బంది వారి అధికారులతో కలిసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల బదిలీ కాబడిన సిబ్బంది తమ హర్షం తెలియజేశారు.

# ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తే ఉపేక్షించను : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


పాడేరు, జూన్ 7, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తే ఉపేక్షించనని జిల్లా కలెక్టర్ సుమిత్ హెచ్చరించారు. ప్రతి ఏడాది రూ.250 కోట్ల విలువైన ఉపాధి 'పనులు చేయడం జరుగుతోందన్నారు. ఉపాధి హామీ పనుల్లో నకిలీ మస్టర్లు జనరేట్ చేస్తే సంబంధిత సిబ్బందిని విధుల నుండి తొలగిస్తామని అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి 22 మండలాల ఉపాధి హామీ అధికారులు ఎంపిడి ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ, తప్పుడు మఫస్టర్లు వేస్తే ఫీల్డు అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా ఉపాధి హామీ పథకంలో పనులు చేయాలన్నారు. ప్రతీ మండలంలో మూడు చెరువులను అభివృద్ధి చేయాలన్నారు. కాలువులు పూడికతీత పనులు నిర్వహించాలన్నారు. అమృత్ సరోవర్ పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని అన్నారు. ఉపాధి కూలీల వేతనం పెరిగేలా పనులు చేయాలని సూచించారు. ఏజెన్సీలో గంజాయి సాగు నిర్మూలించిన రైతులకు ప్రత్యామ్నాయంగా ఉద్యానవన తోటలు మంజూరు వేస్తామన్నారు. ఉద్యాన వన తోటలు పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు సమయ పాలన పాటించాలని అన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ డివిజన్‌లో 9 మండలాల్లో గంజాయి సాగు జరుగుతోందన్నారు. పంచాయతీల వారీగా గంజాయి సాగు చేస్తున్న రైతుల వివరాలు సేకరించాలని పోలీసులు, ఎంపిడిఓలు, సమన్వయంతో పనిచేయాలన్నారు. గంజాయికి ప్రత్యామ్నాయంగా జూలై మొదటి వారంలో ఉద్యానవన మొక్కలను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ధీరజ్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, డిఎల్‌పిఓ పి.ఎస్.కుమార్, గృహ నిర్మాణశాఖ ఇఇ బాబు, సిపి ఓఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, ఉపాధిహామీ ఎపిడి జె.గిరిబాబు, 22 మండలాల ఎంపిడిఓలు, ఉపాధిహామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యపై గగ్గోలు పెట్టిన గ్రామస్తులు

## స్పందించిన విద్యుత్ అధికారులు

నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని చినతీనార్ల గ్రామంలో గత పదిరోజులుగా నెలకొన్న విద్యుత్ సమస్యపై గ్రామస్తులు ఆందోళన చెందారు. ఈ విషయంపై మత్స్యకార రాష్ట్ర నాయకులు కంబాల అమ్మోరయ్య ఎస్ఐకి ఫిర్యాదు చేయగా స్పందించిన ఎస్ఇ (డిఇ) పాయకరావుపేటను గ్రామానికి పంపించగా పదిరోజుల నుంచి కరెంట్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, లైన్‌మేన్‌కనే ఈ పరిస్థితియని వేసవిలో ఇటువంటి పరిస్థితి ఉంటే ఎలాగని ప్రశ్నించగా స్పందించగా ఎడి తక్షణమే చెట్టు కట్ చేసి ఎక్కడా పవర్‌కట్ కాకుండా చూస్తామని చెప్పడంతో గ్రామస్తులు సంతోషించారు. ఎడి సూచనల మేరకు ఎఇ కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది పనులు మొదలు పెట్టారు.

## క్రీడాకారులకు గ్లూకోస్ ప్యాకెట్లు పంపిణీ



నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త

బల్లిరెడ్డి హాకీ క్లబ్ క్రీడాకారులకు వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్లూకోజ్ ప్యాకెట్లను సోమవారం పంపిణీ చేశారు. ఖాసీంశెట్టి నాగు మంచి హృదయంతో 80 మంది క్రీడాకారులకు ఈ ప్యాకెట్లను డైరెక్టర్, ప్రధాన కార్యదర్శి బలరెడ్డి సూరిబాబు, కొలనాటి తాతాజీల ఆధ్వర్యంలో అందజేశారు.

## నక్కపల్లి తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరణ

నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



నక్కపల్లి మండలానికి నూతన తహశీల్దారుగా ఎస్.వి.అంబేద్కర్‌ను నియమించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎఫ్ఎసిగా విధులు నిర్వహిస్తున్న నీరజ నుంచి బాధ్యతలు స్వీకరించారు. బుచ్చయ్యపేట నుంచి బదిలీపై నక్కపల్లి వచ్చినాయన బాధ్యతలు తీసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూపరమైన సమస్యలు లేకుండా నిత్యం గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఎవరిని కార్యాలయాలు చుట్టూ తిరగకుండా సకాలంలో పని చేసిన సమస్యలు పరిష్కారం కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన కార్యాలయంలో ఆఫీస్ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులతో సర్వే సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మీ గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకోని రావాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌ను రెవెన్యూ సిబ్బంది కలిశారు.

## ఆర్థికంగా మహిళలు విజయం సాధించాలి : పిడి



నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త

మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థి కంగా పురోగతి సాధిస్తే భవిష్యత్తు తరానికి ఎంతో ఉపయోగపడుతుందని డిఆర్‌డిఏ పిడి, పి.లక్ష్మీపతి సూచించారు. మంగళవారం మండలంలోని వేంపాడు, నెల్లిపూడి గ్రామాల్లో ఉన్న వృత్తిపరమైన వ్యాపారాలు విషయమై పరిశీలించారు. చేనేత కార్మికులు మగ్గాల ద్వారా అల్లుతున్న చీరలు మహిళలు పూతరేకులు తయారీ విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా శిక్షణ ఈ విధంగా ఉపయోగపడుతుంది అనేది అడిగి తెలుసుకున్నారు. ప్రతి మహిళ జీవనోపాధిని పెంపొందించుకునేందుకు కృషి చేయాలని సమయాన్ని వృథా చేయవద్దని కోరారు. ఆయనతోపాటు ఏరియా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ ఏటీఎం, వెలుగు సిబ్బంది రాజు తదితరులున్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి వార్షికోత్సవం



నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త

మండలంలోని చిన్నతీనార్ల గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ మేరకు సీఐ నారాయణరావు దర్శించుకుని పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా సాయి కార్తీక్ పుట్టినరోజు వేడుకలు



ఎస్.రాయవరం, జూన్ 7, ప్రభాతవార్త

పాయకరావుపేట శాసనసభ్యులు కుమారుడు సాయి కార్తీక్ పుట్టినరోజు వేడుకలను మండలంలోని కొరుప్రోలు క్యాంప్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. వైకాపా సీనియర్ నాయకులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు శ్రీపతిరాజు, సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పిఏసిఎస్ అధ్యక్షులు సురకాసుల గోవిందు, చేకూరి శ్రీరామచంద్ర రాజు, పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు, మామిడి చంటి, నూకు నాయుడు, సాగి సూరి నారాయణరాజు, ఎరుపల్లి నగేష్, అమరపల్లి శ్రీహరి, అల్లాడ రమణ తదితరులు ఉన్నారు.

## మలేరియా మాసోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ

ఎస్.రాయవరం, జూన్ 6, ప్రభాతవార్త



పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా మాసోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.రాజశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడికి మలేరియా గురించి అవగాహన ఉండాలని ఎన్‌విబిడిసిపి నేషనల్ వెక్టార్ బౌండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం, ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ మలేరియా వ్యాప్తిపై అవగాహన కల్పిస్తున్నామని దోమలు నిలవ ఉన్న నీటిలోనే వృద్ధి చెందుతాయని కావున మనం వారానికి ఒకసారి నీటిని పారబోయడం ద్వారా, చుట్టుపక్కల నీరు నిలవ లేకుండా పరిశుభ్రంగా పరిసరాలను ఉంచడం ద్వారా దోమల పెరుగుదలని అరికట్టవచ్చునని దోమకాటుకు గురికాకుండా ఉండాలంటే, పరిసరాలలో పనికిరాని వస్తువులు, తాగేసిన కొబ్బరి బొండాలు, టీ కప్పులు, పాత టైర్లు మొదలైనవి లేకుండా చూసుకోవాలని, వర్షపు నీరు నిలవ ఉండకుండా చూడాలని ఈ చర్యల వల్ల దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్స్ నారాయణమూర్తి, సాయి, హెల్త్ వెల్నెస్ సెంటర్స్ పర్యవేక్షకులు షేక్ అమీర్ సాజిద్, దేవరాజు, ఫిమేల్ హెల్త్ సూపర్‌వైజర్ నాగరత్నం, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం నిర్వహించిన మండల స్థాయి అధికారులు

నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవ భాగంగా సోమవారం నక్కపల్లి చెత్త నుండి సంపద తయారయ్యే కేంద్రం వద్ద మండల పరిషత్ కార్యాలయం ఎదుట మొక్కలను నాటారు. మండల ప్రత్యేక అధికారి రమామని, నక్కపల్లి ఉప సర్పంచ్ వీసం అచ్చి రాజులు చేతుల మీదుగా ఈ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పిఆర్ఆర్డి వెంకటనారాయణ, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఏపిఎం ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, కొల్లాటి నానాజీలతో ఉన్నారు.

## అట్టహాసంగా జీసీఎం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నక్కపల్లి, జూన్ 6, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక శివారు కొండవెనుక పాలెం గ్రామంలో బుధవారం నుంచి జీసీఎం భారతీ సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. సంస్థ వ్యవస్థాపకులు గెద్దాడ ప్రవీణ్ రత్నకుమార్, డైరెక్టర్లు ఇందిరా దేవి, యహోవ ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి సుమారు 22 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని జీసీఎం అధినేత ప్రవీణ్ రత్నకుమార్ చెప్పారు. తొలిరోజు పోటీలు ఎంతో హోరాహోరీగా జరిగాయి. ఆర్గనైజర్లు గొర్ల రాజు, యోహాన్ ఈ పోటీలు పర్యవేక్షిస్తున్నారు. ముగింపు రోజైన గురువారం విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆయన చెప్పారు.

## ఘనంగా రుతు పరిశుభ్రత దినోత్సవం



ముంచంగిపుట్టు, జూన్ 7, ప్రభాతవార్త

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రుతు పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ ప్రత్యేక సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గల కిశోర బాలికలకు నెలసరి పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు, అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు అవగాహన కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. కిశోర బాలికలు నెలసరి పరిశుభ్రత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని కిషోర్ బాలికలకు సూచించారు. అలాగే మండలంలో వివిధ పంచాయితీ పరిధిలో నాడు నేడు ద్వారా నిర్మాణాలు జరుగుతున్న అంగన్వాడీ కేంద్ర భవనాలు త్వరితగతి నా పూర్తి అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు నాడు నేడు ద్వారా జరుగుతున్న అంగన్వాడీ భవనాలను పర్యవేక్షించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రాలలో అందుబాటులో ఉండాలని గర్భిణులకు బాలింతలకు చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు రాజేశ్వరి, వరహాలమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## 9న తాతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు 9 జూన్ శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు భీమిలి సబ్ స్టేషన్ నందు గల 11కెవి భీమిలి టౌన్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేయబడునని భీమిలి ఎ.ఈ. యు.సకరయ్య తెలిపారు. తాతాజీ నగర్, కీటీన్‌పేట, బ్యాంక్ కాలనీ, శైలేంద్ర రెడ్డి అపార్ట్ మెంట్స్, జమ్మి చెరువు, ప్రాంతాలకు విద్యుత్తు అంతరాయంకి వినియోగాలు సహకరించాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోతో భవిష్యత్తుకు గ్యారెంటీ

### భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, జూన్ 7, ప్రభాతవార్త



భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన విశాఖ పార్లమెంట్ అభ్యర్థి గీతం విద్యాసంస్థల అధినేత మతుకుమిల్లి శ్రీభరత్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్వసభ్య సమావేశం నిర్వహించి మొన్న రాజమహేంద్రవరంలో జరిగినటువంటి మహా నాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు వారు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోపై నియోజకవర్గ నాయకులతో సాధ్యోపసాధ్యాలను చర్చించి పథకాల అమలు తీరును నాయకులకు వివరించి ఏ విధంగా మేనిఫెస్టోని విజయవంతంగా అమలు చేసుకోవచ్చు చెప్పి పథకం, పథకం ప్రయోజనం వివరించి ప్రజలకు ఎంత మంచి చేయగలమో వాస్తవ రూపాన్ని తెలియజేసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరింపజేసి పత్రిక ముఖంగా ప్రజలకు తెలియజేసే ప్రయత్నమే ఈ సర్వసభ్య సమావేశానికి కారణమని కావున నాయకులంతా తమ తమ పరిధిలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేసి వారికి ఈ వైసీపీ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న నష్టాన్ని మోసాన్ని తెలియజేస్తూ చంద్రన్న పాలనలో రాష్ట్రం పౌర్ణమి చంద్రుడిలా చల్లదనాన్ని వెలుగుని ప్రకాశింపజేసి రాష్ట్రాన్ని రామరాజ్యంగా మార్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మరల అధికారంలోకి వచ్చిన వెను వెంటనే అన్న క్యాంటీన్ తెరిపించి రాష్ట్రంలో ఎవరు ఆకలితో ఉండకూడదనే అన్నగారి సంకల్పాన్ని లక్ష్యాన్ని పూర్తిచేసే బాధ్యత గౌరవ జాతి అధ్యక్షులు వారు నారా చంద్రబాబు నాయుడు తీసుకున్నారని తెలియజేయడం జరిగింది. విశాఖ పార్లమెంట్ అభ్యర్థి మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనం కోసమే మేనిఫెస్టో రూపకల్పన జరిగిందని చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుల వ్యవహరించి మేనిఫెస్టోని రూపొందించి ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం పరిశీలకులు కోట్ని బాలాజీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర బి.సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మొల్లి లక్ష్మణ రావు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కశిరెడ్డి దామోదర రావు, భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సతివాడ శంకర్రావు పద్మనాభం మండలం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, భీమిలి మండలం మాజీ జెడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, ఆనందపురం మండల అధ్యక్షులు బొద్దాపు శ్రీనివాస్, ఆనందపురం జెడ్పీటీసీ అభ్యర్థి తాత్రాజు అప్పారావు, విశాఖ పార్లమెంట్ సెక్రెటరీ పిట్టా సురేష్, భీమిలి నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, సీనియర్ నాయకులు సింగిపిల్లి అమ్మోరు నాయి బ్రాహ్మణ బీసీ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు దేవగుప్త రమేష్ తాళ్ళవలస ఎంపీటీసీ సభ్యులు కోరాడ రమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, 1,4 వార్డుల అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, పాసి నరసింగరావు నియోజకవర్గం ఐటిడిపి అధ్యక్షులు మరుపిళ్ళ రాజేంద్ర ప్రసాద్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు షేక్ అన్వర్ హుస్సేన్, నియోజకవర్గం మహిళా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోటూరు కనకరత్నం, వెల్లంకి ఎంపీటీసీ సభ్యులు పడాల అప్పలనాయుడు, పద్మనాభం మాజీ సర్పంచ్, రాంసింగి సన్యాసిరావు, 2వ వార్డు ఉపాధ్యక్షులు జగన్నాధ గణేష్ రెడ్డి, 8వ వార్డు ప్రధాన కార్యదర్శి బోడేపూడి దొరబాబు, విశాఖ పార్లమెంటు నాయి బ్రాహ్మణ బిసి సాధికారిక కమిటీ అధ్యక్షులు దేవగుప్త రమేష్, సింగిపిల్లి అమ్మోరు సీనియర్ నాయకులు, 98 వార్డు జనరల్ సెక్రటరీ భోగాపురపు పైడిరాజు, 98వార్డు బూత్ ఇన్‌చార్జ్ మజ్జి చంద్ర శ్రీనివాసరావు, 1,3 వార్డు తెలుగు యువత అధ్యక్షులు గారే సదానంద, కనకల అప్పలనాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ సాయి జై శంకర్, ఆనందపురం మండల ప్రచార కార్యదర్శి శంకాన లక్ష్మణరావు, రాష్ట్ర బి.సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గొలగాన సన్యాసిరావు, పార్లమెంటు వైస్ ప్రెసిడెంట్ బోయి వెంకటరమణ, పార్లమెంటు కార్యదర్శి సోడిపిల్లి నారాయణరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కంటుబోతు ఎర్రి నాయుడు ప్రధాన కార్యదర్శి గుండు చిన్నబాబు (గోవిందరావు) వెల్లంకి ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు నియోజకవర్గం టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు జీవీఎంసీ మూడో వార్డు ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్ పెంటపల్లి యోగేశ్వరరావు తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కూలీలను కలుసుకున్న డా.సందీప్ పంచకర్ల



భీమునిపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం, పి.బోడమెట్టపాలెం గ్రామంలో డా. సందీప్ పంచకర్ల ఉపాధి హామీ పథకం కూలీలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని జనసేన పార్టీ తరపున వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం బోడమెట్టపాలెం జనసేన నాయకుల ఆధ్వర్యంలో చెరువు పనులు చేసిన కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. శ్రీనుబాబు, బోడమెట్టపాలెం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## చంద్రంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు 9న అంతరాయం

పీఎం పాలెం, జూన్ 7, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు 9న శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి చంద్రంపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం చంద్రంపాలెం, మధురవాడ మెయిన్ రోడ్, దుర్గ నగర్-1, దుర్గ నగర్-2, కృష్ణ నగర్, పోర్ట్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మధురవాడ ఎపిఈపిడిసిఎల్ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి తెలిపారు. ఆనందపురం ఎపిఈపిడిసిఎల్ ఆపరేషన్ ఏఇఇ ఎ.సురేష్ కుమార్ మాట్లాడుతూ పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, ఆదేశానుసారం ఈనెల 9న ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 2గం. వరకు పెద్దిపాలెం, పొడుగుపాలెం, చందక, గొట్టిపల్లి, కుసులువాడ, ఏ.గొల్లాలపాలెం, జగన్నధపురం, వెంకటాపురం, బీ.పీ.కల్లలు, పల్లిపేట, వేములవలస, ఆనందపురం, లోడగలవానిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

## బీచ్ పరిశుభ్రతా కార్యక్రమం

విశాఖపట్నం, 6 జూన్, ప్రభాతవార్త



సెయింట్ అలోసియస్ ఆంగ్లో ఇండియన్ హైస్కూల్, పాత పోస్టాఫీసు దరి, విశాఖపట్నం వారు స్థానిక రామకృష్ణ బీచ్ వద్ద పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. బీచ్ వద్ద శుభ్రం చేసే ఉద్యమం చేపట్టినట్లు సెయింట్ అలోసియస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మరియదాస్ తెలిపారు. సెయింట్ అలోసియస్ అంగ్లో ఇండియన్ హైస్కూల్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు సుమారు 80 మంది ఈ పరిశుభ్రత కార్యక్రమం నందు పాల్గొన్నారు. సుమారు రెండు గంటలు పాటు విద్యార్థులు శ్రమించి బీచ్ ఇసుక పైనున్న చెత్తాచెదారం ఏరివేశారు. రామకృష్ణ బీచ్ నుంచి వైఎంసీఏ చేరుకున్న విద్యార్థులు తిరిగి బీచ్ రోడ్ వాకర్స్ కాలిబాట ద్వారా రామకృష్ణ బీచ్ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపాల్ ఫాదర్ మరియదాస్ అభినందించారు. ప్రకృతిని కాపాడవలసిన, పర్యావరణను పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన అన్నారు. పర్యావరణ ప్రాముఖ్యత గురించి దానిని కాపాడు కోవాల్సిన బాధ్యతలు గురించి వివరించారు. ఈ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహణకు సహకరించిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు గాం గంటం దొర వర్ధంతిని

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం చేపట్టడం సంతోషకరం

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, జూన్ 7,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కొత్త పాడేరు గ్రామంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యాలయంలో గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు ఆధ్వర్యంలో గిరిజన మోర్చా రాష్ట్ర, జిల్లా నాయకులు సమక్షంలో కీ.శే. గాం గంటం దొర చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు పాల్గొని కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు గాం గంటం దొర 99వ వర్ధంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం చేపట్టడం మంచి శుభితం. విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు భారతదేశ స్వాతంత్ర్య సముపార్ధన కోసం బ్రిటిష్ సామ్రాజ్యంపై సాగించిన పోరాటంలో సేవధిపతులుగా గాం గంటం దొర ఆయన సోదరుడు గాం మల్లు దొర వ్యవహరించారు. వీరితోపాటు సుమారు 300 మంది గిరిజన యోధులు ఈ మన్యం పితురిగా ప్రసిద్ధి చెందిన సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. గాం గంటం దొర 7 జూన్ 1924లో వలసం పేట గ్రామంలో బ్రిటిష్ సేనల తుపాకీ కాల్పుల్లో మరణించారు. చింతపల్లి, కృష్ణదేవిపేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, అన్నవరం, మల్కాన్ గిరి పోలీస్ స్టేషన్‌లపై గాం గంటం దొర కీలకపాత్ర పోషించిందని చెప్పడం జరిగింది. అందరుకూడా ఆయనికి ఆశయ సాధనకై మనలో దేశభక్తి నింపుకొని దేశ పని చేయాలని కోరడమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణా, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య,పాడేరు మండల ఉపాధ్యక్షులు, జీ మాడుగుల మండల ప్రధాన కార్యదర్శి నూకరాజు, బూత్ సభ్యులు రవి, గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్పటల్స్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, జూన్ 7, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం వారి అధ్యక్షతన ఆర్ట్, సరోగసి బృందంతో కలిసి ఆడమ్స్ ఫెర్టిలిటీ కేంద్రం (సరోగసి), ఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రం (ఆర్ట్ లెవెల్-1), రెయిన్ బో హాస్పిటల్ (ఆర్ట్ లెవెల్-2), ఆకర్ష్ హాస్పటల్ (ఆర్ట్ లెవెల్-2, ఆర్ట్ బ్యాంకు)లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.పి.జగదీశ్వర రావు వారు సదరు కేంద్రాల వారికి పలు సూచనలు చేశారు. ఆపరేషన్ థియేటర్, వార్డ్, స్కానింగ్ మెషిన్ తనిఖీ చేశారు. ఈ పై ఆసుపత్రులు ఆర్ట్ కేంద్రాల నిర్వహణకు అనుమతులు కలవో లేవో అని డాక్టర్స్, స్టాఫ్ ల విద్యార్హతలు, ల్యాబ్ పరికరాలు పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. ఈ కేంద్రాలలో పేదవారికి కూడా ఫీజు తగ్గించి తీసుకోవాలని కోరారు. ఈ తనిఖీ బృందంలో డా.గీతా వందన, ఎల్.వి.రమణి, డా.బి.ఉమావతి, విమెన్ హెల్త్ అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, కె.శివాజీ, మానిటరింగ్ కన్సల్టెంట్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## అల్లూరి ప్రధాన అనుచరుడు గంటందొరకు నివాళి

### జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు -నిరుపేద మహిళలకు దుప్పట్లు పంపిణీ -గ్రంథాలయాలకు అల్లూరి చరిత్ర పుస్తకాలు వితరణ -కృష్ణాదేవిపేటలోని అల్లూరి స్మారక మందిరానికి గంటందొర చిత్రపటం బహుకరణ



గొలుగొండ, జూన్ 7, ప్రభాతవార్త

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు ప్రధాన అనుచరుడు, విప్లవ సేనాని గాం గంటం దొర 99వ వర్ధంతి సందర్భంగా బుధవారం అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట అల్లూరి స్మారకమందిరంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు సారథ్యంలో గంటందొరకు పూలమాలలతో నివాళి అర్పించారు. కృష్ణాదేవిపేట లోని అల్లూరి గంటందొరల సమాధుల వద్ద జ్యోతి వెలిగించి పూలమాలతో నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులో ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు అతని ప్రధాన అనుచరుడిగా గాం గంటం దొర సారథ్యంలో అల్లూరి సేన బ్రిటిష్ పాలకులపై చేసిన సాయుధ పోరాటం చరిత్రలో మరపురాని ఘట్టంగా నిలిచిపోతుందని పడాల వీరభద్ర రావు అన్నారు. కృష్ణాదేవిపేట పార్కులో అల్లూరి గంటల సమాధుల వద్ద నివాళులర్పించిన అనంతరం సుమారు 20 మంది మహిళలకు అల్లూరి పార్కు సంరక్షకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా రూపొందించిన గంటందోర చిత్రపటాన్ని సంఘం ఇన్‌చార్జ్ అధ్యక్షుడు పీవీ సత్యనారాయణ రావు ఆవిష్కరించి అల్లూరి పార్క్ సంరక్షకులకు అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరి చరిత్రకు సంబంధించిన పుస్తకాలను కృష్ణాదేవిపేట చోద్యం ప్రాంతాల్లో గల గ్రంథాలయాలకు సంఘం తరపున వీరు అందజేశారు. అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామల వరలక్ష్మి, కార్యవర్గ సభ్యుడు అంబటి వరహాల బాబు పాల్గొన్నారు.

### గిరిజన స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను ఆదుకోవాలి..

దేశ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని ప్రాణాలు కోల్పోయిన గిరిజన స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, ఇన్‌చార్జ్ అధ్యక్షుడు పివి సత్యనారాయణ రావు కోరారు. గంటందొరకు నివాళులర్పించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు రెండేళ్ల సాయుధ పోరాటంలో ఎందరో గిరిజన యోధులు బ్రిటిష్ పాలకులతో పోరాడి ప్రాణ త్యాగం చేశారన్నారు. అయితే అల్లూరి అనుచరులను నిర్ధిష్టంగా గుర్తించడంలో పాలకులు శ్రద్ధ చూపడం లేదని పూర్వపు విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో 1922 నుంచి 24 వరకు జరిగిన సాయుధ పోరాటంలో బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసిన గిరిజన స్వాతంత్ర సమరయోధులను గుర్తించి వారి కుటుంబాలకు తగు జీవనోపాధి శాశ్వత గృహ వసతి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పడాల డిమాండ్ చేశారు. కృష్ణాదేవిపేట అల్లూరి పార్కులో అల్లూరి ప్రధాన అనుచరులైన గాం గంటందోర, మల్లు దొర విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం తక్షణం తగు చర్యలు తీసుకోవాలని సంఘం ఇన్‌చార్జ్ అధ్యక్షుడు పీవీ సత్యనారాయణ రావు కోరారు వీరి విగ్రహాల ఏర్పాటుకు తమ సంఘం సిద్ధంగా ఉందని, అయితే అధికారిక అనుమతి కోసం ఆరు నెలలుగా అడుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు స్పందించలేదన్నారు.

## కార్మిక నేత కొసర సోమేశ్వరరావు మృతి కార్మిక రంగానికి తీరని లోటు

చోడవరం, జూన్ 7, ప్రభాతవార్త



చోడవరం భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపకులు కొసర సోమేశ్వరరావు మృతి కార్మిక రంగానికి తీరనిలోటు అని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన. లక్ష్మణ అన్నారు. కొసర సోమేశ్వరారావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం ఉదయం మృతి చెందరూ ఆయనకు 2 కుమారులు, 2 కుమార్తెలు ఉన్నారు. సోమేశ్వరరావు మృతి విషయం తెలుసుకున్న వెంటనే ఏఐటీయూసీ కార్యదర్శి పడాల రమణ ఫోన్‌లో సోమేశ్వరరావు ప్రగాఢ సంతాపం తెలిపి వారి కుటుంబం సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ, వివిధ కార్మిక సంఘాలు నాయకులు హాజరై భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. చోడవరంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఐక్యం చేసి వారికి 1970సం.లో సంఘం నిర్మాణం చేశారు. భవన నిర్మాణ రంగం కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని వారికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో ఆయన చురుకుగా పాల్గొన్నే వారు చోడవరంతో పాటు చుట్టుపక్కల అన్ని మండలం కేంద్రంలో కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత సోమేశ్వరరావు దక్కింరన్నారు. ఆయనలేని లోటు కార్మికులు కు, సంఘాన్ని పూడ్చ లేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు పేమ్మే బాబ్జి, కొసర తాతారావు, గుమ్మల అమ్మతల్లి, పరమేశ్వరరావు, సింహచలం నాయుడు, బాలాజీ, విష్ణు వివిధ కార్మిక సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేద్దాం

### అరకు పార్లమెంట్ కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు



చింతపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా కలిసి పని చేద్దామని ఆ పార్టీ అరకు పార్లమెంట్ కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు అన్నారు. మండలంలోని ఎర్రబొమ్మల పంచాయితీ కేంద్రంలో ఆ పార్టీ చింతపల్లి మండల మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను పురస్కరించుకుని రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడు వేదికగా పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు నాయకులు కార్యకర్తలు తెదేపా అభిమానులు కృషి చేయాలన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తి అయినప్పటికీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సందర్భంగా తయారయ్యిందన్నారు. సంక్షేమం ముసుగులో ఈ ప్రభుత్వం సర్వం దోచేస్తుందని ఆరోపించారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఏర్పడిన తెదేపా తిరిగి అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో నిత్యవసర ధరలు మొదలు వంట గ్యాస్, చమురు ధరలు విపరీతంగా పెంచారన్నారు. నాడు నేడు, అమ్మ ఒడి, విద్యా దీవెన అంటూ విద్యా వ్యవస్థను చిన్నభిన్నం చేశారన్నారు. నవరత్నాలు, సంక్షేమం పేరుతో నమ్మిన ప్రజలను నిలువునా మోసగించిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పేరిట ప్రతి ఒక్క కుటుంబాన్ని కలుస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతాలలో అభివృద్ధి ఎందుకు కుంటు పడిందో సమాధానం చెప్పాలన్నారు. మన్య ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ, ప్రధాన రహదారులలో సైతం గుంతలు పూడ్చలేని గుదిబండగా వైకాపా ప్రభుత్వం తయారయ్యిందన్నారు. మన్య ప్రాంతంలో ముఖ్యమైన వాణిజ్య పంటగా ఉన్న పసుపుకి గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయలేని వైకాపా ప్రభుత్వం రైతులకు అన్ని విధాల తమ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆదుకుంటున్నామని చెప్పడం అర్ధరహితం అన్నారు. ఇటువంటి తరుణంలో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకువచ్చేందుకు తెదేపా శ్రేణులంతా కలిసి పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ అవార్డు గ్రహీతను కలవడం అదృష్టం

### విశాలాంధ్ర మేనేజర్ రామకృష్ణ



చింతపల్లి, జూన్ 7, ప్రభాతవార్త

ఔషధ మొక్కల పెంపకం ద్వారా వివిధ రుగ్మ తలకు మెరుగైన వైద్యాన్ని అందించినందుకు గాను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ద్వారా అవార్డుకు ఎంపిక కావ డమే గాక నాడు (2007) రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న కొర్రా కృష్ణా రావును విశాలాంధ్ర మేనేజర్ రామకృష్ణ, అల్లూరి జిల్లా బ్యూరో చీఫ్ ఎర్రయ్య రెడ్డిలు అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ పాత్రికేయులతో సమావేశం నిర్వహించిన అనంతరం చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయితీలోని గెంజిగెడ్డ గ్రామంలో ఆయన స్వగృహమందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ ప్రాంతీయ పరిశోధన క్షేత్రంలో ఔషధ మొక్కల పర్యవేక్షకుడిగా ఉద్యోగ విరమణ పొందిన కృష్ణారావుతో రుగ్మతలు, రుగ్మతలను రూపుమాపేందుకు సహజ సిద్ధంగా లభించే ఔషధ మొక్కల చూర్ణం, వాడే విధానం తదితర అంశాలపై చర్చించారు. అదే క్రమంలో కృష్ణారావుకు హెర్బల్ హీలింగ్ ప్రాక్టీస్‌కు సంబంధించి అవార్డుకు ఎంపిక చేయడం, దానిని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవడం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర పాత్రికేయులు రవి, కాసిం వలి తదితరులు ఉన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం

## - పాటించని స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు



పార్వతీ పురం, జూన్ 7 ప్రభాతవార్త : లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్ట వ్యతిరేకమని అలా ఎవరైనా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత అన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ నివారణపై డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశం బుధవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ జిల్లాలో 33 స్కానింగ్ సెంటర్స్ ఉన్నాయని, తనిఖీ ప్రోగ్రాం అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. 1994 పిసిఇన్ పిఎన్‌టిడి చట్టానికి లోబడి స్కానింగ్ సెంటర్స్ పనిచేసేటట్లు నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ చట్టానికి లోబడి పని చేయని సెంటర్లపై కఠిన చర్యలు చేపడతామని, ఆడ, మగ శిశు నిర్ధారణ చేసిన స్కానింగ్ సెంటర్ల యజమానులకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు.బాలుర బాలికల లింగ నిష్పత్తి పెంచేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమం చేపట్టాలని సూచించారు. స్కానింగ్ సెంటర్స్ స్కానింగ్‌కి అధిక రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో న్యాయ, వైద్య, పోలీస్ శాఖల సమన్వయంతో సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగహన పెంచడమే కాకుండా ప్రభుత్వం తరపున భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. సమాజంలో ఆడ పిల్లలంటే చులకన భావం, భారం, రక్షణ కరవు వంటి అపోహలు పూర్తిగా నివరించాలంటే గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఆశా వర్కర్స్, ఏఎన్ఎమ్‌లు, సచివాలయ మహిళా పోలీసు కలిసి సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్కానింగ్ సెంటర్స్ ప్రతీ 5 సంవత్సరాలకు ఒక్కసారి రెన్యూవల్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ప్రతీ 1000 మంది బాలురకు 850 బాలికలు మాత్రమే ఉన్నారని ఈ సంఖ్యను పెంచాలంటే స్కానింగ్ సెంటర్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి బి.జగన్నాధ రావు, అదనపు జిల్లా వైద్యాధికారి జి.వెంకటరమణ, ఎస్ఐ ప్రకృద్దీన్, డాక్టరు టి.జగన్మోహనరావు, డాక్టరు శోభారాణి, డాక్టరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి

# విగ్రహప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, జూన్ 7 ప్రభాతవార్త : ఎస్.కోట పట్టణంలోని పుణ్యగిరి రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవింద మాంబ అమ్మవార్ల పరివార దేవతా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సతీమణి ఎస్.కోట వైస్ ఎంపీపీ సుధారాజులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ రఘురాజు దంపతులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వర రావు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, వార్డమెంబర్ సూరిబాబు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ 'భవిష్యత్తుకు గ్యారేంటీ' ప్రణాళిక



సాలూరు, జూన్ 7 ప్రభాతవార్త : టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి నివాసం వద్ద బుధవారం ఉదయం నియోజకవర్గం పార్టీ నాయుకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సంధర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన 'భవిష్యత్తుకు గ్యారేంటీ' కార్యక్రమం ఈనెల 10వ తేదీ నుండి ప్రారంభం చేయడంపై చర్చించి ప్రణాళిక తయారు చేసుకున్నామని తెలిపారు. సాలూరు, మక్కువ, పాచిపెంట అధ్యక్షులు నిమ్మాది తిరుపతి రావు, గుళ్ల వేణుగోపాల్ నాయుడు, ముఖి సూర్యనారాయణ మెంటాడ ప్రధాన కార్యదర్శి సిరిపురపు గురునాయుడు, జిల్లా సెక్రటరీ మత్స శ్యాంసుందర్, బూస తవుడు, పూసర్ల నర్సింగ రావు, ఎంపీటీసీలు రెడ్డి ఎర్రినాయుడు, పల్లెడ ఉమామహేశ్వరరావు, అప్పికొండ యుగంధర్, కొణిసి వేణుగోపాలరావు, మజ్జి చిరంజీవి, గుమ్మిడి సింహాచలం, అల్లు అప్పయమ్మ పాల్గొన్నారు.

# మూగజీవాల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ చూపాలి

## - సర్పంచ్ రామునాయుడు



వేపాడ, జూన్ 7 ప్రభాతవార్త : గొర్రెల, మేకల పెంపకందారులంతా జీవాల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపినప్పుడే అధిక ఆదాయం వస్తుందని చినగుడిపాల గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు సూచించారు. వేపాడ మండలం నీలకంఠరాజపురం రైతుభరోసా కేంద్రం పరిధిలోని చినగుడిపాల గ్రామంలో మండల పశు వైద్యాధికారి బి.సింహాచలం నాయుడు ఆదేశాల మేరకు స్థానిక గోపాలమిత్ర బి.సింహాద్రప్పుడు ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు సంబంధించి వారం రోజుల పాటు జరగనున్న నట్టల నివారణ కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవాల పెంపకం దారులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మందులను ఉచితంగా అందిస్తోందని వాటిని మీరంతా సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని స్పష్టం చేశారు. ఆర్ బి కే సిబ్బంది సూచనలు సలహాలు పాటించి సకాలంలో వైద్య సేవలు వినియోగించుకుని జీవాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా రైతుభరోసా కేంద్రానికి సంబంధం లేని వారి వద్ద నుంచి గొర్రెల పెంపకం దారులు మందులను కొనుగోలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న మందులను ఎవరూ కొనుగోలు చేయకూడదని, ఇటువంటి కార్యక్రమాలు చేసినట్లయితే జీవాలకు ఎటువంటి నష్టం వాటిల్లినా పశుసంవర్ధకశాఖకు సంబంధం ఉండదని స్థానిక గోపాలమిత్ర బి.సింహాద్రప్పుడు స్పష్టం చేశారు. పశుసంవర్ధక శాఖ ద్వారా చినగుడిపాల గ్రామానికి చెందిన రెండువేల గొర్రెలకు ఉచితంగా ఏలిక పాముల నివారణ మందులు పట్టడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పెంపకందారులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## - నాడు-నేడు, రహదారి పనులు పరిశీలన



పాచిపెంట, జూన్ 7 ప్రభాతవార్త: మండలంలో చేపడుతున్న నాడు-నేడు పనులు, రహదారి నిర్మాణం పనులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటల వరకు సంబం ధిత రెవిన్యూ అధికారులకు తెలియక పోవడం గమనార్హం. ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.నాడు-నేడు పనులపై గతంలో వచ్చిన ఆరోపణల దృష్ట్యా పాచిపెంట మండలంలో పనులు ఏ విధంగా చేపడుతున్నారనేది స్వయంగా ఆయన బడనాయకవలస గిరిజన గ్రామంలో స్కూలు మరమ్మత్తుల పనులు పరిశీలించారు. పనులపై అసంతృప్తి కనబరిచారు. సంబందిత ఇంజనీరింగ్ అధికారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన విద్యార్థులు సౌకర్యం దృష్ట్యా పాఠశాల వరండాను ఒక గదిగా తయారుచేసి పిల్లలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పాఠ శాలకు మంజూరైన 17 లక్షల రూపాయలలో ఇంతవరకు ఎంత ఖర్చు పెట్టారని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు మూడు లక్షల 50 వేల రూపాయలు బిల్లులు చెల్లింపులు జరిగాయని ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయనకు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి పిల్లలకు ఇబ్బంది లేకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయా లని కోరారు. అనంతరం ఆయన కుంతాము నుండి తుమ్మి గుడ్డి, మెట్ట గుడ్డి మీదుగా నిర్మిస్తున్న రహదారి పనులు ఆయన పరిశీలించారు. ఆ పనులకు సంబంధించిన ఎస్ఇను వివరాలు అడిగి తెలుసు కున్నారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వేటగాని వలస నుంచి సతాబి, తంగలాం మీదుగా నిర్మిస్తున్న అరుకు రహదారి నిర్మాణ పనులు, పరిశీలించారు. ఆయన వెంట పాచిపెంట మండలం తహశీల్దార్ ఎం రాజశేఖర్, ఐటీడి ఏఏఇ సత్యనారాయణ, ఎంఇఒ జోగారావు, పలువురు విద్యాశాఖ సిబ్బంది, రెవిన్యూ శాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన



రామభద్రపురం, జూన్ 7 ప్రభాతవార్త : మండలంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సుడిగాలి పర్యటన చేశారు. నాయుడు వలస, రామభద్రపురం, భూసాయివలస గ్రామాలలో బుధవారం నాడు-నేడు పనులు, విద్యాశాఖ పుస్తకాలు స్టాకు పాయింట్ స్థానిక పిహెచ్‌సి భూసర్వే వివిధ ముఖ్యమైన అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు సామాగ్రి పాఠశాలలు ప్రారంభానికి అన్నీ సరఫరా చేయాలని ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయంలో రైతులకు ఇబ్బంది లేకుండా భూసర్వే సక్రమంగా చేయాలని సిబ్బందికి సూచించారు. ఎక్కడ ఏలోపం జరిగినా సహించేది లేదని అధికారులకు హెచ్చరించారు. కలెక్టర్‌తో ఆర్డీఒ శైషశైలజ, ఇన్‌ఛార్జి ఎమ్మార్ రాజారావు, మండలస్థాయి అదికారులు పాల్గొన్నారు.

# అధికారులు సకాలంలో సమాచారం అందివ్వండి

## - కురుపాం మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ



కురుపాం, జూన్ 7 ప్రభాతవార్త : మండలంలో అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు సకాలంలో తెలియజేయాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. బుధవారం కురుపాం మండల సర్వే సమావేశం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన ఎంపీపీ మాట్లాడుతూ వ్యవసాయ శాఖపై చర్చికి వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ కార్యక్రమాలు చేపట్టేటప్పుడు సమావేశాలు నిర్వహించేటప్పుడు కనీసం ఎంపీపీకే సరైన సమయంలో తెలియజేయకపోతే మిగిలిన సర్పంచులకు ఎంపీటీసీలకు పరిస్థితి ఎలా ఉంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎంత అవసరమైన వ్యవసాయ శాఖ సరియైన సమావేశము అనుకూలమైన సమయంలో రైతులకు అందకపోతే వారి పరిస్థితి ఏమిటని ఆమె అన్నారు. వ్యవసాయ అధికారి పువ్వుల నాగేశ్వరరావు స్పందించి ఇకనుండి అలా జరగదని ముందుగానే ప్రజాప్రతినిధులకు సమాచారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండలంలో గల నీటి, విద్యుత్తు సమస్యలపై అధికంగా సభ్యులు ప్రశ్నించారు. గుజ్జు వాయి సర్పంచు బిడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు-నేడు పనులు అలాగే పాఠశాల మరమత్తు పనులకు సిమెంట్ కొరతగా ఉందని వెంటనే అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో రామప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. తహశీల్దార్ రమేష్, కుమార్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రాజేశ్వరి, సూపర్‌వైజర్ రమణమ్మ,మండల ఇంజనీర్ నాగేశ్వరరావు, మొండెంకల్ వైద్యాధికారిని ప్రజ్ఞ, పలువురు మండల వివిధ శాఖల ఇంజనీర్లు, వైస్ ఎంపీపీ అన్నాజీ రావు,ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీపీ



గుర్ల, జూన్ 7 ప్రభాతవార్త : మండలంలో పాలవలస గ్రమంలోగల అంగన్వాడీ కేంద్రాలను ఎంపిపి పొట్నూరు ప్రమీల బుధవారం అకస్మిక తనిఖీ నిర్వహిం చారు. కేంద్రాలలో బాలింతలకు, చిన్నారు లకు అందించే పౌష్ఠికాహారం ను పరిశీలిం చిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులకు, బాలింతలకు అందించే పౌష్ఠికాహారం మెనూ ప్రకారం అందజేయాలని సూచించారు. కేంద్రాలను ఎప్పటి కప్పుడు తనికీ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా బాలింతలు మూఢనమ్మకాలు వదిలి తమ ఆరోగ్యం కోసం దృష్టి సారించాలని సూచించారు. చిన్నారుల కోసం అందించే పౌష్ఠికాహారాన్ని నిరంతరం ప్రక్రియగా అందించి వారి ఆరోగ్యం కోసం దృష్టి పెట్టానని తల్లులను కోరారు.

# లక్ష్మీగణపతి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన




దత్తిరాజేరు, జూన్ 7 ప్రభాతవార్త : మండలంలోని ఇంగిలాపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ గణపతి స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య శంకుస్థాపన చేశారు. బుధవారం గ్రామంలో లక్ష్మీ గణపతి నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ఎమ్మెల్యే సహకారంతో మా గ్రామానికి 10 లక్షల రూపాయలను మంజూరు చేసారని వైస్ ఎంపీపీ. బమ్మిడి అప్పలనాయుడు, సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి తెలిపారు. శ్రీ పుల్లాభట్ల రామమూర్తి శర్మ సహాయ సహకారాలు అందిస్తారని గ్రామస్తులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. కాబట్టి భక్తులు అందరూ తీర్థ ప్రసాదులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్ నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు జేసియస్ కన్వీనర్ మహాదేవు ఫణీంద్ర, గ్రామ పెద్ద గర్భాపు శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రం ప్రారంభం



గరుగుబిల్లి, జూన్ 7 ప్రభాతవార్త : మండలంలోని జట్టు నూతన కార్యాలయం ప్రాంగణంలో బుధవారం సేంద్రియ ఎరువులైన ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, పంచగవ్య, వర్మి కంపోస్టు మొదలగునవి తయారు చేయ దానికి జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పరిస్థితులలో మానవుల ఆరోగ్యం అగమ్య గోచరంగా తయారైందని దీని కారణం మనం తినే ఆహార పదార్థాలు పూర్తిగా విషతుల్యం అవడమే కారణమని దీనిని నివారించాలంటే ప్రతి ఒక్క రైతు సోదరులు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం తమ యొక్క క్షేత్రాలలో చేస్తూ పండించే ఆహార ఉత్పత్తులను కుటుంబ అవసరాలకు వినియోగించుకొని మిగిలిన పరిమాణం దళారుల బెడద లేకుండా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు విక్రయించడం వలన అదనపు ధర లభిస్తుందన్నారు. సేంద్రియ ఎరువులైన ఘనజీవామృతం 120 టన్నులు ఒక కేజీ 13 రూపాయలు చొప్పున మరియు వర్మి కంపోస్టు 60 టన్నులు ఒక కేజీ 16 రూపాయల చొప్పున రైతు సోదరులకు అన్నపూర్ణేశ్వరి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఎఫ్‌పిఓ తయారు చేసి విక్రయించడానికి ఒప్పందం చేసుకుందని కావలసినవారు జట్టు ట్రస్ట్‌ను సంప్రదించ గలరని, తాజా ఆవు పచ్చిపేడ ఒక కేజీ ఒక రూపాయి చొప్పున నీరు కలవని ఆవు మూత్రం లీటరు ఐదు రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని రైతు సోదరులు తమ వద్ద ఉంటే కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జట్టు ట్రస్ట్ కోఆర్డినేటర్లు, సిబ్బంది, అన్న పూర్ణశ్వరి గిరిశక్తి ఎఫ్‌పిఓ సిబ్బంది పాల్గొన్నారు.


# రైతు సేవలపై అవగాహనా సదస్సు



బొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త : మండలంలో గరుడబిల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో బుధవారం మండల వ్యవసాయశాఖ అధికారి మల్లికార్జునరావు ఆద్వర్యంలో రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అందిస్తున్న సేవలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిదిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న కౌలు కార్డులు, పచ్చిరొట్ట, నవధాన్యాల సాగు, వ్యవసాయ యాంత్రీకరణ, సున్నా వడ్డీ పంట రుణాలు,మొదలగు పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులలో వరి పంటకు ముందుగా అదనపు ఆదాయం కోసం చిరుధాన్యల సాగు చేపట్టాలని సూచించారు. ఉద్యానాధికారి ఎ.రాజశేఖర్ మాట్లాడుతూ మామిడి తోటల్లో కొమ్మల కత్తిరింపు ఎరువుల యాజమాన్యం, పచ్చిరొట్ట ఎరువుల అవశ్యకత,ఖరీఫ్ సీజన్లో వరి గట్లపై తీగ జాతి కూరగాయలు పెంపకం వల్ల ఎకరానికి పదిహేనువేల రూపాయలు అదనపు ఆదాయం రైతులు పొందవచ్చునని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి, అర్హులైన రైతులుకు కవులు రైతు కార్డులు జిల్లా వ్యవసాయ అధికారి వారి చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బొద్దల చిన్నంనాయుడు,లెంక అప్పారావు, వ్యవసాయ విస్తరణధికారి సంతోష్, గ్రామ వ్యవసాయ సహాయకులు మామిడి అప్పలనాయుడు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 08 జూన్ 2023

# నేడే డిప్యూటీ మేయర్-1 ఎన్నిక



విజయనగరం కార్పొరేషన్, జూన్7 (ప్రభాత వార్త) : విజయనగరం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్-1 ఎన్నిక గురువారం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఎన్నికల అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ వ్యవహరిస్తారు. గురువారం ఉదయం 11 గంటలకు నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఎన్నిక నిర్వహించనున్నారు. ఇప్పటికే పాలకవర్గ సభ్యులకు, ఎక్స్ అఫిసియో సభ్యులకు నోటీసులను జారీ చేశారు. డిప్యూటీ మేయర్-1 పదవికి ఇసరపు రేవతీదేవి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు తెలిపారు.

# వైసీపీతోనే సంక్షేమ పాలన సాధ్యం

## - ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



నెల్లిమర్ల, జూన్ 7 (ప్రభాత వార్త) : సంక్షేమ పాలన వైసిపి తోనే సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మొయిద విజయరాంపురం, మొయిద నారాయణపట్నం గ్రామాల్లో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు ఆద్వర్యంలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొయిద విజయరాంపురంలో నిర్మితమై ఉన్న సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలకు ఎంపి బెల్లాన చంద్రశేఖర్,ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)లతో కలిసి ఎంఎల్ఎ బడ్డుకొండ ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్బంగా ఎంఎల్ఎ బడ్డుకొండ మాట్లాడుతూ సంక్షేమ పధకాల అమలులో ఎపి ముందంజలో ఉందని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ తరహా సంక్షేమ పధకాలను అమలు చేయలేదన్నారు. ప్రధానంగా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ గొప్పవన్నారు. వాలంటీర్ వ్యవస్థ కారణంగా సంక్షేమ పధకాలు నేరుగా లబ్దిదారుల ఇంటి వద్దనే అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, పార్టీ నాయకులు చిక్కాల సాంబశివరావు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,గ్రామ సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ పెనుమత్స సంతోష్‌రాజు, అట్టాడ కనకారావు,ఎంపీడీఓ జి.గిరిబాల, ఇన్‌చార్జ్ తహసీల్దార్ డి.శైలజ, గ్రామ పంచాయితీ కార్యదర్శి యడ్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

# వారాహి యాత్రను విజయవంతం చేయండి

## తుమ్మగుంట సూరినాయుడు పిలుపు



గరివిడి, జూన్ 7 ప్రభాతవార్త : ఈ నెల 14 నుంచి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిర్వహిస్తున్న వారాహి అధినేత పవన్‌కల్యాణ్ నిర్వహిస్తున్న వారాహి యాత్రను విజయంతం చేసేందుకు ప్రతీ జనసైనికుడు నడుం బిగించాలని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు పిలుపునిచ్చారు. జనసేన వారాహి వాహనం కదులుతుందంటే వైకాపా నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని ఆయన అన్నారు. పవన్‌కల్యాణ్ వారాహి యాత్రతో ప్రజల్లో చైతన్యం పొంగి పొర్లుతుందని ఆయన అన్నారు. ప్రజా చైతన్యమే జనసేన గెలుపునకి మార్గ మవుతుందని ఆయన పేర్కొన్నారు. జనసైనికులు, పవన్ అభిమానులు వారాహి యాత్రలో ఒక ఉద్యమంలా పాల్గొని, ఉప్పెనలా తరలి రావాలని సూరినాయుడు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు, నాయుడు, అడ్డాల రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మినీ మ్యానిఫెస్టోతో వైకాపాలో గుబులు



గంట్యాడ, జూన్7 (ప్రభాత వార్త) : తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోతో వైయస్సార్ పార్టీలో గుబులు మొదలైందని గజపతినగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడలో గల పార్టీ కార్యాలయంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా పాలనలో ఇసుక దందా భారీ స్థాయిలో కొనసాగి ఉందని, విద్యుత్ ఛార్జీలు పలుసార్లు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఎడాపెడ ఆర్టీసీ ఛార్జీలు నిత్యవసర ధరలు పెరిగిపోతున్నాయని భవిష్యత్తుకు గ్యారంటీ మొదటి విడత ఎన్నికల మేనిఫెస్టోలో తెలుగుదేశం పార్టీ ఏవిధంగా పాలిస్తుందో, ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందో తెలిసిపోయిందని, ప్రజలు ఇప్పుడు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ గెలిపించాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రంధి చిన్న రామునాయుడు, అల్లు విజయ్ కుమార్, బూడి గాంధీ, వేమలి చైతన్యబాబు, కృష్ణ, పెద్దిరెడ్డి సత్యనారాయణ, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భం దాల్చిన నుండే పర్యవేక్షణ ఉండాలి

## స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్ట్



విజయనగరం కార్పొరేషన్, జూన్ 7 ప్రభాతవార్త : గర్భం దాల్చిన నుండే పర్యవేక్షణ ఉండాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతకుమారి ఏఎన్ఎం ఆశ అంగన్వాడీ కార్యకర్తలకు ఆదేశించారు. విజయనగరం పట్టణంలో ఉన్న 30వ సచివాలయంలో బుధవారం జరిగిన ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ గర్భం దాల్చిన నుంచి ప్రసవం జరిగే వరకూ నిత్యం వారిని పర్యవేక్షించాలని మందులు సక్రమంగా వినియోగించేటట్లు వైద్య సిబ్బంది చూడాలని అదేవిధంగా అంగన్వాడీ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సక్రంగా అందించి ఐసిడిఎస్ వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి తల్లీబిడ్డలు సురక్షితంగా ఉండేలా చూసే బాధ్యతను ఆశ, ఎ.ఎన్.ఎం., అంగన్వాడీ కార్యకర్తలు చూసుకోవాలన్నారు. హైరిస్క్ ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా సిపి గుడి ఒకటి మరియు రెండవ అంగన్వాడీ కేంద్రాలను ఆమె సందర్శించారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ భాగంలో కొత్త గర్భిణీ నమోదు కార్యక్రమంలో పాల్గొని తల్లులతో మాట్లాడారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న ఆహారం నాణ్యమైందిగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ఎప్పటికప్పుడు సఖి గ్రూపులకు సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ కిట్లు వినియోగించుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనురాధ పాల్గొన్నారు.

# భవిష్యత్ గ్యారంటీపై ఇంటింటి ప్రచారం చేయాలి

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు



**విజయనగరం కార్పొరేషన్, జూన్7 (ప్రభాత వార్త) :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయనగరం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం బుధవారం ఉదయం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో జరిగింది. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు పాల్గొన్న ఈ సమావేశంలో భవిష్యత్ గ్యారంటీపై చర్చించారు. ముందుగా ఇటీవల ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన వాగ్దానాలను ప్రజలలోకి ఏవిధంగా తీసుకువెళ్లాలి, వీటి వలన ప్రజలకు వచ్చే ప్రయోజనాలు, ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ, అప్పుల పాలనను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో పార్టీ ప్రతినిధులు ఐవిపి రాజు, ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్, ఆల్తి బంగారు బాబు, కర్రోతు నరసింగరావు, కంది మురళీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిపథ్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**పార్వతీపురం, జూన్ 7 ప్రభాతవార్త :**
అగ్నిపథ్ పథకంలో ఉద్యోగ నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి బి.రామ్‌గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ (ఆర్మీ), అగ్ని వీర్ వాయు(ఎయిర్ ఫోర్సు), అగ్నివీర్ (నేవీ)లో నియామకమునకు అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకుని, ఆసక్తి గల యువతకు విజయనగరం రాజీవ్ స్పోర్ట్స్ స్టేడియంలో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కల్పిస్తామని తెలిపారు. అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ (ఆర్మీ) రిక్రూట్మెంట్ ర్యాలీని జులై 20 నుండి ఆగస్టు 2 వరకు విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఎస్.సి. ఎస్.టి., వెనుకబడిన కులాలు, ఇతర వర్గాలకు చెందిన యువతీ, యువకులు అగ్నిపథ్, అగ్ని వీర్ (ఆర్మీ), అగ్ని వీర్ వాయు (ఎయిర్ ఫోర్సు), అగ్ని వీర్ నేవీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 9వ తేదీలోగా సెట్విజ్ కార్యాలయమునకు సంబంధిత ధృవ పత్రాలతో సంప్రదించాలన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహప్రతిష్ట

# కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, జూన్ 7 ప్రభాతవార్త :**
ఎస్.కోటలోని పుణ్యగిరి రోడ్డులో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ అమ్మ వార్ల విగ్రహప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో బుధవారం ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈమేరకు కోళ్ల దంపతులకు ఆలయ వేద పండితులు స్వాగతం పలికి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కోళ్ల దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు 10వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీ.ఎస్. నాయుడు, ఎస్.కోట జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ కిరణ్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనువాసరావు, పలువురు వార్డు మెంబర్లు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సిడిపిఓ



**బొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త :**
మండలంలో బొండపల్లి, గెద్దపేట, గొల్లుపాలెం గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాలను గంట్యాడ ప్రాజెక్ట్ సిడిపివో ఉమాభారతి పరిశీలించారు. బుదవారం ఆమె అంగన్వాడి కేంద్రాలలో జరుగుతున్న సేవలపై అరా తీసారు. అంగన్వాడి సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి అంగన్వాడి కార్యకర్తలకు పలు సూచనలు చేసారు. అలాగే నాడు-నేడు పథకంలో భాగంగా నిర్మాణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. ఈమె వెంట పర్యవేక్షకురాలు జి.ప్రమీల దేవి సాకేంతిక సహాయకురాలు భారతి ఉన్నారు.

# చురుగ్గా సాగుతున్న పారిశుద్ధ్య పనులు



**వేపాడ, జూన్ 7 ప్రభాతవార్త:**
నీలకంఠ రాజపురం గ్రామ పంచాయతీ శివారు భర్తవానిపాలెం గ్రామంలో బుధవారం ప్రారంభించిన పారిశుద్ధ్య పనులు చురుగ్గా సాగుతున్నాయి. సర్పంచ్ గొటివాడ దేవి ఆధ్వర్యంలో వీధుల్లో పేరుకుపోయిన మురుగు నీటిని, చెత్తను, మట్టిని, తొలగించి కాలువలను శుభ్రం చేస్తున్నారు అలాగే జనావాసాల మధ్య లోనూ, రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయడంతో స్థానికులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీ వారు పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో తమ గ్రామంలో పరిసరాలన్నీ శుభ్రమయ్యాయి, తద్వారా దోమల బారినుండి విముక్తి కలిగిందని స్థానికులు హర్షాన్ని వ్యక్తం చేశారు.

# డిస్పెన్సరీ ప్రాంగణంలో మొక్కలు నాటిన డైరెక్టర్ గోపి



**గరివిడి, జూన్ 7 ప్రభాతవార్త :**
స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీ ప్రాంగణంలో మొక్కలు నాటి సంరక్షణకుగాను ట్రీగార్డ్‌లను ఎస్.ఎం.ఎస్ పరిశ్రమ డైరెక్టర్ వాకాడ గోపి ఏర్పాటు చేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద మొక్కలు పెంపకానికి గోపి శ్రీకారం చుట్టారు. మొక్కలు నాటి పచ్చదనానికి ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈఎస్ఐ డిస్పన్సరీ ప్రాంగంల మొక్కలు పెంపకంతో ఆ ప్రాంతం పచ్చదనంతో పరిఢవిల్లేందుకు అవకాశం ఏర్పడనుంది. రోగులు పచ్చదం మధ్య వైద్యం పొంది శ్వాస పీల్చుకునే అవకాశం కలగనుంది. సిఎస్ఆర్ కార్యక్రమం కింద మొక్కలు నాటడం పట్ల ఎస్ఎంఎస్ డైరెక్టర్‌కు డిస్పెన్సరీ సిబ్బంది అభినందించారు. కాగా కార్యక్రమంలో ఈఎస్ఐ వైద్యులు మురళీకృష్ణ, ఎస్ఎంఎస్ ప్రతినిధులు ఉప్పు శ్రీనివాసరావు, పక్కి శ్రీనివాసరావు, ఎస్.ఎంఎస్ కార్మికులు రాము, లండ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీల్లో ఖాళీలను బ్లాక్ చేయొద్దు



**విజయనగరం, జూన్ 7 (ప్రభాత వార్త) :**
ఉపాధ్యాయ బదిలీల్లో ఖాళీలను బ్లాక్ చేయొద్దని బుధవారం డిఇఒ కార్యాలయం వద్ద యూటీఎఫ్ జిల్లా శాఖ పక్షాన ధర్నా నిర్వహించారు. 1225 మంది ఎస్.జి.టి. ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీలు అవుతున్న సందర్భంలో కేవలం 1263 మాత్రమే ఖాళీలు చూపించి వందలాది పోస్టులు బ్లాక్ చేసిన కారణంగా ఉపాధ్యాయులు అందరూ సుదూర ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది కాబట్టి కనీసం 20 శాతం అదనంగా ఖాళీలు చూపించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతూ డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిఇఓ, డిఆర్ఒలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జెవిఆర్‌కె పట్నాయక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్స్ కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు వి.వాసుదేవరావు, కె.ప్రసాదరావు, జి.రాజారావు, ఎం.ఆనంద్, శోభన్ బాబు, వాసుదేవరావు, చంద్రరావు, రామకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొండ ఆక్రమణకు గురి



**దత్తిరాజేరు, జూన్ 7 ప్రభాతవార్త :**
మండల పరిధిలో గల మర్రివలస రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్1 లో కొండపై ఆక్రమణకు గురైనట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి గిరిజన విశ్వవిద్యాలయం స్థలం పక్కన ఉన్న కొండపై. గుర్తుతెలియ వ్యక్తులు ఆక్రమణకు పాల్పడుతున్నారు కొండనుఆనుకోని గోతులు తవ్వి పెద్ద ఎత్తున గట్టు వేశారు విషయం తెలుసుకున్న తహశీల్దార్ రమేష్ ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు కొండ అక్రమలను పరిశీలించారు. పూర్తిస్థాయిలో పరిశీలించి అక్రమ దారులపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు. ఆయన వెంట సర్వేరు సత్యం పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోనికి వస్తేనే

# ప్రజల జీవితాలకు గ్యారంటీ

## - పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ బంగార్రాజు



**నెల్లిమర్ల, జూన్ 7 ప్రభాతవార్త :**
తెలుగుదేశం అధికారంలోనికి వస్తేనే రాష్ట్ర ప్రజల జీవితాలకు గ్యారంటీ లభిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్లలో బుధవారం పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ అద్యక్షతన జరిగిన సమావేశంలో బంగార్రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రజల జీవితాలకు గ్యారంటీ ఇచ్చేలా మ్యానిఫెస్టో తయారుచేశారని అన్నారు. మ్యానిఫెస్టోలో చంద్రబాబు రూపొందించిన పథకాలు ప్రజలకు భరోసానిస్తున్నాయని అన్నారు. ప్రధానంగా రైతులకు రైతు భరోసాతో పాటు మహిళలకు ప్రత్యేక పథకాలు రూపొందించారని అన్నారు. మహిళాశక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం, నెలకు 1500 రూపాయిలు, నిరుద్యోగ యువకులకు నెలకు 3వేల రూపాయిల భృతి అద్భుతమైన పథకాలు అని అన్నారు.ఈ మ్యానిపెస్టో అంశాల గురించి ప్రజల్లో ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బంగార్రాజు అన్నారు. ఈ నెల 10 నుంచి టిడిపి ఆధ్వర్యంలో గ్రామ పర్యటన కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పూసపాటిరేగ మాజీ జెడ్‌పిటిసి ఆకిరి ప్రసాదరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మండల కమిటిల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, పల్లె భాస్కరరావు, మహంతి శంకరరావు,పతివాడ అప్పలనాయుడు, పార్టీ యువజన నాయకులు అట్టాడ శ్రీధర్ (బుజ్జి),తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు,నగరపంచాయతీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి,ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,పసుపులేటి గోపి, తెలుగుయువత నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి,బొంతు వెంకటరమణ,తాడ్డి సత్యనారాయణ,మహిళా విభాగం జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు చిల్లా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : పుష్పశ్రీవాణి



**గరుగుబిల్లి, జూన్ 7 ప్రభాతవార్త :**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అదేవిధంగా రైతులకు పూర్తిస్థాయిలో సేవలందించేందుకుగాను ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు రాయితీపై అందజేస్తున్న వరి విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన వరి విత్తనాలను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అలజంగి నిర్మలాజ్యోతి,మండల వ్యవసాయ శాఖ అధికారిని రేగిడి విజయ భారతి, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పథకాలను సకాలంలో వినియోగించుకోవాలి



**లక్కవరపుకోట, జూన్ 7 (ప్రభాత వార్త) :**
వ్యవసాయశాఖ అందిస్తున్న వివిధ రకాల పథకాలు, సబ్సిడీ వంటి కార్యక్రమాలను రైతులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని ఎల్.కోట మండల వ్యవసాయాధికారిని స్వాతి కుమారి సూచించారు. బుధవారం మండలంలో ఆర్.జి.పేట, జమ్మదేవిపేట, రంగరాయపురం గ్రామాలలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం కౌలు చేస్తున్న రైతులందరూ గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా సీసీఆర్‌సి క్రాప్ కల్టివేటెడ్ రైట్ కార్డ్ తీసుకోవాలని, కౌలు రైతులకు వ్యవసాయశాఖ నుంచి అందిస్తున్న విత్తనాలు, ఎరువులు, రైతులకు సాయంగా అందిస్తున్న రైతు భరోసా, బ్యాంకుల నుంచి రుణాలు, పంట నష్టపరిహారం వంటి అన్ని సబ్సిడీలు పొందవచ్చనన్నారు. ఖరీఫ్ సీజన్‌కి కావల్సిన పచ్చిరొట్ట విత్తనాలు, వరివిత్తనాలు రైతులు ఆధార్‌కార్డు తీసుకొని వెళ్లి స్థానిక రైతు భరోసా కేంద్రంల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం అందరూ రైతులు వ్యవసాయ శాఖ అందిస్తున్న అన్ని రకాల పథకాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబల సంస్థ కోఆర్డినేటర్ ఈశ్వరరావు పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన జాతీయ రహదారి విస్తరణ పనులు

## - పనుల్లో తీవ్ర జాప్యం - సర్వత్రా విమర్శలు



**గజపతినగరం, జూన్ 7 ప్రభాతవార్త :**
గజపతినగరం 26వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు నిలిచి పోయాయి. దీంతో పనుల్లో మరింత జాప్యం జరుగుతుంది. నత్త కన్నా నెమ్మది అన్న చందంగా గుత్తేదారు పనులు తీరు ఉంది. గుత్తేదారు తన ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నాడన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ పనులు చేస్తున్న సమయంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడాన్ని తప్పుపడతున్నారు. గతవారం రోజులుగా గుత్తేదారు పనులు నిలిపివేయడంతో, ఎక్కడ పనులు అక్కడే అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో ఈ రహదారి నిర్మాణం నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గజపతి నగరం, పురిటిపెంట ప్రజలతోపాటు వివిధ పనుల నిమిత్తం గజపతినగరం వచ్చే ప్రజలు, వాహన చోధకులకు మరికొన్నాళ్లు ఇక్కట్లుకు గురికాక తప్పదు. నిత్యం ట్రాఫిక్ నకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో, పోలీసులకు ఈ సమస్య తలనొప్పిగా మారుతుంది. గత ఏడాది నవంబర్లో చేపట్టిన ఈ విస్తరణ పనులు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తి కావాల్సి ఉన్నా, ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ విషయమై డిఈ నరసింహమూర్తిని ప్రశ్నించగా గుత్తేదారుకు రావలసిన బిల్లులు చెల్లింపులలో ఆలస్యం కావడం వల్ల సదరు గుత్తేదారు పనులు నిలిపివేసినట్లు తెలిపారు. ఈ సమస్యకు కొద్ది రోజుల్లో పరిష్కారం లభిస్తుందని, పనులు వెంటనే పునఃప్రారంభం అవుతా యన్నారు. తమ పర్యవేక్షణలో విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు.



# విత్తనాలు పంపిణీ

**వీరఘట్టం, జూన్ 7 ప్రభాతవార్త :**
మండలం కిమ్మి గ్రామంలోనే రైతు భరోసాకేంద్రంలో బుధవారం గ్రామ వ్యవసాయ సహాయకులు పి.చిన్నారావు ఆధ్వర్యంలో విత్తనాలు పంపిణీ చేశారు. 1064 రకం 30 కిలోలు రూ.850లు చొప్పున రైతులకు విత్తనాలు సరఫరా చేశారు. కిమ్మి సచివాలయం పరిధిలోనే గడగమ్మకొట్టు గుమ్మడ గ్రామాల ఉన్నాయని అందుబాటులో ఉన్న రైతులు విత్తనాలు తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈయనతో పాటు గ్రామ వాలంటీర్ ప్రసాద్ ఉన్నారు.

# మున్సిపాలిటీల్లో ప్రీ ఆడిట్ విధానం అమలు



**విజయనగరం కార్పొరేషన్, జూన్7 (ప్రభాత వార్త) :**
రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో గతంలో ఉన్న పోస్టు ఆడిట్‌తో పాటు ప్రస్తుతం ప్రీ ఆడిట్ విధానాన్ని ప్రవేశ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్ ఆర్.హరిప్రకాష్ తెలిపారు. నగరంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సమేవేశ మందిరంలో బొబ్బిలి, రాజాం, నెల్లిమర్ల, పార్వతీపురం, సాలూరు, పాలకొండ మున్సిపల్ కమిషనర్లకు సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీ ఆడిట్ విధానాన్ని ఆడిట్ ఉద్యోగులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి మున్సిపాలిటీల్లో పారదర్శకత పెంచాలన్నారు. ముఖ్యంగా ప్రీ ఆడిట్ విధానం వలన దుబారా ఖర్చులను ఘననీయంగా తగ్గించవచ్చునని చెప్పారు. ప్రీ ఆడిట్ వలన బిల్లులు పాస్ చేసే సందర్భంలో సమయాభారం లేకుండా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ విధానం ఇప్పటికే దేవాదాయ శాఖలో అమలు చేస్తున్నామని, గత ఏడాది సుమారు 230 కోట్ల రూపాయలు విలువ చేసే బిల్లులను ప్రీ ఆడిట్ చేసామని తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత విద్యాశాఖ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీల్లో కూడా ప్రీ ఆడిట్ విధానం అమలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో రీజనల్ డైరెక్టర్‌తో పాటు విజయనగరం జిల్లా ఆడిట్ అధికారి డి.అరుణకుమారి, మన్యం జిల్లా ఆడిట్ అధికారి జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో భూసర్వేను పూర్తి చేయాలి

## - పార్వతీపురం మన్యం జిల్లా జెసి గోవిందరావు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 7 ప్రభాతవార్త :**
మండలంలోని చేపడుతున్న భూసర్వేను సకాలంలో పూర్తి చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు రెవెన్యూ అధికారులను సూచించారు. బుధవారం ఆయన మండలంలోని ఎగువతాడికొండ గ్రామంలో జరుగుతున్న భూరీసర్వేను స్వయంగా ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా మండలంలో భూ రీ సర్వే ఎంతవరకు జరిగిందని ఇంకా ఎంత జరగాల్సి ఉందని తహాశీల్దార్ రాములమ్మను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కామర్ ఎంపీడీవో సాల్మన్‌రాజ్ రెవిన్యూ సిబ్బంది జెసి వెంట ఉన్నారు.

# ఉమారామలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు



**గుర్ల, జూన్ 7 (ప్రభాత వార్త) :**
మండలంలో తాతావారి కిత్తలి గ్రామంలో ఉన్న ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉమా రామలింగేశ్వర నాగబంధం మూర్తులకు, షిరిడి సాయి బాబా చతుర్థ వార్షికోత్సవం సంద ర్భంగా లక్ష్మీ గణపతి దత్తాత్రేయ సాయి బాబా విశేష నది జలవాస పంచామృత ఫలరసములతో వేద పండితులతో వేద మంత్రోచ్చారణ నడుమ బుదవారం ఘనంగా అభిషేకం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త గోగుల పాండురంగ కస్తూరి దంపతుల వారి కుటుంబ సభ్యులు జరిపించారు. అలాగే ఉమా రామలింగేశ్వర స్వామికి ఆలయంలో కళ్యాణం జరిపించారు. అనంతరం పాల్గొన్న రెండువేల మంది భక్తులకు ప్రసాద వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వివిఎస్ ఎస్ఎన్ గుప్త. మజీ ఎంపిపి వరదా ఈశ్వరరావు, గుర్ల మండల పరిషత్ ఉపాధ్యక్షులు తోట తిరుపతిరావు, గ్రామ సర్పంచ్ బెల్లాన రామునాయుడు, మంగమ్మ దంపతులు, పెనుబర్తి ఫకీరు కిత్తలి, బూర్లెపేట, తాతా వారికిత్తలి తదితర గ్రామాల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీడీవీకేల పనితీరు మెరుగుపడాలి




## -పీఓ కల్పనకుమారి

**సీతంపేట, జూన్ 7 ప్రభాతవార్త :**
వీడీవీకేలు నిరంతరం పనిచేస్తూ వాటి పనితీరు మెరుగుపర్చుకోవాలని ఐటిడిఎ పీఓ కల్పనకుమారి అన్నారు. బుధవారం సీతంపేట మండలంలోని దిబ్బగూడ, కీసరజోడు వీడీవీకేలను పీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ వీడీవీకేల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. వీడీవీకేల ద్వారా ఉత్పత్తయ్యే వస్తువులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. వీడీవీకేల ద్వారా ఎక్కువ మోతాదులో ఉత్పత్తి జరగాలని అన్నారు. ఈ సందర్భంగా వీడీవీకే సిబ్బందితో నేల మీదే కూర్చుని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వీడీవీకే సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి కావాలని ప్రజల ఆకాంక్ష

## - ఎమ్మెల్యే కడుబండి




**కొత్తవలస, జూన్7 (ప్రభాత వార్త) :**
మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటు న్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం కొత్తవలస ఆయన నివాసంలో విలేఖరితో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో ముఖ్యంగా మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందనీ, మహిళలంతా ఏక కంఠంతో మళ్లీ మళ్లీ జగన్ గెలిపించి తీరుతామని నియోజకవర్గంలో గడప గడపకు కార్యక్రమంలో తను పాల్గొనేటప్పుడు మహిళలు చెప్పడం జరిగిందన్నారు. తను గడప గడపకు మొదలు పెట్టి నేటికీ 203 రోజులు పూర్తి అయిందని, సుమారు 53 వేల పైచిలుకు గడప గడపకు వెళ్ళి, అమ్మలు, అక్కా చెల్లెమ్మలతో కలిసి తాను నేరుగా మాట్లాడడం జరిగిందన్నారు. ఆనాడు పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు తెలుసుకొని, వారికి నేరుగా పథకాలు అందాలనే ఉద్దేశంతో గ్రామ వాలంటీర్లను పెట్టడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు పనులు మానుకొని మండలాల చుట్టూ తిరగకుండా, గ్రామ సచివాలయ వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందన్నారు. అవ్వా-తాతలకు వారి బిడ్డలు సరిగాచూడక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి వాలంటీర్ల ద్వారా నెల మొదటి రోజు ఉదయం 6 గంటలకే పించను అందజేయడం జరుగుతుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లంచాలకు తావు లేకుండా పోయిందన్నారు.

# సివిల్ సప్లయ్ నూతన డీటీగా సాయి కామేశ్వరరావు



**రేగిడి, జూన్ 7 ప్రభాతవార్త**
సివిల్‌సప్లయ్ డీటీగా ఎ.సాయికామేశ్వరరావు నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ రాజాం తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టి రేగిడి మండలం సివిల్ సప్లయ్ డీటీగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తాను విధులు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.

# విద్యార్థులు మహనీయులు గురించి తెలుసుకోవాలి



**రామభద్రపురం, జూన్ 7 ప్రభాతవార్త :**
శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. ఈ కార్యక్రమానికి అధితిగా వచ్చిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రిటైర్డ్ క్లర్క్ ఎం.చిన్నమ్మ తల్లి మాట్లాడుతూ విద్యార్థులకు మహాత్మా గాంధీ, జవహరలాల్ నెహ్రూ, స్వామి వివేకానందవంటి మహనీయుల హితోక్తులు కొన్నిటి గురించి చెప్పారు. వాటిని క్రమం తప్పకుండ ప్రతీ ఒక్కరూ పాటించాలని, ప్రతీ విద్యార్థి తల్లి దండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలన్నారు. అనంతరం లైబ్రేరియన్ విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం 35రోజులు ప్రతీ రోజు గ్రంథాలయానికి వచ్చి ఆటపాటలతో కూడిన పుస్తక పఠనం చేయడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించు కోవచ్చునని, తద్వారా గొప్ప విజ్ఞాన వంతులు కావచ్చునని వివరించారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర 2023 పోటీల ఫైనల్స్

## న్యూహోమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నాగమల్లేశ్వరి



విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

న్యూ హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంచ నాగమల్లేశ్వరి నేతృత్వంలో జరిగిన మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర 2023 పోటీల ఫైనల్స్ అతిరధ మహారధులు నడుమ ఉత్సాహభరితంగా అద్యంతం అందరిని అలరించాయి. ఫైనల్స్‌లో నిలిచిన 10మంది మహిళలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వారి వారి ప్రతిభను కనబరిచారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఆకట్టుకున్నాయి. చేనేత కళాకారల సహాయార్థం చేపట్టిన ఈ పోటీల్లో మిస్సెస్ ఉత్తరాంధ్ర టైటిల్‌ను వెంపటి సరళ, మిస్ ఉత్తరాంధ్ర టైటిల్‌ను శ్రేయ వనమాలి కైవసం చేసుకున్నారు. అలాగే మిస్సెస్ ఉత్తరాంధ్ర రన్నర్‌గా కోశెట్టి రాజ్యలక్ష్మి మిస్ ఉత్తరాంధ్ర రన్నర్‌గా నిహారిక నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ తోట నగేష్ మాట్లాడుతూ నాగమల్లేశ్వరి నిరంతరం సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు మహిళలను చైతన్యపరిచే విధంగా ఇటువంటి పోటీలు నిర్వహించడం ఆనందనీయమన్నారు. నాగమల్లేశ్వరి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్రపోటీలు విజయవంతమయ్యాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ ఎగ్టిక్యూటివ్ మెంబర్ రాజబాబు, బిజెపి సీనియర్ నాయకులు అప్పారావు, ఎస్ కె ఇన్చార్జి అంబల్ల సురేష్, వి డెంటల్ చైర్మన్ రమేష్, డా.నాగసుధాలక్ష్మి, న్యూహోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని ఆహ్వానించిన ఏయు అధికారులు



విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ సంయుక్తంగా జూలై 1, 2వ తేదీలలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు డిజైన్ థింకింగ్‌కు ముఖ్యఅతిధిగా రావాలని కేంద్ర సామాజిక న్యాయ సాధికాతర మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నారాయణ స్వామిని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఆహ్వానించారు. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సూచనలతో న్యూఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రిని కలిసి ఏయూలో సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరై సదస్సును ప్రారంభించాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంగా అంబేద్కర్ చైర్ నుంచి నిర్వహించిన వివిధ కార్యక్రమాలను అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం జేమ్స్ స్టీఫెన్ కేంద్రమంత్రికి వివరించారు. మంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలుపుతూ సదస్సుకు సంబంధించిన పూర్తి వివరాలు తమకు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఏయూ రిజిస్ట్రార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ షేక్ సలేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితపై దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

## ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు నిరసన

ఆరిలోవ, జూన్ 7, ప్రభాతవార్త



రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో స్థానిక 12వ వార్డు పెదగదిలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో దళిత మహిళా అనుమాయమ్మను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అదేవిధంగా కొండేపి నియోజకవర్గం దళిత ఎమ్మెల్యే డోలా బాల వీరాంగానేయులు పై జరిగిన దాడిని ఖండించారు. రాష్ట్రంలో దళితలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, విశాఖ జిల్లాలో డాక్టర్ సుధాకర్‌బాబు, డ్రైవర్ సుబ్రహ్మణ్యంపై ఇంకా అనేకమంది దళితులను వైసీపీ నాయకులు హత్యలు చేసిన వారిపై ఎటువంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్లమెంట కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, మజ్జి రమణి, తురకపూడి బాలస్వామి, గాడి సత్యం, మగడ రాజారావు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# 10వ సినీ సంగీత విభావరి

జగదాంబ, జూన్ 7, ప్రభాతవార్త

నటరత్న కల్చరల్ అసోసియేషన్ సాంస్కృతిక సినీ సంగీత సేవా సంస్థ విశాఖపట్నం 'స్వరమాలిక, స్వరరాగ తరంగణి సినీ సంగీత సంస్థల కలయికలో సినీ సంగీత విభావరినిఈనెల 10వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించనున న్నట్టు సంస్థ వ్యవస్థాపకులు,గాయకుడు భయ్యా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, సంగీత ప్రియులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పేదలకు సిఎండిసి కుట్టుమిషన్ల పంపిణీ

## ముఖ్యఅతిధి డా.జాన్‌వెస్లీ



జగదాంబ, జూన్ 7, ప్రభాతవార్త

నగరంలోని సీతమ్మ ధారలోని కవలెంట్ క్రైస్ట్ చర్చిలో క్రిస్టియన్ మైనార్టీ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల సర్వసభ్య సమావేశం సిఎండిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గుణశామ్యూల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు సిఎండిసి ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ జాన్‌వెస్లీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ సిఎండిసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు కుట్టుమిషన్లు పంపిణి చేయడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం తదితర ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని సిఎండిసి సేవలను కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవ సమాజానికి ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఆయా జిల్లాల నుండి వచ్చిన పాస్టర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి పాస్టరకు అందించిన గౌరవ వేతనం గురించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సిఎండిసి ఫౌండర్ బిషప్ పండుప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ సంస్థ ప్రారంభించిన నాటినుంచి చేసిన కార్యక్రమాలను వివరించి ఈ సిఎండిసిని ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సభ్యులందరికి ఐడెంటిపికేషన్ కార్డ్స్, లైఫ్ ఇన్స్యూరెన్స్ ధృవపత్రాలు, బ్యాగులు పంపిణీ చేశారు. అధ్యక్షుడు డేవిడ్‌పాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుణ సామ్యూల్, జనరల్ సెక్రటరీ జీవనమూర్తి, ఉత్తరాంధ్ర జిల్లాల చైర్మన్ జయకుమార్, ఆయా జిల్లాల చైర్మన్‌లు, రెవరెండ్‌లు స్టీఫెన్, నవీన్కఉమార్; ఉదయ్‌కుమార్, రవితేజ, ఎంఎ పాల్, షద్రక్ వివిధ జిల్లాల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీలు, సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినం సంబరాలకు యోగ స్టోర్ ఆరంభం



విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినం సంబంరాలు 9వ ఎడిషన్ 21 జూన్ 23న జరగనున్నాయి. అమేజాన్ యోగా స్టోర్ట వేలాదిమంది సెల్లర్స్‌ను మరియు 10కి వివిధ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతుంది భారతదేశపు సెల్లర్స్ ఎస్ఎంఈలు తయారీదారులు నుంచి యోగా మ్యాట్స్ యోగా బ్లాక్స్ యాక్ససరీస్ వంటి ఉత్పత్తి శ్రేణులతో తమారోగ్యం శారీరక ధారుఢ్యం ప్రయాణానికి ఆరంభించడానికి ఇండియాలో కస్టమర్స్‌ను స్టోర్ మద్దతు చేస్తుంది. సోనావల్ ఆయూష్, రేవులు, షిప్పింగ్ జల మార్గాలు శాఖా మంత్రి భారత ప్రభుత్వంచే అధికారికంగా ఆఫ్ లైన్‌లో ఆరంభించబడిన ఈ స్టోర్ కస్టమర్స్ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అనుసరించడానికి ఒక అవకాశం ఇవ్వడమే కాకుండా ఆరోగ్యం శారీరక ధారుఢ్యం శ్రేణిలో వృద్ధి చెందుతున్న భారతదేశపు బ్రాండ్స్ తయారీదారుల వృద్ధిని ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగిఉంది. ఆయన అమేజాన్ ఇండియా వారికి అభినందనలు తెలిపారు. ఇండియా ఈ కామర్స్ ఔత్సాహికత ప్రపంచానిన పరివర్తనం చేయడానికి తీర్చిదిద్దే దిశగా అమేజాన్ ఇండియా నుంచి ఇది మరొక గణనీయమైన తోడ్పాటు మనీష్ తివారి వైస్ ప్రెసిడెంట్ కంట్రీ మేనేజర్, కంజ్యూమర్ బిజినెస్ అమేజాన్ ఇండియా ఇలా అనానరు. అమేజాన్ ఇండియా ఏరియల్ యోగా ఉత్పత్తులు పిల్లలు కోసం యోగా మ్యాట్స్ ట్రావెల్ యోగా మ్యాట్స్ ఇంకా ఎన్నో ఉపశ్రేణులలో కూడా అమేజాన్ ఇండియా తమ ఆఫరింగ్స్‌ను విస్తరిస్తోంది.

# ఆర్థికాభివృద్ధిలో క్రెడాయ్ కీలక పాత్ర



విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

జీడీపీలో రియల్‌ఎస్టేట్ రంగం వాటా 7 శాతంగా ఉందని అది 10 శాతానికి పెరిగే అవకాశం ఉందని ఆదాయపు పన్ను శాఖ విజయవాడ కమిషనర్ సాకా నరేష్ అన్నారు. విశాఖపట్నం దేశంలో 9వ ధనిక నగరంగా ఉందని ఇది చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం సామాన్యులకు ఇల్లు ఉండాలనే కలను సాకారం చేయడంలో సహాయపడుతుందన్నారు. విశాఖలో క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ నిర్వహించిన టిడిఎస్‌పై నాలెడ్జ్ సెషన్‌కు ముఖ్యఅతిధిగా హాజరైన నరేష్ మాట్లాడుతూ రియల్‌ఎస్టేట్ రంగం నుంచి టిడిఎస్ సహకారం పెరిగిందన్నారు. క్రెడాయ్ విశాఖ చాప్టర్ ప్రెసిడెంట్ వి.ధర్మేందర్ మాట్లాడుతూ సాధారణంగా ప్రజలు పన్ను చెల్లింపులపై ఇబ్బందులు పడుతుంటారని బిల్డర్లు బలంగా ఉండటం వల్ల వైజాగ్ చాప్టర్ సభ్యులు టీడీఎస నిబంధనలను తెలుసుకోవడానికి వాటిని పాటించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు ఏలూరు ఐటీఓ ఇంతియాజ్ టీడీఎస్‌పై ప్రజెంటేషన్ ఇచ్చి సబ్జెక్ట్‌కు సంబంధించిన వివిధ అంశాలను వివరించారు. ఇందులో నాలుగు దశలు చాలా ముఖ్యమైనవరి అని మినహాయింపు ప్రభుత్వానికి చెల్లింపు రిటర్న్‌ల దాఖలు, చెల్లింపుదారుకు ఫారం 16 జారీ చేయడమని తెలిపారు. డిపార్ట్‌మెంట్ సీనియర్ అధికారులు శంకర్‌పాండి, జాయింట్ కమిషనర్ వై.విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ వి నాగ సూర్యారావు ఔటీఓలు ఎన్ రేణుకా దేవి, టీవీఆర్ రెడ్డి పాల్గొన్నారు. సెషన్లో క్రెడాయ్ గౌరవ కార్యదర్శి వి శ్రీను, శ్రీధర్, శరత్‌బాబు, గత చైర్మన్ బయిన శ్రీనివాసరావు, జాతీయ జాయింట్ సెక్రటరీ బి రాజాశ్రీనివాస్ పలు ప్రశ్నలు సంధించగా అధికారులు వారి సందేహాలను నివృత్తి చేశారు.

# లక్ష్మీ గణపతి విగ్రహా ప్రతిష్ఠ

అగనంపూడి, జూన్ 7, ప్రభాతవార్త



85వ వార్డు అగనంపూగి సాయినగర్ కాలనీలో శ్రీలక్ష్మీగణపతి ఆలయం వినాయక విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ విశాఖపార్లమెంటరీ అధ్యక్షులు, గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సాయినగర్‌కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు చేకూరి నాగరాజు ఆలయ కమిటీ నాయకులు కత్తితిలక్‌ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశంపార్టీ 85వ వార్డు అధ్యక్షులు కర్రి దశయేంద్ర, డొక్కారమేష్, పలక అచ్యుత్, మంగరాజు అండబోయిన కాలనీ అసోసియేషన్ నాయకులు రమణరాజు, జంపన లక్ష్మి, సుబ్రహ్మణ్యం, శనివాడ ప్రసాద్, సాలాపు తాతబాబు, సతీష్‌వర్మ, యశ్వంత్ వర్మ, శ్రీ సాయినగర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రామా జూనియర్స్ సీజన్ 6న ప్రారంభం

ఆరిలోవ, జూన్ 7, ప్రభాతవార్త

థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఫన్ అండ్ ఎమోషనల్ డ్రామా చార్లీ 777ని వరల్డ్ ప్రీమియర్‌గా ఈ ఆదివారం జీ తెలుగు అందిస్తోంది. చిన్న పిల్లలోని టాలెంట్‌ని ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు చూపే సక్సెస్ఫుల్ రియాలిటీ షో డ్రామా జూనియర్స్ తదుపరి సీజన్తో ముందుకు రానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖ నటీనటులు జయప్రథ, బాబు మోహన్, శ్రీదేవి, విజయకుమార్ ఈ షోకు జడ్జిలుగా వ్యవహరించనున్నారన్నారు. చార్లీ 777 ఆదివారం సాయం త్రం 5.30 గంటలకు, డ్రామా జూనియర్స్ సీజర్ 6, జూన 11న ప్రారంభమై ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నావని అన్నారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్లోని పిల్లల్లో దాగున్న నటనా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతో కొత్త సీజన్ని ప్రారంభిస్తోందన్నారు. ఈ షోను యాంకర్ ప్రదీప్ మాచిరాజు హూస్ట్ చేయనున్నారన్నారు.

# గీతం దంత విద్యార్ధులకు రిలయన్స్ ప్రతిభ పురష్కారం

రుషికొండ, జూన్ 7, ప్రభాతవార్త



జాతీయ స్థాయిలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసించే విద్యార్ధులలో ప్రతిభ గల వారిని గుర్తించి ప్రముఖ కార్పొరేట్ సంస్థ రిలయన్స్ ఏటా అందిస్తున్న ప్రతిభ పురష్కారాలకు ఈ ఏడాది గీతం దంత వైద్య కళాశాల ఆసుప త్రికి చెందిన 9మంది దంత వైద్య విద్యార్థినులు ఎంపయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సీతారామరాజు తెలిపారు. రిలయన్స్ సంస్థ ఈ ప్రతిభ అవార్డుల ఎంపిక కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్ష ద్వారా దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 5వేల మంది విద్యార్థులలో గీతం దంత విద్యార్థులు 9మంది ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపిక కావడం విశేషం అన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కోరికి రిలయన్స్ సంస్థ రూ. 2లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటించిందన్నారు. గీతం దంత వైద్య కళాశాలలో బిడిఎస్ విద్యను అభ్యసిస్తున్న ఎ శశికళ ఎమ్ గుణపద్మప్రియ జి మేఘన, కె కీర్తన, ఎమ్ శ్రీలయ నూరియా ఫిజా షేక్, పి శ్రీజా, ఆర్ రామ వరలక్ష్మి కె శ్రీవర్షిణి లు రిలయన్స్ ప్రతిభ పురస్కారాలకు ఎంపిక కావడం పట్ల గీతం అధ్యక్షుడు ఎమ్‌శ్రీభరత కార్యదర్శి ఎమ్ భరద్వాజ అభినందించారు.

# అనకాపల్లి జిల్లా ఎస్పీను కలిసిన బుద్ధ నాగదీష్

అనకాపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ పార్లీమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు, 83వ వార్డు ప్రధాన కార్యదర్శి మల్ల శివన్నారాయణ కలిశారు.

# మహాశక్తి పథకంతో మహిళల జీవితాలలో వెలుగుల నింపుతాం

## రాష్ట్రంలో ప్రజలందరూ చంద్రబాబునాయుడు పాలనను కోరుకుంటున్నారు : టీడీపీ సమన్వయ కమిటీ మాజీ ఎమ్మెల్యే షీలా గోవింద్



అనకాపల్లి, జూన్ 7, ప్రభాతవార్త

టీడీపీతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తును గ్యారెంటీ అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మహశక్తి పథకంతో మహిళల జీవితాలలో వెలుగులు నింపుతాం అని అన్నారు. అన్నదాత పథకంతో వ్యవసాయాన్ని పండుగ చేస్తామని అన్నానరు. టీడీపీ మొదటి విడత మ్యానీఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలనను కోరుకుంటున్నారు అని అన్నారు. ఈరోజు అనకాపల్లి పట్టణంలో స్థానిక పార్టీ కారా ్యలయంలో జరిగిన అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం మాజీ శాసనసభ్యులు పీలా గోవిందసత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా త్వరలో చేపట్టబోయే భవిష ్యత్తును గ్యారెంటీ కార్యక్రమంపై సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించారు. అనంతరం భవిష్యత్తుకు గ్యారెంటీ పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులకు ఆసరాగా నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు బొర్రా నాగరాజు, మళ్ళ సురేంద్ర, మాదంశెట్టి నీలబాబు, కోణతాల శ్రీనివాసరావు ఉగ్గిన రమణ మూర్తి పచ్చికూర రాము బిఎస్ఎంకె జోగినాయుడు, పోలారపూ త్రినాథ్ బొద్దపూ ప్రసాద్ సబ్బవరపు గణేష్ సేనపతి స్వరూపా కోణతాల రత్న కుమారి గొంతిన శ్రీనివాసరావు, సిద్ధి రెడ్డి శ్రీనివాసరావు కాండ్రేగుల సతీష్, లారీ కాశీ నాయుడు పిట్ల రాజు, ఎంపీటీసీ తోటాడ విజయ్ ఎంఎస్ఎన్ ఆనాల తాటినాయుడు, బత్తుల రమేష్, ఆకుల నానాజీ, ఆక్కు నాయుడు, అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తేజ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ సృష్టికర్తకు గీతం డాక్టరేట్

## -వాణిశ్రీకి డిలిట్, జూన్ 10న గీతం స్నాతకోత్సవంలో అందజేత

రుషికొండ, జూన్ 7, ప్రభాతవార్త



ఈనెల 10వ తేదీన జరగనున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవంలో తేజ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట సృష్టికర్త పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కోటా హరినారాయణకు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సైన్స్) అంద జేయనున్నట్లు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్దవట్టం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. అలాగే ప్రముఖ తెలుగు సీనినటి వాణిశ్రీకి డిలిట్ గౌరవ డాక్టరేట్ అందిస్తున్నట్లు వారు ప్రకటించారు. గీతం స్నాతకోత్సవానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కార్యదర్శి డాక్టర్ ఎస్ చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిస్తారని వారు పేర్కొన్నారు. గీతం విశాఖ ప్రాంగణం నుంచి ఇంజనీరింగ్ ఫార్మశీ ఆర్కిటెక్చర్ లా, నర్సింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్ సామాజిక శాస్త్రాలను 2023-23 విద్యా సంవత్సరంలో పూర్తి చేసిన విద్యార్థులకు పరిశోధక విద్యార్థులకు స్నాతకోత్తర పట్టాలను ప్రతిభ గల విద్యార్థులకు బంగారు పతకాలను అందజేస్తామన్నారు. డాక్టర్ కోటా హరినారాయణ: ఒడిస్సా రాష్ట్రానికి చెందిన డాక్టర్ కోటా హరినారాయన వైమానిక రంగంలో నిపుణులుగా పేరుపొందారు భారత రక్షణ పరిశోధన సంస్థ (డిఆర్‌డిఒ) లో వివిధ స్థాయిలలో పనిచేసిన హరినారాయణ తేజా ఎయిర్‌క్రాఫ్ట్ రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించారు. డిఆర్‌డిఒ నుంచి టెక్నాలజీ లీడర్ షిఫ్ అవార్డుతో పాటు నేషనల్ ఎయిరో నాటిక్స్ అవార్డు ఆర్యభట్ట డాక్టర్ వై నాయుడమ్మ వంటి అవార్డులతో పాటు భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అందుకున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పనిచేయడంతో పాటు ఐఐటిల పాలక మండలిలో సేవలు అందించారు. వాణిశ్రీ: తెలుగు చలనచిత్ర రంగంలో నాలుగు దశాబ్దాలకు పైగా కథానాయక పాత్రలతో పాటు తన నవరస నటనతో తెలుగు వారి అభినందనలను అందుకున్న వాణిశ్రీ తమిళ, కన్నడ చిత్రాలతో ప్రజలకు చేరువయ్యారు. నంది అవార్డుతో పాటు తమిళనాడు ప్రభుత్వ అవార్డులను ఫిలింఫేర్ అవార్డులను పలు గౌరవ పురస్కారాలను స్వీకరించారు.

# సంస్కృతులు సంప్రదాయాలు సమన్వయం

ఆరిలోవ, జూన్ 7, ప్రభాతవార్త

సంస్కృతులు సంప్రదాయాల సమన్వయ కొరకు రిలయన్స్ జివెల్స్ వివాహం కలెక్షన్ - ఏ అంతస్తుకు చెందిన వధువు అయినా తన ప్రత్యేకమైన రోజున ఒక రాణిలా అనుభూతి చెందుటకు రూపొందించబడిన ప్రత్యేక వివాహ ఆభరణాల శ్రేణిని ప్రారంభిస్తుంది మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ కలెక్షన్ భారతదేశములోని అన్ని ప్రాంతాలకు చెందిన వధువుల చిన్నత్వానికి అందానికి, వారి ప్రత్యేక శైలులను స్ఫూర్తిని ఆకట్టుకుంటుదన్నారు. వివిధ ప్రాంతాల గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కలుపుకుంటూ, వివాహం కలెక్షన్, భారతదేశములోని వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, విభిన్నమైన వైవాహిక ఆకర్షణను ప్రదర్శిస్తుందన్నారు.

# జిపిఎస్ పెన్షన్ విధానం దేశానికి ఆదర్శం

## బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ



అగనంపూడి, జూన్ 7, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులపై సిఎం జగన్‌ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. సిఎం జగన్ అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో బుధవారం జరిగిన క్యాబినెట్ భేటిలో ప్రభుత్వ ఉద్యోగులకు జిపిఎస్ పెన్షన్ అమలు చేసేందుకు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసేందుకు ఎపిక్యాబినెట్ పచ్చజెండా ఊపి ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. దీంతోపాటు కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 5 కీలక సిఫారసులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగ పెన్షన్ విధానంపై బిల్లు రూపకల్పనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా ఎపి గ్యారెంటీడ్ పెన్షన్‌బిల్లు 2023 పేరుతో కొత్త పెన్షన్ విధానం అమలుకు నిర్ణయం తీసుకున్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో ఒకటైన కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ఉద్యోగుల కోసం సిపిఎస్‌నురద్దు ఏసి దాని స్థానంలో ఎపి జిపిఎస్ (గ్యారెంటెడ్, పెన్షన్ స్కీం) బిల్లును అమల్లోకి తీసుకురావాలన్నారు. మరి ముఖ్యంగా 10 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 12న పిఆర్సీ ఏర్పాటు, కొత్తజిల్లా కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్‌ఆర్ఎ 12 శ్రాతం నుంచి 16 శాతానికి పెంపునకు అంగీకారం తెలిపినట్టు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి పనులకు తీర్మాణాలు

అనకాపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కమిటీ అనకాపల్లి బుధవారం మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పలకా యశోద రవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మార్కెట్ యార్డ్ పరిపాలన భవనంలో జరిగింది. ఈ సమావేశంలో కొన్ని తీర్మాణాలు కమిటి సభ్యులు ఆవెూదించారు. మార్కెట్ యార్డులో తూర్పుభాగంలో కాంపౌండ్‌వాల్, మెయింటినెన్స్ కోసం 10 లక్షల బడ్జెట్లో మంజూరు కోసం కమిషనర్ సంచాలకులు వ్యవసాయ మార్కెట్ శాఖ గుంటూరుకిపంపించడానికి తీర్మాణం చేసారు. అనకాపల్లి, కశింకోట మండలాల్లో గ్రామాల్లో అవసరం మేరకు మెటల్‌రోడ్డు ఒకరికి రెండు లక్షలరరూపాయలతో 20 గ్రామాల్లో గ్రావెల్ రోడ్డు వేయడానికి అంచనాలను బడ్జెట్ మంజూరుకోసం కమిషనర్ వ్యవసాయ మార్కెటింగ శాఖ గుంటూరు పంపించే తీర్మాణం చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి డి.శకుంతల,కమిటి ఉపాధ్యక్షులు కరకసోమినాయుడు, మెంబర్లు నీటిపల్లిలక్ష్మి, మరిపల్లిశోభ, బొబ్బిలి శ్యామల, ఈగల నూకరత్నం, దాడి తులసీకుమారి, బొడ్డు అచ్చిరాజు, పెట్లఅప్పలరాజు, తెరపల్లినాగసంతోష్‌కుమార్, దాడి కుమారు, డా.కృష్ణ, ఒమ్మి మధుబాబు, కొణతాల విజయ్‌కుమారి, గుండారమేష్‌గుప్తా, గొంతిన శివ, ఏడి అగ్రకల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పశువైద్య కేంద్రాలలో 70 శాతం సిబ్బంది కొరత

## ఎంపి, ఎమ్మెల్యేలకు జిల్లా పశువైద్యాధికారుల సంఘం అధ్యక్షులు డా.గణేశ్వరరావు వినతి



పాడేరు, జూన్ 7,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా గ్రామసచివాలయ వ్యవస్థ తీసుకొనివచ్చిందనీఈ వ్యవస్థ ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 343 గ్రామ సచివాలయం ఏర్పాటు చెయ్యడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా పశువైద్యాధికారుల సంఘం అధ్యక్షులు డా.గణేశ్వరరావు పేర్కొన్నారు. 278 పశుసంవర్ధక శాఖ సహాయకుల నియామకం జరిగింది. వీరిలో 163 మంది రైతుభరోసా కేంద్రంలో, 115 మంది గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యవస్థ ద్వారా మారుమూల గిరిజన ప్రాంతంలో 244 గ్రామపంచాయితీలో 3141 రెవెన్యూ గ్రామాలలోని 540883 ఆవులు, 78592 గేదెలు, 261511 గొర్రెలు, 241419 మేకలకు సకాలంలో మెరుగైన పశువైద్య సేవలు అందించడం జరుగుతుంది. ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముఖ్యంగా వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ పశుభీమా, వైఎస్ఆర్ పశు నష్టపరిహార పథకం, ప్రధాన మంత్రి కిసాన్ క్రెడిట్ కార్డు పథకం, జగన్ అన్న పాలవెల్లువ కోళ్ళ యూనిట్లు, మేకలు, గొర్రెల యూనిట్ల పంపిణి పథకం, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్న పేదరిక నిర్మూలన పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో 1000 పశువుల యూనిట్లు ప్రాతిపదికన ఒక పశుసంవర్ధక సహాయకుల పోస్టు గిరిజన ప్రాంతంలో మంజూరు చేశారని ఇప్పుడు రైతుభరోసా కేంద్రాలను క్లస్టర్ నిర్మాణాలు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయం చెయ్యడం వల్ల, 1500 పశువుల యూనిట్లకు ఒక పశుసంవర్ధక సహాయకుల పోస్టు ఉండే అవకాశం ఉంది. దాని వల్ల 153 పశుసంవర్ధక సహాయకుల పోస్టులు జిల్లాకు కేటాయించబడి, మిగిలిన 118 పశుసంవర్ధక సహాయకుల పోస్టులు ఇతర జిల్లాలకు కేటాయించే పరిస్థితి ఉందన్నారు. ఒక పక్క జిల్లాలోని 70 ప్రభుత్వ పశువైద్య కేంద్రాలలో 70 శాతం సిబ్బంది కొరత ఉందని దీనివలన 12,251 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం కలిగిన మారుమూల గిరిజన ప్రాంతంలో ఉన్న మూగా జీవులకు సకాలంలో వైద్యం అందని పరిస్థితి ఉంది, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కుంటుపడే పరిస్థితి ఉందని కావున, ప్రభుత్వం పునరాలోచన చేసి అల్లూరి సీతారామరాజు జిల్లాను రైతు భరోసా కేంద్రాల క్లస్టర్ నిర్మాణం నుంచి మినహాయించాలి. అల్లూరి సీతారామరాజు జిల్లాను రైతుభరోసా కేంద్రాల క్లస్టర్ నిర్మాణం నుంచి మినహాయించాలని కోరుతూ పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవిని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వెంకటస్వామితో నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, డా.శీనయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్ ధర్మన్న పడల్ పాల్గొన్నారు.

# గురుకులలో వసతులు ముందు కలిపించండి: ఎస్ఎఫ్ఐ ప్రభు

పాడేరు, జూన్ 7,ప్రభాతవార్త




అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో హాజరైన ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ నిన్న పివో వి.అభిషేక్ విడుదల చేశారని, ఈ నెలలో 9,10న గురుకులాల్లో అప్లై చేసుకున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు. అయితే విద్యార్థి సంఘంగా పివోని విన్నవించుకుంటూ ముందస్తు గురుకులాల్లో పివో పర్యవేక్షణ చేయాలనీ కోరారు. ఏజెన్సీ 11మండలలలో 8 గురుకుల కళాశాలలు ఉన్నాయిని, ఎక్కడ కూడా పూర్తి స్థాయిలో కనీస వసతులు లేవని వాపోయారు. అదే విధంగా గురుకులలో అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి, నచ్చిన గ్రూపులో సీట్లు కేటాయించాలని, వీలైనంత మరి ఎక్కువగా సీట్లు కేటాహించాలని, కొన్ని చోట్ల ఉపాధ్యాయులు కొరత కూడా ఉందని, అలా ఉంటే విద్యార్థులు ఎలా ఉత్తీర్ణ సాధిస్తారని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. గత ఏడాది ఆన్‌లైన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించడం వల్లన చాలా మంది విద్యార్థులు ఇబ్బందులకు గురి అయ్యారని, ఒక గ్రూప్లో అప్లై చేసుకుంటే వేరే గ్రూపులో సిటు వచ్చిన పరిస్థితి చూశామన్నారు. అదే కాదు అప్లై చేసుకున్న విద్యార్థులకు సీట్లు రాక ఐటీడీఏ, కళాశాలల గోడల చుట్టూ తిరిగినా పరిస్థితులు చూశామన్నారు. ఈ ఏడిది ఇలా జరిగితే విద్యార్థి కచ్చితంగా పెద్దఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈ సమావేశం జిల్లా కమిటీ నాయకులు మత్స్యరాజు, లోకష్, నరేష్, మాణిక్యం మణి తదితరులు పాల్గొన్నారు.

# బిల్లును వ్యతిరేకిస్తున్నాం : ఏపీసీపీఎస్ఈఎ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు

పాడేరు, జూన్ 7,ప్రభాతవార్త

సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ ఇవ్వకుండా రాష్ట్ర కేబినెట్లో జీపీఎస్ అమలు చేస్తున్నట్టు బిల్లు పెట్టడాన్ని అల్లూరు జిల్లా నుంచి ఏపీసీపీఎస్ఈఎ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సీపీఎస్‌ను రద్దు చేసి నోపీఎస్ ఇవ్వకుండా జీపీఎస్ అనేటటువంటి కొత్త పేరుతో కొత్త సీసాకు పాత నీళ్ళు పోసిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేయకుండా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నటువంటి జీపీఎస్ విధానాన్ని బలవంతంగా ఉద్యోగుల పట్ల రుద్దడమేనని ఆయన అన్నారు. కాకుండా ప్రభుత్వం వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులను పూర్తిగా మోసం చేయడమే అవుతుందన్నారు. మాకు సిపిఎస్ రద్దు తప్ప మాకు జీపీఎస్ ఇతర మార్గాలను ఉద్యోగులను మభ్యపెట్టడాన్ని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీసీపీఎస్ఈఎ అధ్యక్షుడుగా మాషాడ ఈశ్వరరావు పూర్తిగా వ్యతిరేకిస్తున్నానన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న నూతన జిల్లా ఫైర్ సర్వీస్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి

పాడేరు, జూన్ 7,ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని అల్లూరి జిల్లా నూతన జిల్లా ఫైర్ సర్వీస్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి బుధవారం దర్శించుకున్నారు. ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, వెంకటరత్నం శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

# పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంటీన్ నిర్వాహణకు దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, జూన్ 7,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-2024 సంవత్సరానికి కళాశాల ఆవరణలో క్యాంటీన్‌ను నిర్వహించుకోవడానికి ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి సీల్డ్ టెండర్స్‌తో దరఖాస్తులను ఈ నెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నామని పాడేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసము చిట్టి అబ్బాయి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# చొక్కాకుల లక్ష్మి వెంకటరావు కుమారుని పెళ్లి వేడుకకు హాజరైన పాడేరు ఎమ్మెల్యే దంపతులు



పాడేరు, జూన్ 7, ప్రభాతవార్త

బుధవారం విశాఖపట్నంలో చొక్కాకుల లక్ష్మి వెంకటరావు కుమారుని పెళ్లి వేడుకకు హాజరైన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్థానిక ప్రజా ప్రతినిధులు అరకు పార్లమెంట్ ఎంపీ మాధవి, జడ్పీ వైస్ చైర్మన్ సుభద్ర, వైసిపి శ్రేణులు తదితరులతో పాటుగా కలిసి హాజరు అయ్యి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి వీరు నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో పిల్లపాపలతో వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# వైసిపి సీనియర్ నేత మృతి



కోటవురట్ల, జూన్ 7, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం రాజుల తంగేడు గ్రామానికి చెందిన ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్, వైసిపి సీనియర్ నేత దాసాగి రామకృష్ణరాజు బుధవారం విశాఖలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతదేహాన్ని తన సొంత గ్రామమైన తంగేడుకు తరలించారు. ఆయన పలు పర్యాయాలు ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్‌గా పనిచేసి దాని అభివృద్ధికి కృషి చేశారు.

# రెండవ రోజు అంగరంగ వైభవంగా ఆదివాసి సాంస్కృతిక సంబరాలు

అరకులోయ జూన్ 6, ప్రభాతవార్త



పర్యాటక కేంద్రమైన అరకు లోయలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గిరిజన సాంస్కృతిక సంబరాలు రెండవ రోజు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అరకులోయ లో ఈనెల 8, 9 తేదీల్లో జరగనున్న గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంస్కృతి సంబరాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను పరిరక్షించడమే కాకుండా, బాహ్య ప్రపంచానికి తెలియజేయాలన్న సంకల్పంతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక గిరిజన మ్యూజియం సమీపంలో ఆదివాసి సాంస్కృతిక సంబరాలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. కాగా 2వ రోజు ఆదివాసి సంస్కృతిక సంబరాల్లో పద్మాపురం కుండ థింసా, మాదగడ, బోయిల నాటిక, ఆదివాసి బ్యాండ్ బాజా, ముండంగిపుట్ ఆదివాసి విద్యార్థుల నృత్యం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా సంబరాలను గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, గిరిజన కళాకారుల సంఘం కన్వీనర్ కిషోర్ జోషి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంస్కృతి పరిరక్షణ హక్కులకై పోరాటం, స్వయం సాధన అనే లక్ష్యంతో గిరిజన సంఘం పనిచేస్తుందన్నారు. 8వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని గిరిజన సంస్కృతి సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పధకాలతో పేదప్రజలకు మేలు



హుకుంపేట, జూన్ 7, ప్రభాతవార్త

సంక్షేమ పధకాలతో పేదప్రజలకు మేలు చేకూరిందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మత్యపురం పంచాయితీ బొడ్డపుట్టు, బందమామిడి, డబ్బాగరువు గ్రామల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆయ గ్రామాల్లో పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. 193 గడపలకు వెళ్లి సక్షేమ పధకాలపై వివరించారు. గ్రామాల్లో మంచినీరు, రోడ్ల సమస్యలు తీర్చాలని గిరిజనులు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి కొద్దిరోజుల్లోనే తమ సమస్యలను పరిస్కారిస్తామని హామి ఇచ్చారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పధకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. సంక్షేమ పధకాలతో పేదవాడికి మేలు కలుగుతుందన్నారు. గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో మంచినీరు సౌకార్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మెన్ కే.రామకృష్ణా, సర్పంచ్లు పూజరి మేరి, లక్ష్మయ్య, ఎంపిటీసీలు కోరాబు నాగలక్ష్మి, కిల్లో మీనా, నాయకులు సుబ్బారావు, కోరాబు వెంకట్, మహేష్, పి.వెంకట్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎమ్మెల్యే ఘోరంగా విఫలం

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం(నాతవరం) జూన్ 7, ప్రభాతవార్త



గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్ ఘోరంగా విఫలమయ్యా రని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యం ఆరోపించారు. బుధవారం నాతవరం మండలం పెదగొలుగొండపేట గ్రామంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకట రమణ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను వివరించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ. జనం కోసం జనసేన కార్యక్రమం ద్వారా ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ఎన్నో సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సమస్యలు. తాండవిస్తున్నాయన్నారు. గడపగడపకు వెళుతున్న ఎమ్మెల్యేకు ఇవేమి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పెదగొలుగొండపేట గ్రామంలో వాటర్ ట్యాంక్ లేక ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంలో కాలువ నీరు రోడ్లపై పారుతుందన్నారు. మండలంలోని నాతవరం, గునుపూడి, శృంగవరం పశువైద్యశాలలు ఉన్నప్పటికీ వైద్యులు ఎవరూ అందుబాటులో లేక పశువైద్య సేవలు అంతంతమాత్రంగా అందుతున్నాయని, దీంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాతవరంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన ప్రభంజనం సృష్టించడం ఖాయమని, రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇచ్చి మన భావితరాలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేగిశెట్టి శ్రీను, పాలుపర్తి సూరిబాబు, మాకిరెడ్డి వెంకటరమణ, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలో మెడల్స్ సాధించిన నింజాస్ అకాడమీ క్రీడాకారులు

నర్సీపట్నం, జూన్7, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలలో నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన ఏడుగురు క్రీడాకారులు మెడల్స్ సాధించారు. ఈ నెల 4, 5 తేదీల్లో విజయనగరం జిల్లా కొత్తవలస ఇండోర్ పాల్ గ్రౌండ్లో రాష్ట్ర స్థాయి టైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన సబ్ జూనియర్ పోటీలలో నింజాస్ అకాడమీకి చెందిన బివిన్. మణికంఠ (20 కేజీల విభాగం) లో గోల్డ్ మెడల్ సాధించారు. పి.ప్రణీత్ (22 కేజీల విభాగం) ఎం.ప్రేమ్ విఘ్నేష్ (26 కేజీల విభాగం)లో సిల్వర్ మెడల్ సాధించారు. పి.శిరీష(32 కేజీల విభాగం) పి.భాను (36 కేజీల విభాగం), బి.నవదీప్ (38 కేజీల విభాగం) బ్రాంచ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా టీమ్ కోచ్‌గా వి.ప్రియాంకను క్రీడాకారులను నింజాస్ అకాడెమీ డైరెక్టర్ పారుపల్లి శ్రీనివాస్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్, శాప్ కోచ్ అబ్బు క్రీడాకారులను అభినందించారు. ఎక్టార్ మాట్లాడుతూ ఇటువంటి క్రీడను స్పోర్ట్స్ అధారిటీ వారు. కూడా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉన్నత చదువులకు సీట్స్ వంటివి క్యాష్ అవార్డులు ఇస్తారన్నారు. కావున అందరూ ఇటువంటి గుర్తింపు ఉన్న టైక్వాండో వంటి పోటీల్లో ఆత్మ రక్షణకు కూడా ఉపయోగపడే విద్యలను నేర్చుకోవాలని కోరారు. గోల్డ్ మెడల్ సాధించిన వారు. తమిళనాడు నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్కు వచ్చే నేల వెళ్లనున్నారన్నారు.



# మాకిరెడ్డికి ఎమ్మెల్యే గణేష్ నివాళి

నర్సీపట్నం, జూన్7, ప్రభాతవార్త

గుండెపోటుతో మరణించిన వై.మాకిరెడ్డికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నివాళ్లు అర్పించారు. వామపక్ష నేతగా ఎన్నో ఉద్యమాలు చేసి ఈ ప్రాంత పేదల పక్షాన మాకిరెడ్డి పోరాటాలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈయన మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే గణేష్ మాకిరెడ్డి పార్థవదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

# 9న నర్సీపట్నంలో మెగా జాబ్ మేళా

నర్సీపట్నం, జూన్7, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నం డిగ్రీ కళాశాల వద్ద ఈ నెల 9న సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం ఈ జాబ్ మేళకు సంబందించిన గోడ పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి నుండి పిజి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల లోపు యువతీ, యువకులు పాల్గొనవచ్చునని సూచించారు.

# నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్



మాకవరపాలెం, జూన్ 7, ప్రభాతవార్త

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గిడుదురు గ్రామంలో గడపగడప కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గణేష్ ముందుగా నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమా నికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిడుతురు వైసీపీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ మూకల బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గడపగడపకు తిరిగి ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వ దించాలని ఎమ్మెల్యే కోరారు. వైసిపి నాయకులు సీరము రెడ్డి నూక నాయుడు సీరం రెడ్డి సూర్య నారాయణ అప్పల నాయుడు మండల వైసీపీ నాయకులు చిటికెల వెంకటరమణ పెట్ల భద్రాచలం బొడ్డు గోవిందరావు వైసీపీ మండల యూత్ అధ్యక్షులు పిల్లా శ్రీనివాసరావు తహశీల్దార్ ప్రసాదరావు ఎంపీడీవో అరుణశ్రీ అధిక సంఖ్యలో వైసిపి సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# అమ్మవారి గాలి గోపురానికి శంకుస్థాపన

మాడుగుల, జూన్ 7, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గల శ్రీ మోదకొండమ్మ ఆలయం గాలి గోపురం నిర్మాణం చేయడానికి ఎం.కోడూరు గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవురావు, సతీమణి ప్రభావతి చేతుల మీదుగా బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదమాంబ ఆలయ గాలి గోపురం నిర్మాణానికి గ్రామస్తులు ఆర్ధిక సహాయం సహకారాలతో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ పురోహితుడు నర్సింమూర్తి గ్రామ శాఖ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు, సొసైటీ అధ్యక్షులు గొల్లవిల్లి రాజేష్, చింతల నారాయణమూర్తి, పడాల అప్పలరాజు, పోతిన జగదీశ్ గొల్లవిల్లి వరాహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసి పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ పుట్టినరోజు వేడుకలు



అరకులోయ, జూన్ 7, ప్రభాతవార్త

ఆదివాసి పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ప్రైవేటు అతిథి గృహంలో జరిగిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సెల్ మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సివేరి అబ్రహం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాచిపెంట శాంతకుమారి, మానవ హక్కుల నేర నిరోధిక సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కృష్ణకుమారి, ప్రముఖ వ్యాపారవేత్త బేతా రాజారావు, జనసేన పార్టీ నాయకులు శ్రీరామ్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు ఎల్.బి కళావతి, కొర్రా నీరజ, ద్రౌపతి కుటుంబ సభ్యులు, స్నేహితులు, యువత, ఆదివాసి పరిరక్షణ సమితి బృందం సభ్యులు తదితరులు ప్రత్యేకంగా పాల్గొని చట్టు మోహనకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా చట్టు మోహన్ పుట్టిన రోజు సందర్భంగా పలువురు యువత చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా పుట్టినరోజు వేడుకలకు స్వయంగా వచ్చి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి చట్టు మోహన్ తన ధన్యవాదాలను తెలియజేశారు.

# జై మోదకొండమ్మ చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

మాడుగుల, జూన్ 7, ప్రభాతవార్త



శ్రీ మోదనందన క్రియేషన్స్ బ్యానర్ పై హిమాలయ క్వాలిటీ స్వీట్స్, యర్రంశెట్టి కిషోర్ సమర్పణలో పోలాకి శివ దర్శకత్వంలో నిర్మిస్తున్న జై మోదకొండమ్మ చిత్రం షూటింగ్ 100శాతం పూర్తి అయింది. దీంతో మంగళవారం అర్ధరాత్రి మోదకొండమ్మ ఆలయం వద్ద సినిమా పోస్టర్ను ఆవిష్కరించారు. మాడుగుల ఎంపిపి విరామధర్మజ, ఉప సర్పంచ్ ఎస్. శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పోస్టర్ను ఆవిష్కరించారు. మరో రెండు మాసాలలో ఈ చిత్రం విడుదలకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు హిమాలయ స్వీట్స్ ఎర్రంశెట్టి కిషోర్ చెప్పారు. పూర్తి భక్తి పార్వస్యంతో ఈ చిత్ర నిర్మాణం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శివ మాట్లాడుతూ ఆగస్టు నాటికి ఈ చిత్రం విడుదలకు సిద్ధం చేస్తున్నట్టు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం కాబట్టి ఈ ప్రాంత ప్రజలు అమ్మవారు సినిమాను ఆదరిస్తారు అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ చిత్రం డబ్బింగ్ దశలో ఉందన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సిహెచ్ శివాజీ రాజు ప్రొడ్యూసర్లుగా జంధ్యాల, గంగాధర్ శర్మ వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బిహెచ్ పైడినాయుడు, కే.నానాజీ, వైసిపి నాయకుడు బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పరిశీలించిన ఎండిఓ



మాడుగుల, జూన్ 7, ప్రభాతవార్త

మోడల్ మండలం చింతలూరు గదబూరులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎండిఓ పిఎస్ఎల్వీ మీనా కుమారి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పని వివరాలను కూలీల హాజరు విషయాలను పరిశీలించి నిత్యం పూర్తిస్థాయిలో కూలీలు హాజరవడంతోపాటు పనులు నాణ్యతగా జరగాలని సూచించారు. అనంతరం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. కేంద్రానికి వచ్చే పిల్లలు హాజరు, వారి ఆరోగ్య పరిస్థితి పౌష్టికాహారం పంపిణీ వంటి విషయాల గురించి పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం జి అగ్రహారం పంచాయితీని సందర్శించి గ్రామంలో పారిశుధ్య పరిస్థితులుతో పాటు పంచాయితీలో జరుగుతున్న కార్యక్రమాల కార్యదర్శి సచివాలయ సిబ్బందితో సమీక్షించారు.

# సీఎం జగన్ పాలనవైపు దేశమంతా చూస్తుంది : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం, జూన్ 7, ప్రభాతవార్త



రామరాజ్యంలా జగన్ పాలన ఉందని, సీఎం జగన్ పాలన వైపు దేశమంతా చూస్తోందనీ ప్రభు త్వ విప్పు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. పేదల బాగోగుల కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తు న్నారన్నారు. బుధవారం సాయంత్రం ఆయన చోడవరం నియోజకవర్గ పరిధిలోగల రావికమతం మండలం గుమ్మాల పాడు గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరో పక్క ప్రభుత్వ పథకాలును వివరిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. తొలిత దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలతో మహిళల కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. రామరాజ్యంలా జగన్ పాలన సాగుతోందన్న ఆయన ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ, ప్రజలను ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లలో చరిత్రలో మిగిలిపోయే సువర్ణఘట్టాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారన్నారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు. జనరంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి. మహిళలు, ప్రజలు కర్పూర హారతులు పట్టి, పూల మాలలు వేసి ఆత్మీయంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిపారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ పేరొందారంటూ పలువురు ధర్మశ్రీ ఎదుట హర్షం వ్యక్తం చేశారు. తామెప్పుడూ జగన్ వెంటే నడుస్తామని ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ధర్మశ్రీకి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, గ్రామ సర్పంచ్ బంటు సన్యాసినాయుడు, స్థానిక ఎంపీటీసీ బంటు శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్థానిక వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, హెల్త్ వర్కర్లు అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గడప గడపకు పోస్ట్ ఆఫీస్ సేవలు కార్యక్రమానికి శ్రీకారం : ఎఎస్‌పి ఎ.నారాయణ



మోతుగూడెం/చింతూరు, జూన్ 7, ప్రభాతవార్త

చింతూరులో బుధవారం గడప గడపకు పోస్టల్ శాఖ చేరువ కావడానికి విన్నూత్న పథకాన్ని వన జనధన్(గిరిజన ప్రాంత ఆర్థిక చేరిక) పేరుతో వందరోజుల పోస్ట్ ఆఫీస్ చిన్న మొత్తాల పొదుపు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఏ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం చింతూరు మెయిన్ రోడ్‌లో వున్న ప్రతి షాప్‌కి పోస్టల్ సిబ్బంది వెళ్లి పోస్టల్ శాఖలో ఉన్న ఇన్సూరెన్స్ పథకాలను, సేవలను వివరించారు. కొత్త ఎకౌంట్లను, ఇన్సూరెన్స్‌లు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ నారాయణ మాట్లాడుతూ పోస్టల్ శాఖ ఆగస్టు 9వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందన్నారు. 100% కుటుంబాల చేరికతో ఆగస్టు 9వ తేదీన గిరిజన దినోత్సవం జరపనుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు పోస్టల్ డివిజన్ పరిధిలోని 754 ఆవాసాల్లో సుమారుగా 85వేల 27 గృహాల్లో 100% ప్రతి కుటుంబానికి ఒక పోస్ట్ ఆఫీస్ పొదుపు ఖాతా, దానితోపాటు బీమా పాలసీ ప్రారంభిం చడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు, ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని తపాలా శాఖ అభివృద్ధికి తోడ్పడాలని ఎఎస్‌పి పిలుపునిచ్చారు. పోస్టల్ సిబ్బంది సత్యప్రకాష్, పిఏ పోతురాజు, కిరణ్ కుమార్, ఈడిఎస్ స్టాఫ్ అల్లి శ్రీనివాసరావు, ఆదినారాయణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి : ఏఎస్ఆర్ జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి బి.బాబు


అరకులోయ, జూన్ 7, ప్రభాతవార్త



అరకులోయ మండలంలో నిర్మాణ దశలో ఉన్న గృహ నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి బి.బాబు అన్నారు. బుధవారం అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలోకి వచ్చే పద్మాపురం, ప్రధాని పుట్టు, యండపల్లివలస గ్రామంలో పర్యటించిన పి.డి బి బాబు అక్కడ జరుగుతున్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గృహాల కు వెంటనే బిల్లు మంజూరు చేస్తామన్నారు. కాగా అరకు డివిజన్‌లో 4184 గృహాలు మంజూరు అయ్యాయని, వాటిలో 3755 గృహ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మిగిలిన 429 గ్రహాలు నిర్మాణం ప్రారంభించవలసిందన్నారు. గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సిహెచ్ కృష్ణారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు ఎస్ కాంతి, జి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామంలో మిలీనియం ప్లాంటేషన్ కార్యక్రమం

ఎస్.రాయవరం, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని మేజర్ పంచాయితీ గ్రామమైన తిమ్మాపురంలో మిలీనియం ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి దేవుడు ఇచ్చిన వరమని, పచ్చదనంతో కళకళలాడే గ్రామాలు రియల్ ఎస్టేట్ పేరుతో ఎక్కడికక్కడ చెట్లు తొలగించడం వల్ల పరిశుభ్రమైన గాలి లేక కాలుష్యం పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందని, ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్ తరాలు గాలిని కూడా కొనుక్కోవాల్సిన దుస్థితి వస్తుందని, పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదని, కాబట్టి ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం ఎంపిటిసి బొండా వెంకటలక్ష్మి దివాణం, పంచాయితీ కార్యదర్సులు రమేష్ బాబు, శ్రీను, వైకాపా కార్యకర్తలు అద్దేపల్లి బొజ్జన్న, శ్రీనివాస్, అప్పారావు, వంగలపూడి రాము, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



విజయవాడలో జరిగిన వైకాపా విద్యార్థి విభాగపు సమావేశంలో పాల్గొన్న ఉపమాక మాజీ ఎంపిటీసీ, విద్యార్థి విభాగపు జిల్లా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డిని కలసి సత్కరించిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

08-06Pg5EXN:Layout 1 6/8/23 12:41 AM Page 1



# ఉద్యోగం మానేస్తున్నారని 8 మంది హత్య!

**మెక్సికో, జూన్ 7:** మెక్సికోలో దారుణం చోటు చేసుకుంది. కాల్‌సెంటర్‌లో ఉద్యోగం మానేసేందుకు సిద్ధమైన ఎనిమిది మంది యువతీ, యువకులను చంపిన ఘటన కలకలం రేపుతోంది. అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతన్న మెక్సికోలోని ఓ డ్రగ్ కార్టెల్‌లో జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ విషయాన్ని అమెరికా, మెక్సికో అధికారులు ధ్రువీకరించారు. మెక్సికోలోని గువా దలజరా సమీపంలో జలిసో న్యూ జనరేషన్ కార్టెల్ ఆధ్వర్యంలో ఆ కాల్ సెంటల్ నడుస్తోంది. మెక్సికోలోనే అత్యంత హింసాత్మక ముఠాగా జలిసోకు పేరుంది. అయితే అందులో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులో కనిపించకుండా పోయారు. మే 20-22 మధ్యకాలంలో ఆరుగురు పురుషులు, ఇద్దరు మహిళల జాడ కనిపించలేదు. వారంతా 30యేళ్లలోపు వారే. దీంతో వారి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే శరీర భాగాలతో కూడిన కొన్ని ప్లాస్టిక్ కవర్లు ఆ ప్రాంతంలో బయటపడ్డాయి. వీటికి ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించగా, అవన్నీ తప్పిపోయిన ఆ కాల్ సెంటర్ ఉద్యోగులవేనని తేలింది. మెక్సికోలో అత్యంత హింసాత్మక గ్యాంగ్‌గా పేరున్న ఈ జలిసో కొత్తతరం ముఠా, సాధారణ కార్యకలాపాలు కాకుండా డ్రగ్స్ అక్రమ రవాణా, దోపిడీ, కిడ్నాప్‌ల వంటి వాటికి పాల్పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరిట అమెరికన్లు, కెనడియన్లే లక్ష్యంగా ఈ కాల్‌సెంటర్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసు దర్యాప్తులో తేలింది. అయితే అందులో పనిచేసే యువతీ, యువకుల దారుణ హత్యలకు కచ్చితమైన తెలియనప్పటికీ, వారంతా ఉద్యోగం మానేసేందుకు ప్రయత్నిస్తున్నందనే ఈ దారుణాలకు తెగబడినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.




# బిజెపితో జెడిఎస్ టైఅప్‌కు రెడీ

**న్యూఢిల్లీ, జూన్ 7:** కర్ణాటకలో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా దెబ్బతిన్న జనతాదళ్ సెక్యులర్ పార్టీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీతోనే కలిసివెళ్లాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి పార్టీపరంగా సంకేతాలు కూడా పంపిస్తోంది. కర్ణాటలోని 28 లోక్‌సభ స్థానాల్లో 2019లో కేవలం ఒకే ఒక్కస్థానంలో జెడిఎస్ గెలిచింది. దీనికితోడు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోకూడా కేవలం 19 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. దీనివల్ల భవిష్యత్తులో పార్టీ మనుగడకు ముప్పు వాటిల్లనున్న నేపథ్యంలో జెడిఎస్ హైకమాండ్ సర్దుబాటు కార్యాచరణను ఇప్పటినుంచే ప్రారంభించింది. ఇటీవలి కర్ణాటక ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. మాజీ ప్రధాని దేవెగౌడ ఆధ్వర్యంలోని జెడిఎస్ ఆయన కుమారుడు కుమారస్వామి ఇందుకు సంబంధించి ఇప్పటినుంచే సుదీర్ఘంగా ఆలోచనచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో షాక్ ఇచ్చి తమ ఓటుబ్యాంకును తాము తిరిగి పొందాలంటే ఖచ్చితంగా బిజెపితో కలిసి వెళ్లాలని నిర్ణయానికి వచ్చిందన ఇసమాచారం. బిజెపి జెడిఎస్‌లు కలిసి కర్ణాటకలో 2006లోనే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. కుమారస్వామి ముఖ్యమంత్రిగాను, బిఎస్ యెడియూరప్ప డిప్యూటీగానుపనిచేసారు. 20 నెలల పాటు అధికార పంపిణీఫార్ములాతో నడిచింది. అయితే జెడిఎస్ బిజెపికి అధికార బదలీచేయకపోవడంతో ఆప్రభుత్వం మనుగడ సాగించలేదు. ఇపుడు పరిస్థితి తారుమారుకావడంతో జెడిఎస్ తిరిగి తన పాతమిత్రునితోనే మళ్లీ కలిసి వెళ్లేందుకు తహతహలాడుతోంది. ఇటీవలి ఒడిశా రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహించి రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌రాజీనామాచేయాలన్న డిమాండ్‌పై దేవగౌడ స్పందించిన తీరు అనుమానాలకు తావిచ్చింది. రైల్వే మంత్రి అవసరమైన అన్ని చర్యలు తసీఉకున్నారని, దెబ్బతిన్న ట్రాక్‌ను పునరుద్ధరించారని, అవిశ్రాంతంగాపనిచేస్తున్నారని, విచారణ పూర్తికానివ్వాలని, మంత్రి తనవంతుగా శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈతరుణంలో మంత్రి రాజీనామాకోరడం తెలివైన నిర్ణయం కాదని మాజీ ప్రధాని అన్నారు. అంతేకాకుండా ఇతర విపక్ష నాయకులందరూ పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తే దేవెగౌడ మిన్నకుండిపోయారు. అలాగే బిజెపి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి అనేది సాధ్యంకానిదన్నట్లుగా ఆయన ముందురోజు మాట్లాడారు. దేశంలోని రాజకీయాలపై తనకు సంపూర్ణ అవగాహన ఉన్నదని, ఏ ఒక్క పార్టీ అయినా బిజెపిని కాదని ముందుకు వెళ్లిందా బిజెపితో కలిసి వెళ్లని పార్టీ ఎక్కడా లేదే అని బదులిచ్చారు. గతనెలలో 91వ ఏట ప్రవేశించిన ప్రధాని దేవెగౌడకు ప్రధాని నరేంద్రమోడీతోపాటు అనేకమంది బిజెపి నాయకులు కూడా శుభాకాంక్షలు తెలపడం దేవెగౌడ వ్యూహాలను మారుస్తున్నట్లు స్పష్టం అవుతోంది.

# జైల్లోని సిసోడియాను గుర్తుచేసుకుని కేజ్రీవాల్ కంటతడి

**న్యూఢిల్లీ, జూన్7:** జైల్లో ఉన్న మాజీ మంత్రి, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియాను గుర్తుచేసుకుని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి లోనయ్యారు. ఢిల్లీలో ఓ విద్యాసంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అరవింద్ కేజ్రీవాల్ విద్యాశాఖ మంత్రిగా సిసోడియా పనితీరును గుర్తుచేసుకున్నారు. ఢిల్లీ



మద్యం పాలసీ కేసులో ఈ యేడాది ఫిబ్రవరి 26న సిసోడియాను సిబిఐ అరెస్ట్ చేయగా, ఇదే కేసులో ఇడి కూడా ఆయనపై కేసు నమోదు చేసి మార్చి 9న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మనీష్ సిసోడియాకు జ్యుడీషియల్ కస్టడీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యక్తులు ఢిల్లీలో విద్యావ్యవస్థను నాశనం కావాలని కోరుకుంటున్నారు. ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్యను అందచేయాలని మనీవ్ జీ కలగన్నారు అని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు, తప్పుడు కేసులతో అటువంటి మంచి వ్యక్తిని అనేక నెలలుగా జైల్లో ఉంచారు. ఆయన్ను ఎందుకు కటకటాల వెనక్కి నెట్టారు? ఈ దేశంలో అనేక మంది దొంగలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయరు. మనీష్‌సిసోడియా పిల్లల కోసం పాఠశాలలు ఏర్పాట, నాణ్యమైన విద్యను అందిస్తున్నందున జైలుకు పంపారు. నాణ్యమైన విద్య కారణంగా ఆప్ ప్రచారంతో వాళ్లు విసుగు చెందారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఢిల్లీ స్కూళ్లను ప్రజలు మెచ్చుకుంటున్నారు అని మరోవైపు ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీష్‌సిసోడియాకు హైకోర్టు రెండు రోజుల కిందట బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. తీవ్రమైన నేరారోపణలు ఉన్నందున సాక్షులను ప్రభావితం చేయగలరని వ్యాఖ్యానించింది. తన భార్య అనారోగ్యం దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని సిసోడియా అభ్యర్థించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య వారి నివాసం లేదా ఆసుపత్రిలో ఒకరోజు ఆమెను కలవడానికి అనుమతించారు. మీడియాతో మాట్లాడవద్దని షరతులు విధించారు.

# ప్రపంచదేశాల్లో 69 కోట్లకు చేరిన వైరస్‌కేసులు

## 68.88 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 69 కోట్లకుపైగా కరోనా బాధితులుతంటే వారిలో 68.88 లక్షలమందిచనిపోయారు. మరో 37,696మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.24 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5654 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదు కాగా మరో 19.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా నమోదుకాగావారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 6028 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,259 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.14 కోట్లవరకూ ఉనానయి. మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదు కాగా వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా ఉన్నాయి.

# ఒడిశా రైలు దుర్ఘటన సిగ్నల్ వైఫల్యం వల్ల కాకపోవచ్చు!



భువనేశ్వర్, జూన్ 7: యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనకు గత కారణాలు ఏంటనేది తెలియరావట్లేదు. సిగ్నలింగ్ వ్యవస్థలో వైఫల్యం కారణంగానే ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుందని రైల్వే శాఖ సంయుక్త దర్యాప్తు నివేదికను విడుదల చేసిన విషయం విదితమే. అయితే ఈ దర్యాప్తు బృందంలో ఒకరైన ఓ సీనియర్ రైల్వే ఇంజినీర్ ఈ నివేదికను వ్యతిరేకించినట్లు తాజాగా తెలిసింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, అయినప్పటికీ అది లూప్‌లైన్‌లోకి వెళ్లిందని ఆ ఇంజినీర్ తెలిపారు. దీనికి సంబంధించిన డేటాలాగర్' రిపోర్ట్‌ను ఆయన ప్రస్తావించారు. ప్రమాదం తర్వాత ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేసేందుకు రైల్వేశాఖ ఐదుగురు సభ్యుల ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన అనంతరం వీరు ప్రాథమిక నివేదికను బయటపెట్టారు. మెయిన్‌లైన్‌లో నుంచి లూప్‌లైన్‌లోకి వెళ్లేందుకు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌కు సిగ్నల్ ఇచ్చారు. బహనగా బజార్ స్టేషన్‌కు చెందిన పాయింట్ నం.17ఎ రివర్స్ కండిషన్‌లో ఉంది. ఈ పాయింటో రివర్స్'లో ఉందంటే దాని అర్థం లూప్‌లైన్‌లోకి వెళ్లాలని! అదే ఈ పాయింటో నార్మల్‌లో ఉంటే రైలు మెయిన్‌లైన్ మీదుగానే వెళ్తుంది. దీంతో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లోకి వెళ్లి ఆగి ఉన్న గూడ్స్‌ను ఢీకొంది అని ఈ ప్యానెల్‌లోని నలుగురు సభ్యులు నివేదికలో పేర్కొన్నారు. ఈ ప్యానెల్‌లోని ఐదో వ్యక్తి అయిన సిగ్నల్ అండ్ కమ్యూనికేషన్స్ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఏకే మహంత మాత్రం మిగిలిన నలుగురి అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. 'పాయింట్ నం.17ఎను రివర్స్ కండిషన్‌లో సెట్ చేసి ఉందంటే నేను అంగీకరించను. డేటాలాగర్ రిపోర్ట్ ప్రకారం, ఈ పాయింటో నార్మల్‌లోనే ఉందని మా విభాగం పరిశీలనలో తేలింది. రైలు పట్టాలు తప్పిన తర్వాత ఈ పాయింట్ 'రివర్స్'లోకి మారిపోయి ఉంటుంది అని మహంత నివేదికలో అభిప్రాయపడ్డారు. రైల్వేల్లో డేటాలాగర్' అనేది మైక్రోప్రాసెసర్ ఆధారిత వ్యవస్థ. ఇది రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థను మానిటర్ చేసి, డేటాను భద్రపరుస్తుంది. అయితే తొలుత మహంత కూడా సిగ్నలింగ్ వైఫల్యం కారణంగానే ప్రమాదం జరిగిందంటూ ప్యానెల్‌లోని మిగతా సభ్యుల వాదనను అంగీకరించినట్లు తెలిసింది. ఆ తర్వాత అకస్మాత్తుగా తన అభిప్రాయాన్ని మార్చుకున్నట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ నివేదికపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మహంత వ్యాఖ్యలపై రైల్వే మంత్రిత్వ శాఖ అధికారులు స్పందించారు. 'ప్రాథమిక దర్యాప్తు సమయంలో విభిన్న విభాగాల ప్రతినిధుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. ఇది సాధారణమే. అయితే రైల్వే భద్రత కమిషనర్ దర్యాప్తు పూర్తయిన తర్వాత వాస్తవాలు బయటపడతాయి అని ఆ అధికారులు పేర్కొన్నారు. బహనగా బజార్ స్టేషన్ వద్ద షాలీమార్- చెన్నై కోరమాండల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలే మెయిన్‌లైన్‌లోకి వెళ్లడానికి సిబ్బంది గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, ఎందువల్లనో వెంటనే వెనక్కి తీసుకున్నారని రైల్వే ప్రాథమిక నివేదికలో తేలింది. దీంతో ఆ రైలు లూప్‌లైన్‌లోకి వెళ్లి అప్పటిగే అక్కడ ఆడి ఉన్న గూడ్స్‌రైలును ఢీకొట్టింది. ఆ తీవ్రతకు కోరమాండల్‌లోని కొన్ని బోగీలు ఎగిరి పక్కనున్న ట్రాక్కుపై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో దూసుకువస్తున్న బెంగళూరు-హౌవ్‌డా సూపర్‌ఫాస్ట్ రైలు వాటిని ఢీకొట్టి పట్టాలు తప్పింది. ఇదంతా క్షణాల్లో జరిగిపోవడంతో పెను విషాదం చోటు చేసుకుంది. అయితే ఈ సిగ్నల్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక ఉద్దేశపూర్వక చర్య ఏదైనా ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# 16 వేల మందికి గుండె ఆపరేషన్లు చేసిన డాక్టర్ గుండెపోటుతో మృతి

**గాంధీనగర్, జూన్7:** గుజరాత్‌లోని జామ్‌నగర్ ప్రాంతంలో ఆయనో ప్రముఖ కార్డియాలజిస్ట్. ఎన్నో వేల మందికి గుండె ఆపరేషన్లు చేశారు. అంతేకాదు గుండె జబ్బులపై నిత్యం



ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే ఆయన నిన్న అనూహ్యంగా గుండెపోటుతో మృతిచెందారు. జామ్‌నగర్‌లో 41 యేళ్ల డాక్టర్ గౌరవ్‌గాంధీ కార్డియాల జిస్టుగా సేవలంది స్తున్నారు. ఆ ప్రాంతంలో ఆయన గురించి తెలియని వారు లేరు. సుమారు 16 వేల మందికి పైగా రోగులకు ఆయన గుండె ఆపరేషన్లు చేశారు. కానీ ఆయన గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. డాక్టర్ గాంధీ మృతివార్త రోగులు, ఆసుపత్రి వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇటీవలి కాలంలో యువకులు, మధ్య వయస్కులు ఎక్కువగా గుండెపోటుతో చనిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటాన్నాయి. ఈ క్రమంలో జామ్‌నగర్ ప్రాంతంలో గుండెకు సంబంధించిన రోగాలపై డాక్టర్ గాంధీ నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన వద్ద చికిత్స పొందిన వారు గుర్తుచేసుకుంటున్నారు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రోజులానే డాక్టర్ గాంధీ ఆసుపత్రిలో తన పని ముగించుకుని ప్యాలెస్ రోడ్‌లో ఉన్న ఇంటికి చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. ఉదయం ఆరు గంటలకల్లా నిద్రలేచేవారని, ఆయన లేవకపోవడంతో ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆసుపత్రికి తరలించామని అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కుటుంబసభ్యులు వెల్లడించారు. డాక్టర్‌గాంధీ మృతి గురించి పలువురు సామాజిక మాధ్యమాల ద్వారా నివాళులు అర్పిస్తున్నారు. ఆయన గుండెపోటుతో చనిపోవడం దురదృష్టకరమని అంటున్నారు.

# కర్ణాటక ఆర్టీసీలో 50% పురుషులకు రిజర్వేషన్

**బెంగళూరు, జూన్ 7:** కర్ణాటకలోని ప్రభుత్వ ఆర్టీసీలో మహిళలకు ఉచితప్రయాణం ప్రకటించిన తర్వాత బస్సుల్లో పెరుగుతున్న రద్దీని పరిగణనలోనికి తీసుకుని ఆర్టీసి బస్సుల్లో 50శాతం పురుషులకు రిజర్వేషన్లుప్రకటించింది కర్ణాటక ఆర్టీసీ. ఎసి లగ్జరీ బస్సులు మినహాయించి ఇతర ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది.



అందులోభాగంగానే కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఈనెల 11వ తేదీనుంచే ప్రార:బించారు. ఆర్టీసికి మాత్రం నష్టాలు పెరగడం ఖాయం అన్న భావన వ్యక్తం అవుతుంది. పురుషులు టికెట్లు కొనుగోలుచేస్తున్నందున బస్సుల్లో 50శాతం సీట్లను పురుషులకు కేటాయిస్తున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. బస్సుల్లో సీట్లవెనక స్త్రీలకోసంఅని రాసినట్లు ఇపుడు కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు కేటాయించిన సీట్లకు స్టిక్కర్లను అతికిస్తున్నారు. బస్సులో పురుషులు లేకుండా ఆసీట్లు ఖాళీగా ఉంటేనే మహిలలు వాటిలో కూర్చోవచ్చు. పురుషులు వస్తే మాత్రం ఆసీటును ఖాళీచేసి వారిని కూర్చోరనివ్వాలి. కెస్సార్టీసీ బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, కళ్యాణ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లలో మహిళలకు ఉచితగా ప్రయాణించే సదుపాయం కల్పించారు. దీనివల్ల కర్ణాటక సర్కారుకు ఏడాదికి 4220 కోట్లు అవసరం అవుతాయి. ఆర్టీసీ కొత్తగా నాలుగువేలకుపైగా బస్సులను కొనుగోలుచేసింది. సుమారు 14 వేలమంది సిబ్బందినికూడా అదనంగా నియమించుకోవాల్సి వస్తోంది.

# ఖెర్సాను ముంచుతున్న ముప్పు!

**న్యూఢిల్లీ, జూన్7:** ఉక్రెయిన్‌లోని నోవా కఖోవ్కా డ్యాం దిగువ ప్రాంతాలు మెల్లగా జలమయం అవుతున్నాయి. దీంతో నీపర్ నది పరివాహక ప్రాంతంలోని 42,000 మంది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం నాటికి వరద తీవ్రస్థాయిలో రావచ్చని




అంచనావేసింది. వచ్చే 20 గంటల్లో ఖెర్సాన్‌లో మూడు అడుగుల మేరకు నీరు చేరవచ్చని భావిస్తున్నారు. మరోవైపు వరద నీరు మైఖోలోవ్‌లోని వంతెలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. యెల్జావెటికోవ్ అనే గ్రామంలోని వంతెన కూలిపోయింది. హాల్‌హన్సిక గ్రామంలోని వంతెన కొట్టుకుపోయింది. మరోవైపు ఈ డ్యామ్ దెబ్బతిని వరద రావడంతో దాదాపు ఏడుగురు ఆచూకీ గల్లంతైనట్లు రష్యా అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రష్యా ఆక్రమిత ప్రాంతాల్లోని 900 మందిని ఇళ్ల ఖాళీ చేయించి సురక్షిత స్థానాలకు తరలించారు. ఈ ఘటనపై రష్యా విదేశాంగశాఖ సనపందించింది. ఇది తీవ్రమైన మానవీయ, ప్రకృతి విపత్తుకు కారణమవుతుందని పేర్కొంది. ఉక్రెయిన్ దళాలు ఈ డ్యామ్‌పై భారీగా శతఘ్ని దాడి చేశాయని ఆరోపించింది. ఉక్రెయిన్‌లోని అతిపెద్దమైన కఖోవ్కా డ్యామ్ 30 మీటర్ల ఎత్తు, 3.2 కిలోమీటర్ల పొడవు ఉంది. దీని నిర్మాణం సోవియట్ నేత స్టాలిన్ సమయంలో మొదలై నికితా కృశ్చేవ్ సమయంలో పూర్తయింది. ఉక్రెయిన్‌కు మంచినీరు అందించే నీపర్ నదిపై దీనిని నిర్మించారు. ఈ డ్యామ్‌కు 2,155 చదరపు కిలోమీటర్ల రిజర్వాయర్ ఉంది. దీని నిర్మాణం కోసం 37,000 మందికి పునరావాసం కల్పించారు. ఈ రిజర్వాయర్‌లో 18 క్యూబిక్‌కిలోలీటర్ల నీరు నిలువు ఉంటుంది. ఈ రిజర్వాయర్ నుంచి క్రిమియా ద్వీపకల్పానికి, జపోరోజియా అణువిద్యుత్ కేంద్రానికి నీటి సరఫరా జరుగుతుంది. ఇక రిజర్వాయర్ ఎగువ భాగంలో దాదాపు 100 మైళ్ల పరిధిలోని ప్రదేశాలకు నీరు అందిస్తోంది.

వీటిలో రష్యాలోని ప్రదేశాలు కూడా ఉన్నాయి. ఇక అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించి ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పేమీ లేదని ఐఎఇఎ సంస్థ తెలిపింది. ప్రస్తుతం ప్లాంట్ వద్ద పరిస్థితిని ఆ సంస్థ నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ డ్యామ్‌లో అత్యల్పస్థాయి నీరు చేరినా అణువిద్యుత్ కేంద్రంలోని కూలింగ్ వ్యవస్థకు అవసరమైన నీటిని సరఫరా చేసే ఏర్పాటు ఉన్నాయన్నారు. క్రిమియాకు మరోసారి నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించుకొన్న తర్వాత కఖోవ్కా డ్యాం కాలువ నుంచి నీటిసరఫరాను ఉక్రెయిన్ నిలిపివేసింది. గతేడాది రష్యా సేనలు ఉక్రెయిన్‌ను ఆక్రమించుకొన్న తర్వాత క్రిమియాకు నీటి సరఫరానుపునరుద్ధరించారు. కానీ ఇప్పుడు డ్యాం దెబ్బతినడంతో మరోసారి ఆ ప్రాంతానికి నీటి ఎద్దడి తప్పేలా లేదు.

# డబ్బు కోసం పాక్ తిప్పలు

## అమెరికాలో రూజ్‌వెల్ట్ హోటల్ తనఖా



**ఇస్లామాబాద్, జూన్ 7:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ ఏ చిన్న ఆదాయ మార్గాన్ని వదులుకోవడం లేదు. అందుకోసం విదేశాల్లో ఉన్న ఆస్తుల్ని తనఖా పెట్టడం, లీజులకు ఇవ్వడం వంటివి చేస్తోంది. తాజాగా అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని ప్రముఖ రూజ్‌వెల్ట్ హోటల్‌ను అక్కడి స్థానిక నగరపాలక సంస్థకు మూడేళ్లపాటు లీజుకిచ్చింది. దీని ద్వారా 220 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొంద నుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పేరిట ఈ హోటల్ ప్రారంభించారు. అది 1924 నుంచి న్యూయార్క్‌లో మాన్‌హాట్టన్‌లో ఒక ల్యాండ్ మార్క్‌గా మారిపోయింది. దీనిని 1979లో పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ లీజుకు తీసుకుంది. తర్వాత కాలంలో దానిని కొనుగోలు చేసింది. 'ఈ లీజు ఒప్పందం వల్ల పాకిస్థాన్ ప్రభుత్వం 220 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది. ఈ ఒప్పందంలో భాగంగా 1,025 గదులు న్యూయార్క్ యంత్రాంగానికి లభిస్తాయి. ఒక్కోదానికి 210 డాలర్ల అద్దె లభించనుంది' అని రైల్వే, ఏవియేషన్ మినిస్టర్ ఖవాజా మీడియాకు వెల్లడించారు. ఈ హోటల్‌ను కరోనా మహమ్మారి కారణంగా 2020లో మూసివేశారు. వలసవచ్చిన వారికోసం ఈ యేడాది దీనిని తిరిగి తెరిచారు. గత కొద్దికాలంగా పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. రుణాలు పెరిగిపోయి ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అప్పులు గతేడాదితో పోలిస్తే ఈ యేడాది ఏప్రిల్‌కు 34.1 శాతం పెరిగాయి. దేశం అప్పులు మొత్తం రూ.58.6 లక్షల కోట్లకుచేరినట్లు తెలిపింది. ఇందులో దేశీయ అప్పులు రూ.36.5 లక్షల కోట్లు కాగా, విదేశీ అప్పులు రూ.22 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పాకిస్థాన్ రుణాలు ప్రతి నెలా 2.6 శాతం చొప్పున పెరుగుతున్నట్లు కథనం పేర్కొంది. విదేశీ మారక నిల్వలు అడుగంటాయి. అవి నెలరోజుల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని గణాంకాలను బట్టి తెలుస్తోంది. మరోపక్క ద్రవ్యోల్బణం 36.4శాతానికి పెరిగాయి.

## ఔరంగజేబు, టిప్పుసుల్తాన్‌పై వాట్సాప్‌లో పోస్టులు

# రణరంగంగా మారిన కొల్హాపూర్

**ముంబయి, జూన్7:** సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టులతో మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను కీర్తిస్తూ కొందరు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు. వీటిని ఖండిస్తూ హిందూ సంస్థలు, కొల్హాపూర్‌లో బంద్‌కు పిలుపునిచ్చి భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ క్రమంలోనే స్థానిక ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద నిరసనకారులు ఆందోళన చేశారు. అయితే పోలీసులు ఈ బంద్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. నిరసనవలన పోలీసులు అడ్డుకోవడంతో హిందూ సంస్థల కార్యకర్తలు రెచ్చిపోయారు. అక్కడే ఉన్న కొన్ని దుకాణాలు, వాహనాలను ధ్వంసం చేశారు. వాటికి నిప్పు పెట్టారు. దీంతో ఈ నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను పొగుడుతూ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పరిస్థితి చేయి జారిపోయింది. ఈ క్రమంలో శాంతిని నెలకొల్పేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్దనే కాకుండా కొల్హాపూర్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగినట్లు తెలుస్తోంది. కొన్ని సంస్థలు కొల్హాపూర్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా వారు శివాజీ చౌక్‌లో ఒక్క చోట చేరారు. అందులో కొంతమంది రాళ్లు విసరడం మొదలుపెట్టారు. దీంతో వారిని అడ్డుకునేందుకు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది అని కొల్హాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ మహేంద్ర పండిట్ తెలిపారు. కొల్హాపూర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీసు భద్రతను పెంచినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. కొల్హాపూర్‌లో నెలకొన్న పరిస్థితులపై పోలీసు ఉన్నతాధికారులతో తాను ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్లు సిఎం షిండే వెల్లడించారు. ఉద్రిక్తతలు చెలరేగిన వేళ మహారాష్ట్ర ప్రజలు శాంతితో మెలగాలని షిండే విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై విచారణ జరుగతోందని ఉద్రిక్తలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కొల్హాపూర్ పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి దేవేంద్రఫడ్నవీస్ తెలిపారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 214

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,92,094

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 214 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,094కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,57,379మంది కోలుకోగా 2831 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,884 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,405కి చేరగా, 80,20,681మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,548కి చేరింది. అందులో 68,33,175మంది కోలుకున్నారు. 71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,468కి చేరింది. అందులో 40,48,030మంది కోలుకున్నారు. 40,356మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,528కి చేరింది. అందులో 35,72,418మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

# మళ్లీ కాల్పులకు తెగబడుతున్న కుకీ మిలిటెంట్లు

**ఇంఫాల్, జూన్ 7:** మణిపూర్‌లో పరిస్థితి అదుపులో ఉందని, రెండుజాతుల వైరం సద్దుమణుగుతోందని మిలిటెంట్లు ఆయుధాలు అప్పగిస్తున్నారని అమిత్‌షా ప్రకటనచేసిన మూడురోజులకే మిలిటెంట్లు మళ్లీ కాల్పులకు తెగబడుతున్నారు. ఇప్పటివరకూ ఒక బిఎస్‌ఎఫ్ జవాను చనిపోగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. మణిపూర్ సమగ్రతకు ఏర్పాటుచేసిన సమన్వయకమిటీకి స్థానిక యువత ఆయుధాలు అప్పగించేందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కుకీ మిలిటెంట్లే ఈకాల్పులకు ఎక్కువ



తెగబడుతున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇచ్చిన హామీపై వారు నమ్మకంగా ఉన్నట్లు లేదు. దీనికితోడు అస్సాం రైఫిల్స్, ఇతర సెక్యూరిటీ సిబ్బంది నిస్తేజంగా ఉన్నారని, అందువల్ల మైటీ యువత కూడా ఆయుధాలు చేతపట్టక తప్పదని వారు పేర్కొంటున్నారు. కుకీ ఉగ్రవాదుల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని అమిత్‌ష ఆప్రకటించిన సంగతి తెలిసిందే. దీనితో ఇపుడు మణిపూర్‌లో కొత్తతరహా నిరసనలకు మైటీతెగ ప్రజలు ముందుకువస్తున్నారు. అమాయక ప్రజలను లక్ష్యంగాచేసకుని దాడులుచేస్తున్నారని, ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ ఈ ఆగడాలకు తెగబడుతోందని అస్సాం రైఫిల్స్ పరోక్షంగా కుకీ ఉగ్రవాద గ్రూపులకు సహకరిస్తోందని మైటీ ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. రెండోనెంబరు జాతీయ రహదారిని ప్రారంభిచేందుకు కేంద్ర రాష్ట్రాలు కృతనిశ్చయంతో ఉన్నాయన్నారు. మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ చెప్పిన వివరాలనుచూస్తే ఇప్పటివరకూ సాయుధ పోరాటానికి తెగబడుతున్న 40 మంది కుకీ ఉగ్రవాదులు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారని ప్రకటించారు. ఇంత జరుగుతున్నా మిలిటెంట్లు తమ కాల్పులను ఆపడంలేదు, ఆయుధాలను అప్పగించడంతేదు. బుధవారం కూడా మణిపూర్‌లోని వివాదాస్పద జిల్లాల్లో మళ్లీ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసులతోపాటు పారా మిలిటరీ దళాలు, అస్సాం రైఫిల్స్ వీరికి కట్టడిచేసేందుకు కృషిచేస్తున్నాయి.

08-06Pg6exHMNWJQE:Layout 1 6/8/23 12:40 AM Page 1



# కోనసీమలో సీఎం జగన్ - ఎమ్మెల్యే రాపాక ఇంట వివాహ వేడుకకు హాజరు



**అమలాపురం బ్యూరో, జూన్ 7, (ప్రభాతవార్త ):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించారు. రాజోలు శాసనసభ్యుడు రాపాక వరప్రసాదరావు ఇంట జరిగే వివాహానికి ఆయన హాజరయ్యారు. కత్తి మండ గ్రామంలోని ఎమ్మెల్యే రాపాక కుమారుని వివాహ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం నూతన వధూవరులు వెంకట్, శ్రీ తన్మయిలను ఆశీర్వదించారు. అదే వేదిక నుండి ప్రజలకు జగన్ అభివాదం చేస్తుండగా సమస్యలపై కొందరు వినతి పత్రాలు చూపారు. సెక్యూరిటీని పంపి ఆ వినతులను సేకరించాలని సీఎం ఆదేశించారు. మద్యాహ్నం 3.44 గంటలకు మలికిపురంలో హెలిప్యాడ్ వద్ద దిగిన ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. రోడ్డు మార్గం గుండా 4.20 గంటలకు మలికిపురం మండలంలోని కత్తిమండ గ్రామానికి విచ్చేసిన సీఎం మలికిపురం నుంచి సాయంత్రం 5.40గంటలకు బయలుదేరి వెళ్లారు. హెలిప్యాడ్ వద్ద సీఎం జగన్‌ను జిల్లాలోని ముఖ్య నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు కలిసి పలు అంశాలపై వివరించారు. సీఎం వెంట మంత్రులు జోగి రమేష్, పినిపే విశ్వరూప్, వైకాపా పార్లమెంటరీ అధ్యక్షుడు ఎంపి మిథున్ రెడ్డి, చీఫ్‌విప్ ప్రసాద్ రాజా, ఎంపిలు చింతా అనురాధ, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు.

# వినాయకునికి సంకటహార చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,జూన్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలను ఒక్కసారిగా దర్శించుకున్నంత భావం కల్గుతుంది. ఆలయంయంలో అడుగుపెట్టినప్పటి నుంచి ఏదో తెలియని తన్మయత్వం చోటు చేసుకుంటుంది. అంతేకాక ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి ప్రత్యేక పూజలు జరపటంతో భక్తుల కోలాహలం కనబడుతుంది.ఈ నేపథ్యంలో నెలకొక మారు నిర్వహించే పూజా కార్యక్రమాలకు కూడా ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది.ఈ నేపథ్యంలో బుధవారం సంకటహర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు,హోమాలు నిర్వహించారు.ఈ హోమాల్లో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వినాయకునికి పూజలు,హోమాలు, భక్తులకు వరాలు అవకాశం కల్గింది.



వినాయకునికి హోమాలు:భక్తుల సంబరాలు:

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి సెలవుల సందర్భంగా భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం సంకటహర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమా న్వితమైనది. ఈ ఆలయం మొక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది.

సంకట హర చతుర్థశి పూజలు:

శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటి దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపథ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ధ మైనది. బుధవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ' అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహర చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలనుసేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహర చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది.ఈ నేపథ్యంలో మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారథ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు.

ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.తరువాత పూర్ణాహుతి జరిపించారు. పూజలను శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లును సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృపా కటాక్షాలను అందుకున్నారు.

# 14 నుండి వారాహి యాత్ర ప్రారంభం

## - జనసేన జిల్లా ఇన్‌ఛార్జి పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 7 ప్రభాతవార్త:** ఎప్పుడెప్పుడా అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేయబోవు' వారాహి యాత్ర' ఈనెల 14 న అన్నవరం నుండి ఉభయ గోదావరి జిల్లాల్లో కొనసాగనుందని,వైసిపి పార్టీకి చెందిన పేటిఎం బ్యాచ్ మొత్తం డైపర్లను సిద్ధం చేసుకోవాలని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్ అన్నారు.బుధవారం స్థానిక అలిపిరి గరుడ విగ్రహం ముందు పవన్ చేయబోయే వారాహి యాత్రకు చెందిన పోస్టర్లను డా॥హరిప్రసాద్ ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి,జనసైనికులతో కలిసి ఆవిష్కరించి, యాత్ర విజయవంతం కావాలని కోరుతూ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో భాగమే ఈ వారాహి యాత్ర అని అన్నారు.గత నాలుగేళ్లుగా ప్రజలు ఈ రాష్ట్రంలో వైసిపి పాలనలో నిత్యం నరకం అనుభవిస్తున్నారు.ఈ నరకం నుండి విముక్తి పొందాలంటే..పేదల పక్షపాతి అయిన పవన్ అధికారంలోకి రావాలని వారు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు.వాస్తవానికి ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యం ప్రజల మనోభావాలను గౌరవిస్తూ,వారు పడుతున్న కష్టాలు,ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికేనని ఆయన వివరించారు.వారాహి పాదయాత్ర మొదలైన తరువాత చాలామంది వైసిపి నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యంగా పేటిఎం బ్యాచ్‌కు తడిచిపోవడం ఖాయమని,అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్,పేర్ని నాని,కొడాలి నాని లాంటి వారు డైపర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు.14వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడపబోతున్నారని,ప్రజల నుండి పవన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వారాహి యాత్రను అడ్డుకోవాలని చూస్తే.. తొక్కుకుంటూ వెళతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు ఆకేపాటి సుభాషిణి,రాజేష్ యాదవ్, కీర్తన, ఆనంద్, లక్ష్మి,చందన,దుర్గ, సుమన్‌బాబు, బాటసారి, మనోజ్, సుమన్, హేమంత్, మోహన్,హిమవంత్, సాయిదేవ్,మణి,తదితరులు పాల్గొన్నారు.



వారాహి యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డా॥హరిప్రసాద్,తదితరులు

# రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తాం

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని, రానున్న వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందిస్తామని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు గ్రామంలోని కాచవరం ఛానల్ సప్లై కాల్వ పూడికతీత పనులను బుధవారం ఉదయభాను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టిసారించారన్నారు. రూ.15.35 లక్షలతో కాచవరం కాల్వ పూడికతీత పనులు చేపట్టామని, రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పంటకాల్వల ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగానే మునేరు ఛానల్ అభివృద్ధికి రూ.4.20 లక్షలు, పెనుగంచిప్రోలు బ్రాంచి కెనాల్‌కు రూ.2.74 లక్షలు, రెబ్బవరం బ్రాంచ్‌కెనాల్‌కు రూ.1.58 లక్షలు, జగ్గయ్యపేట పట్టణంలోని ఎర్రకాల్వ, వేపలవాగు అభివృద్ధికి రూ.40 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. కాగా పెనుగంచిప్రోలు మండలం కొల్లికుళ్ళ గ్రామంలో రూ.10.95 లక్షలతో ఆధునీకరించిన సొసైటీ భవనాన్ని ప్రారంభించి, నిర్మించిన ప్రహరీని ఆయన పరిశీలించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పలు సొసైటీల అధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.



కాచవరం ఛానల్ కాల్వ పూడికతీత పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

# జూలై 15 లోపు దళితుల సమస్యలు పరిష్కరించాలి

## లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన

### - సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను జూలై 15 లోపు పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని' సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేంద్రబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బుధవారం స్థానిక బాలాజికాలనీలోని అంబేద్కర్ భవన్ నందు సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ జోన్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన అధ్యక్షతన కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఈ నిర్ణయాల గురించి ఆయన మీడియాకు వివరించారు. ఇందులో 2014 నుండి ఇప్పటి వరకు గత ప్రభుత్వ హయాంలో, అలాగే ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో గరగపర్రు, రాపూరు, పెదగొట్టిపాడు, అగిరిపల్లి తదితర ప్రాంతల్లో ఎస్సీల మీద అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు.ఈ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్య పథకంలో కొత్తగా ప్రవేశపెట్టిన సార్వత్రిక విదేశీ విద్యా పథకంలో ఎస్సీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతున్నందున కొత్త విధానాన్ని రద్దు చేసి,పాత విధానాన్నే కొనసాగించాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో ముద్దాయిల అరెస్టును నిరోధిస్తున్న ఎస్సీ/ఎస్టీ పోఢ్ యాక్ట్ 41(ఎ)ను సిఆర్‌పిసి నుండి మినహాయించాలన్నారు.దళితుల భూములను అక్రమంగా కబ్జా చేస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై త్వరితగతిన విచారణ చేయడానికి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ప్రభుత్వం వెనక్కు తీసుకున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ భూమి కొనుగోలు పథకాలను వెంటనే పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర యూత్ వింగ్ పనీంద్ర,కార్యదర్శి టిఎస్.చిరంజీవి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి సుధాకర్,జిల్లా క్రమశిక్షణ విభాగం అధ్యక్షుడు ఆర్కే.రాధాకృష్ణ,తిరుపతి నియోజకవర్గ అధ్యక్షుడు పున్నాక సురేష్,యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు చెన్న కేశవులు,మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల,తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేంద్రబాబు

# మంచినీటి సరఫరాకు నాలుగు రోజులపాటు బ్రేక్

## యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్న పైపులైన్, వాల్వ్ మరమ్మతులు

**జగ్గయ్యపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో రక్షిత మంచినీటి సరఫరాకు అంతరాయం వాటిల్లింది, మండు టెండల్లో నాలుగు రోజులపాటు పట్టణంలోని పలు ప్రాంతాలకు మంచినీటి సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌లో కలెక్షన్ వెల్ పక్కనేగల వాటర్ వాల్వ్ శిధిలావస్థకు చేరి పగుళ్ళివటంతో పట్టణంలోని రిజర్వాయర్లకు మంచినీటి సరఫరా మంగళవారం నుండి ఆగిపోయింది. ఇప్పటికే నీటితో నిండివున్న రిజర్వాయర్ల నుండి కొన్ని ప్రాంతాలకు మంగళ, బుధ వారాల్లో నీటిని సరఫరాచేశారు. అన్‌సర్వ్‌డ్ ఏరియాలను గుర్తించి అక్కడకు వాటర్ ట్యాంక్‌ను పంపుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ డి భూషణం విచ్చేసి హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌లో యుద్ధప్రాతిపదికన జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్రతో కలిసి పరిశీలించారు. ఈక్రమంలో ముక్త్యాల రోడ్‌లోని పెట్రోల్ బంక్ పక్కనగల శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం ఎదురుగా ప్రధాన రహదారి పక్కనే గల వాల్వ్ పూర్తిగా బురదనీటితో నిండివుండటం, వాల్వ్ ప్యాకెన్లు లీక్ అవుతుండటాన్ని గమనించిన చైర్మన్ ఇంజనీరింగ్ అధికారులు సత్వరమే ఈవాల్వ్ లీకేజ్‌ని అరెస్ట్ చెయ్యాలని, లేకుంటే ప్రధానపైపులైన్‌లోకి దీని వలన కలుషిత నీరు చేరుతోందని అన్నారు. అధికారులు కూడా ఈపనులు కూడా యుద్ధప్రాతిపదికన చేస్తామన్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి పూర్తిస్థాయి మంచినీటి సరఫరా చెయ్యాలని చైర్మన్ ఇంజనీర్లను ఆదేశించారు. పట్టణ పౌరులు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. కాగా ఈకార్యక్రమాల్లో కౌన్సిలర్ కొలగాని రాము, వైసిపి నాయకులు కాశీ కిషోర్, కన్నమాల శామ్యూల్ కూడా పాల్గొన్నారు. కాగా పట్టణంలోని ఆకులవారి వీధి, మార్కండేశ్వరాలయ వీధి,అయ్యప్పస్వామి ఆలయం వద్ద నిర్మించే రోడ్డు పనులను చైర్మన్ రాఘవేంద్ర ప్రారంభించారు. ఈకార్యక్రమాల్లో కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, వైసిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, శ్రీనివాస్, మునిసి శివ తదితరులు పాల్గొన్నారు.



వాల్వు మరమ్మతు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఇఇ డి భూషణం, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, ఏఇ హనుమంతరావు, కౌన్సిలర్లు.

# త్రయోదశి నుండి పౌర్ణమి వరకు శాకంబరి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 7, ప్రభాతవార్త** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా బుధవారం



చిన్న రాజగోపురం ప్రాంగణంలో ఉన్న లక్ష్మీ గణపతి వారల సన్నిధిలో వేద పండితులచే స్వామి వారికి అభిషేకం, పూజ మరియు మంత్రహవనం వైభవంగా నిర్వహించడమైనది. ఈ హోమ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక సిబ్బంది, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది మరియు విశేషంగా భక్తులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ పి.సంపత్ కుమార్ అమ్మవారి దర్శనం, వేదపండితుల ఆశీర్వచనం, ప్రసాదం, శేషవస్త్రం స్వీకరణ అనంతరం సంకష్ట హర గణపతి హోమములో పాల్గొన్నారు.

- ఆషాడ మాస శాఖాంబరి ఉత్సవాలు :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆషాఢ మాస శాఖాంబరి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జులై 1 శనివారం ఉదయం 8.30గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాదన, అంకురార్పణ, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 2 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండప పూజ హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 3 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాఖాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు.

- వినియోగంలో లేని బంగారం గోల్డు బాండ్ల స్కీమ్‌లోకి మార్పిడి :

శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో హుండీల ద్వారా వచ్చిన మిశ్రమ బంగారం, నిరుపయోగంగా ఉన్న బంగారు వస్తువులు, అలంకారమునకు వినియోగించని బంగారు ఆభరణాలను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము గోల్డు బాండు స్కీము రూపములో మార్చుటకు కమిటీ ఏర్పాటు చేసి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, రీజనల్ జాయింట్ కమీషనర్, మల్టీజోన్-1, దేవదాయ శాఖ రాజమహేంద్రవరం ఎంవి సురేష్ బాబు,జ్యుయలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ దుర్గాభవానీ, ప్రధాన అర్చకులు ఆర్ శ్రీనివాస శాస్త్రి, పర్యవేక్షకులు కె.శ్రీనివాసరావు, ఆలయ గోల్డ్ అప్రైజర్ డి.షమ్మి, ఎస్‌పిఎఫ్ సిబ్బంది సమక్షములో బంగారు వస్తువులను అప్రైజ్‌మెంట్ చేసి బంగారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీనగర్, విజయవాడ వారికి గోల్డు బాండు స్కీము నిమిత్తం అప్పగించడమైనది.

# రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపుతాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త:** రాయలసీమకు పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపుతామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. బుధవారం కడప నగరంలోని చిన్నచౌకు బైపాస్‌లో ఏర్పాటు చేసిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుంచి ఒక్క పరిశ్రమ కూడా రాయలసీమకు రాలేదని నిరుద్యోగ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఆయన తెలిపారు. రాయలసీమ ప్రజలపై ఒక బాధ్యత పెడుతున్నానని వైసీపీ ఎమ్మెల్యేలను 40 మందికి పైగా గెలిపించారని అదే విధంగా రాబోయే ఎన్నికల్లో టీడీపీ తరపున అదే సంఖ్యతో టీడీపీ ఎమ్మెల్యేలను గెలిపించాలని ఆయన కోరారు. తెదేపా చిత్తశుద్ధితో పని చేస్తుందని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని రకాలుగా అన్ని వర్గాల ప్రజలు చాలా నష్టపోయారని సూచించారు. కర్నూలుకు లక్ష్మారి గ్రామం చెందిన రైతు జెట్టి వీరేష్ తమ గ్రామాల్లో వేసి ఇళ్లకు తాళాలు వేసి పని కోసం పట్టణాలకు వెళ్తున్న పరిస్థితి వచ్చిందని వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ వాటికి సరైన నీటి వసతి లేక వలస వెళ్లాల్సి వస్తోందని పక్కనే తుంగభద్రా నది పారుతున్నా ప్రయోజనం లేదని మంత్రాలయం నియోజకవర్గంలో నిరుద్యోగ వ్యవస్థ ఎక్కువగా ఉందని ఉపాధి కల్పించాలని కోరగా అందుకు బదులుగా లోకేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుస్తుందని లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అదే విధంగా కూలీలను వలస కూలీలకు ఫుల్‌స్టాప్ పెడతామని పని కల్పిస్తామన్నారు. ప్రొద్దుటూరు ననియోజకవర్గం నుంచి భర్త చనిపోయిన గౌరీ అనే మహిళ తన భర్త ఉద్యోగం కావాలని వెళ్లగా ఎమ్మెల్యే రూ.5లక్షలు డిమాండ్ చేశారని ఇచ్చే స్థితి లేక తమ కుటుంబం రోడ్డు మీద పడిందని మొర పెట్టుకోగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ విధంగా రాయలసీమలోని ప్రతి నియోజకవర్గం నుంచి వవారు పడుతున్న ఇబ్బందులు, సమస్యలు తెలిపారు. అందుకు బదులుగా నారా లోకేష్ ఇచ్చేది వచ్చేది తెదేపా ప్రభుత్వంలో అని అన్ని రకాల వర్గాల ప్రజలకు, అందరికీ న్యాయం చేస్తామని టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాడిన వారిపై హత్యలు చేయడం వారిపై కేసుల్లో ఇరికించి జైలుకు పంపడం ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పిస్తామని మధ్యధలారులు లేకుండా ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తుందని సూచించారు. రాయలసీమలో ప్రజల కన్నీరు తుడిచి పెద్దఎత్తున ప్రాజెక్టులు, పరిశ్రమలు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యులు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, హరిప్రసాద్, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడినడ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మధ్యప్రదేశ్ ఆదివాసి యువజన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** బిఆర్ఎస్ పార్టీలోకి మధ్య ప్రదేశ్ నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ సామా జిక కార్యకర్త మధ్యప్రదేశ్‌లో సంచలనం రేపిన వ్యాపమ్ స్కామ్‌ను వెలుగులోకి తెచ్చిన ఆనంద్‌రాయ్ బుధవారం ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ అధినేత కెసిఆర్ వీరిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంద్‌రాయ్ ఆర్‌టిఐ,ట్రైబల్ రైట్స్ యాక్టివిస్టుగా ప్రజల ఆదరాభిమానాలు పొందారు. సామాజిక కార్యకర్తగా వీరికి ప్రజల్లో మంచి పట్టు ఉన్నది. మధ్యప్రదేశ్‌లో గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న' జై ఆదివాసి యువశక్తి సంఘటన్' అనే ప్రముఖ గిరిజన హక్కుల వేదిక బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జై ఆదివాసి యువశక్తి సంఘటన్ ప్రస్తుత అధ్యక్షుడు లాల్‌సింగ్ బర్మన్, పంచం భీల్, అశ్విన్ దూబె,గాజీరామ్ బడోలే, కైలాశ్ రాణా తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు మానవీయ కోణంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల అభివృద్దే ధ్యేయంగా కొనసాగుతున్నాయని జెఏవైఎస్ ఫౌండర్ విక్రమ్ అచ్చాలియా తెలిపారు. 75ఏళ్ల స్వతంత్ర్య భారత దేశంలో పేదలు,వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీల ఆకాంక్షలు నెరవేరలేదని బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నారనే విశ్వాసం దేశ వ్యాప్తంగా కలుగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశ ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా బిఆర్ఎస్ ఎదుగుతున్నదన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జాయ్స్ జాతీయ అధ్యక్షుడు లోకేష్ ముజాల్దా, వుమన్ ఇంచార్జ్ సీమా వాస్కెలె,మధ్యప్రదేశ్ అధ్యక్షుడు రాందేవ్ కకోడియా పాల్గొన్నారు. తమ ఆత్మగౌరవ ఐక్యతకు ప్రతీక అయిన వారి సంస్థ జెండాను అధినేత సిఎం కెసిఆర్‌కు జై ఆదివాసి యువజన శక్తి వ్యవస్థాపకుడు విక్రమ్ అచ్చాలియా,ఇతర సభ్యులు కప్పారు.

# ఆయిల్ ట్యాంకర్ బోల్తా.. భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, జూన్7 ప్రభాతవార్త:** మెహిదీపట్నం,మాసాబ్‌ట్యాంక్ రూట్‌లో ట్రాఫిక్ జామ్ అయింది. బుధవారం ఓ ఆయిల్ ట్యాంకర్ ఈ రహదారిలో బోల్తాపడడంతో ట్యాంకర్‌లోని ఆయిల్ అంతా రోడ్డుపై పడిపోయింది. దీంతో వాహనాలు జారిపోవ డంతో పలుప్రమాదాలకు దారితీసింది. దీంతో వాహనాలు అన్ని రోడ్డు పక్కగా వెళుతుండడంతో ట్రాఫిక్ మొత్తం జామ్ అయింది.

ఉదయం కార్యాలయాలకు వెళ్లే సమయం కావడంతో ఒక్కసారిగా వేలాది వాహనాలు రోడ్లపైకి రావడంతో, ఐదు కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అయింది. మెహదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్, మెహదీపట్నం, గచ్చిబౌలి రూట్‌లలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పోలీసులు రంగంలోకి దిగినా కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. రోడ్డుపై పడిన ఆయిల్‌పై ఇసుక, మట్టి వేసినా కూడా వాహనాలు జారుతుండడంతో నిదానంతంగా తమతమ గమ్యస్థానాలకు వెళ్లారు. ఉదయం 8,9 గంటలకు ఇళ్ళ నుంచి బయలుదేరిన వాహనదారులు, ఉదయం 11 గంటల వరకు కూడా కార్యాలయాలకు చేరుకోని పరిస్థితి ఏర్పడింది.

## రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి



ఇచ్ఛాపురం, జూన్ 7, ప్రభాతవార్త

రైతులకు రాయితీపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వరి, పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేశారు.కార్యక్రమంలో జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, వ్యవసాయాధికారి శ్రీదేవి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ దక్కత నూకయ్యరెడ్డి, లోపింటి దుర్యోధన, బాకి లక్ష్మినారాయణ, ఉప్పాడ రాజారెడ్డి, నీలాపు ఢిల్లీ, పాపయ్య, కేదారి, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ రోగికి ఆర్థిక సహకారం



కవిటి, జూన్ 7, ప్రభాతవార్త

మండలం జగతి గ్రామానికి చెందిన లక్కోజి మల్లేశ్వరరావు కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. సర్పంచ్ పూడి వరప్రసాద్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సోంపేటకు చెందిన వైశ్యరాజు వెంకన్నలు ఆర్థిక సహకారం అందించారు.

## బలసలరేవు వంతెన నిర్మాణంతో ప్రజా రవాణాకు మోక్షం

### -87 కోట్ల నిధులతో పనులు ప్రారంభం -పనులు పరిశీలించిన స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, జూన్ 7, ప్రభాతవార్త

దశాబ్దాల కాలం నాటి చిరకాల వాంఛ అయిన బలసలరేవు వారధి నిర్మాణంతో ఆముదాలవలస, సంతకవిటి మండలాల మధ్య రాకపోకలు సులభతరం కానుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాంఅన్నారు. బుధవారం సంతకవిటి మండలం నాగావళి నది పరివాహక సరిహద్దు గ్రామమైన వాల్తేరు వైపు జరుగుతున్న పరిశీలన కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమదాలవలస మండలం ఇసకలపేట, సంతకవిటి మండలం వాల్తేరు గ్రామాల మధ్య నాగావళి నదీ పరివాహక ప్రాంతంలో బలసలరేవు వారధి నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఈ మేరకు 87 కోట్ల రూపాయల నిధులను 480 మీటర్ల పొడవుతో 12.5 మీటర్ల వెడల్పుతో రూ.40.22 కోట్లు అంచనాలతో వారధి నిర్మాణం జరగనుందని అన్నారు. వాల్తేరు వద్ద 770 మీటర్లు, ఇసుకలపేటవద్ద 920 మీటర్లు బ్రిడ్జకు అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం 13.191 ఎకరాల భూసేకరణకు అవసరమన్నారు. అత్యాధునిక పరికరాలతో వారధి నిర్మాణం పూర్తి కానుందన్నారు. బ్రిడ్జి నిర్మాణంకు తోడ్పాటు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికిఆయన కృతజ్ఞతలు తెలిపారు. బలసలరేవు వారధి నిర్మాణం కొన్ని తరాల నుంచి ఈ ప్రాంత ప్రజానీకం యొక్క చిరకాల వాంఛ అని తెలిపారు. తాను మంత్రిగా ఉన్న రోజుల్లో దీని నిర్మాణానికి చర్యలు చేపట్టినప్పటికీ, ఎన్నికల కోడ్ అప్పట్లో అమల్లోకి రావడంతో ప్రతిపాదన మరుగున పడిందన్నారు. అప్పటిలో దీని నిర్మాణానికి 10 కోట్లు అవసరం అయ్యాయన్నారు. మహాసంకల్పయాత్ర సందర్భంలో బలసలరేవు నిర్మాణానికి సిఎం అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. గడచిన ఎన్నికల ప్రచారానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ ఈ ప్రాంతానికి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వంతెన లేక ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, పడుతున్న బాధలను విపులంగా సిఎం జగన్మోహన్‌రెడ్డికి వివరించానన్నారు. వంతెన లేకపోవడం వలన విద్య, వైద్య, వ్యవసాయపరంగా వందలాది మంది ప్రజానీకం ఎదుర్కొంటున్న ఇక్కట్లను గుర్తించారన్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో రహదారులు భవనాల శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్మాణ వ్యయంపైన, మట్టి నమూనాల సేకరణ జరిగిందన్నారు. పరిపాలన వారధి నిర్మాణం పూర్తయితే రైతుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తుందని, భూముల ధరలకు డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. రోడ్డు పక్కన వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమదాలవలస, శ్రీకాకుళం, పొందూరు, పాలకొండ, జి.సిగడాం, సంతకవిటి మండలాల ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. వేలాది మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస, పొందూరు,సంతకవిటి మండలాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో తీవ్రగాయాలు



ఆముదాలవలస, జూన్ 7, ప్రభాతవార్త

మండలంలోని నిమ్మతొర్లువాడ గ్రామానికి చెందిన సూర్యనారాయణ (62) అనే వ్యక్తిపై బుధవారం కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. సూర్యనారాయణ యధావిధిగా గ్రామంలోని నాగావళి నదికి స్నానానికి వెళ్లగా పదుల సంఖ్యలో కుక్కలు దాడి చేశాయి. నదికి అవతల వైపు ఆనుకుని ఉన్న చిత్తారపురం గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులు దాడిని గమనించి సూర్యనారాయణను రక్షించారు. అప్పటికే తీవ్రంగా గాయపడి రక్తస్రావం కావడంతో స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేశారు. 108 వాహనం రాకపోవడంతో షేర్ ఆటో సహాయంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు చెబుతున్నారని కుటుంబీకులు తెలిపారు.

## గడపగడపకు వైకాపా



కంచిలి, జూన్ 7, ప్రభాతవార్త

కంచిలి 1లో గడపగడపకు వైకాపా కార్యక్రమం బుధవారం జరిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలపై వివరిస్తూ ఇంకా పథకాలు అందని వారికి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు పూర్తిస్థాయిలో ప్రజలకు ఇస్తున్నారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, వైకాపా మహిళా నాయకులు దుబ్బ భారతి, వార్డు మెంబర్ నల్లాన జోగేశ్వరరావు చౌదరి, పంచాయతీ కార్యదర్శి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ



కంచిలి, జూన్ 7, ప్రభాతవార్త

మండలం మండపల్లి సచివాలయం పరిధిలో రైతులకు విత్తనాల పంపిణీ జరిపారు. బుధవారం మండపల్లి సచివాలయంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు చేతుల మీదుగా పచ్చిరొట్ట విత్తనాలు 50శాతం సబ్సిడీతో రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె అధ్యక్షులు లక్ష్మేశ్వరపాత్రో, సర్పంచ్ ప్రతినిధి మాదిన ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరుస్తున్న గణిత అవధాని



కంచిలి, జూన్ 7, ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని, ఉపాధ్యాయుడైన మద్దు తిరుపతిరావు పోన్నుకుర్చు పై 150 సంవత్సరాల కేలండర్‌ను తయారు చేయడం అబ్బురపరిచింది. తిరుపతిరావు మాస్టారు గణితంలో నిర్వహిస్తున్న ఎన్నో వినూత్న కార్యక్రమాల్లో ఈ క్యాలెండర్ తయారు చేసి అందరికీ అర్థమయ్యే రీతిలో వేయడం ఆశ్చర్యపరుస్తుంది. 1925 నుంచి 2076 సంవత్సరం వరకు తయారు చేసిన ఈ క్యాలెండర్‌ను మూడు విభాగాలుగా విభజించారు. మొదటి విభాగంలో సంవత్సరాలు, 2వ విభాగంలో నెలల పేర్లు, వాటి కోడ్స్,3వ విభాగంలో వారాల పేర్లు తేదీలను లిఖించారు.

## ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 పరీక్షలు

### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ఎం.నవీన్

శ్రీకాకుళం, జూన్ 7, ప్రభాతవార్త

పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్ 1 పరీక్ష ఏర్పాట్లను బుధవారం ఉదయం స్థానిక మహిళ డిగ్రీ కళాశాలను ట్రైని కలెక్టర్ రాఘవేంద్రమీనతో కలిసి ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మేరకు పరీక్ష నిర్వహణ సరళిని పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిపక్కడుండిగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆటంకాలకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలను ఇతరులకు అనుమతించరాదని, అభ్యర్థులు తప్ప మిగిలిన ఎవరు కూడా పరీక్ష కేంద్రాల ఆవరణలో ఉండకుండ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రానికి అనుమతించరాదని తెలిపారు. అనంతరం విజువల్ హ్యాండీక్రాఫ్ట్ వారి ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీరాములునాయుడు నేటి పరీక్షకు 353 సభ్యులకు పరీక్షకు ఏర్పాట్లు చేయగా 282 మంది అభ్యర్థులు హాజరైనట్లు వివరించారు.

## భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంపై నియోజకవర్గస్థాయి విస్తృ సమావేశం



కొత్తూరు, జూన్ 7, ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మాతలలోని కలమట క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జూన్ 10వ తేదీ నుంచి ప్రారంభించనున్న భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంపై పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ మేరకు పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి నియోజకవర్గ పరిశీలకులు కరణం శివరామకృష్ణ తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగరిలు భవిష్యత్ గ్యారెంటీ విస్తృతస్థాయి వర్గాల వేదికలో పాల్గొని భవిష్యత్‌గ్యారెంటీ పోస్టర్ ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మాట్లాడుతూ ఐదు కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు మొదటి విడత పార్టీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. సదరు మేనిఫెస్టో ద్వారా ప్రజల జీవితాలు సుఖ సంతోషాలతో ఆనందంతో ఉండేందుకు వీలుగా ఉన్నాయన్నారు. అలాగే ఎన్టీఆర్ శతజయంతి మరియు మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు తెదేపా నేతలు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## ధ్యానంతో మనోవికాసం పొందగలం



నరసన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త

నేటి ఆధునిక యుగంలో మానవుడు ఉన్నత శిక్షరాలను అధిరోహించినప్పటికీ మానసిక ప్రశాంతత లేకపోవడం తో అనేక ఒత్తిడిలకు గురవుతున్నారని విశాఖపట్నంకు చెందిన యోగా గురువు లక్ష్మి తెలిపారు. బుధవారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాల యంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుప్రాయంలోనే ధ్యానాన్ని అలవర్చుకోగలిగితే భవిష్యత్తులో ముఖ్యంగా పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించడం జరుగుతుందని ధ్యానంతో ఒత్తిడి తగ్గుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయాధికారి ఛాయారతన్, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపురంలో శుభ్రం చేసిన మంచినీటి బావి



సంతబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ కళింగపట్నం లక్ష్మిఅప్పారావు ఆధ్వర్యంలో బుధవారం మంచినీటి బావిని బాగు చేయించారు. గ్రామంలో ఉన్న ఏకైక మంచినీటి బావిలో నీరు గత కొద్ది రోజులుగా చెడు వస్తుంది. ఈ విషయం గ్రామస్తులు సర్పంచ్ దృష్టిలో పెట్టగా మోటారు ద్వారా బావిలోని నీటిని తోడించి క్లోరినేషన్ చేశారు. దీంతో గ్రామస్తులు తాగునీటి సమస్య తీరిందని ఆనందం వ్యక్తం చేశారు.

## జీడి పంటకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలి



మందస, జూన్ 7, ప్రభాతవార్త

ఉద్దానం, గిరిజన ప్రాంతంలోని రైతులు కొన్ని దశాబ్దాల క్రితం నుంచి సుమారు30 మండలాల్లో 45వేల హెక్టార్లలో జీడి పంటను పండిస్తున్నా రు.75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా ఉద్దానం జీడి రైతులు కోసం సరైన రీతిలో పట్టించుకోలేదు. కానీ మన సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదా నాయకుడిగా ఉండి తిత్లీ సమయంలో నష్టపోయిన ఉద్దానం జీడి రైతుల తోటల్లో పాదయాత్ర చేసి నేరుగా రైతులు కష్టాలు తెలుసుకుని సిఎం అయిన మరుక్షణమే ప్రతి గ్రామ సచివాలయంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ఏటా రైతు భరోసా డబ్బులను నేరుగా రైతు అకౌంట్‌లో జమ చేయడం, పిఎసిఎస్ సొసైటీలు ద్వారా పంట రుణాలు ఇవ్వడం, వ్యవసాయ ఆధారిత రుణాలు తక్కువ వడ్డీకి ఇవ్వడం, తిత్లీ బాధిత రైతులకు పెంచిన పరిహారం కింద 119 కోట్లు రూపాయలు ఇవ్వడంతో పాటు జీడి మొక్కలను ఇవ్వడం జరిగింది.రైతు భరోసా కేంద్రంలో హార్టికల్చర్ అసిస్టెంట్‌గా ఒక ఉద్యోగికినియమించడం, రైతు ఆధారిత వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్లు, రోటేవేటర్లు, స్ప్రే మిషన్లును 40శాతం సబ్సిడీతో ఇవ్వడం,రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు ఇవ్వడం, క్షేత్రస్థాయిలో జీడి తోటల్లో పర్యటన చేసి రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన కలిపంచి ఏ సమయంలో ఏ మందులు వాడాలో చెప్పడం జరుగుతుంది. వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ లక్ష్మణ్ తెలిపారు. ఇలా అన్ని విధాలుగా సిఎం జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయశాఖ గోవర్ధన్‌రెడ్డి ఆదుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వినతిపత్రం లక్ష్మణ్ సమర్పించారు.

## గ్రంథాలయాల్లో క్విజ్ పోటీలు



సంతబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

మండల పరిధిలోని సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో బుధవారం క్విజ్ పోటీలు పెట్టారు. దాదాపు 55 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈపోటీలను గ్రంథాలయాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో సురేష్, నారాయణ, ఉమామహేష్ నిర్వహించారు. నౌపడ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని బి.రూపావతి ఆధ్వర్యంలో జి.వెంకటేష్ విద్యార్థులకు కోడింగ్, డీకోడింగ్ నేర్పించారు.

## ప్రజాక్షేత్రంలో దివంగత ఎంపీ బొడ్డేపల్లి ఒక రాజకీయ లెజెండ్


### అతని సేవలు, చేసిన అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్థాయి - ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, జూన్ 7, ప్రభాతవార్త

ప్రజాక్షేత్రంతో ప్రజల కోసం అనునిత్యం పాటుపడే నేతలు ప్రజల మదిలో చిరస్థాయి గా, చిరంజీవిగా నిలిచిపోతారని, ఇందుకు దివంగత ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. వెనుదిర గని, అలుపెరగని మహానేతగా స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావును సభాపతి తమ్మినేని అభివర్ణించారు. స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా దివంగత ఎంపీ స్వగ్రామం అక్కులపేట గ్రామంలో శత జయంతి ఉత్సవాల్లో సభాపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అతిథులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించారు. ఈసందర్భంగా శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇను మడింప చేశారన్నారు. జిల్లా అభివృద్ధితో పాటు, నియోజకవర్గ అభివృద్ధిలోనూ రాజగోపాలరావు కృషి మరువ లేనిదన్నారు. జిల్లాకు వంశధార ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆద్యుడు, ఆరాధ్యుడు బొడ్డేపల్లి రాజగోపాలరావుని స్పీకర్ పేర్కొన్నారు. ఆయన ఆదర్శ రాజకీయ జీవితం రాబోయే తరాలకు ఆదర్శం కావాలన్నారు. బి.ఆర్.ఆర్ శతజయంతి ఉత్సవాల వేడుకల నిర్వహణకు అనుమతులు కోరిన వెంటనే ప్రభుత్వం తరపున శతజయంతి ఉత్సవాలు చేయడానికి అనుమతులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సభాపతి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. బొడ్డేపల్లి రాజగోపాలరావు అందరివాడని కొనియాడారు. రాజ గోపాలరావు అనగానే అందరి హృదయాల్లో ఒక మంచి గుర్తింపు ఉండేదని,ఆయనలో ఉన్న లక్షణాలు మనందరికి ఒక ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. బి.ఆర్.ఆర్‌తో ఉన్న అనుభవాలను సభాపతి వివరించారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన మహామనిషి అని కొనియాడారు. రానున్న భావితరాల వారికి బొడ్డేపల్లి రాజగోపాలరావు చేసిన సేవలు తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొదటి సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఆ రోజుల్లో ఆరు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా చేసిన ఘనత దివంగత ఎంపీ బిఆర్‌ఆర్‌కు దక్కిందన్నారు. వారి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి మార్గదర్శి అన్నారు. అటువంటి మహనీయునికి శతజయంతి ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి వేడుకల్లో భాగంగా జిల్లాలో విగ్రహాల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఉత్సవం ఘనంగా నిర్వహించేందుకు నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అనుమతులు వచ్చాయని, అలాగే నిర్వహణకు రూ.20లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు.జిల్లా, గ్రామ వార్డు స్థాయిలో ఈ ఉత్సవాలు జరుగుతున్నాయని, పాఠశాలల్లో, కళాశాలల్లో జూన్ 15, 16 తేదీల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎన్‌టిఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల మైదానంలో జూన్ 21న ముగింపు ఉత్సవం జరుగనుందని, ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో పండించిన ప్రతి గింజపై బొడ్డేపల్లి రాజగోపాలరావు పేరు రాసుకోవచ్చున్నారు. జిల్లాలో అన్ని వర్గాల, ప్రాంతాల ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్న ఈ శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమం ప్రభుత్వ యంత్రాంగం ఘనంగా ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆముదాలవలస ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, అలాగే చక్కెర కర్మాగారం ఏర్పాటుకు ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డేపల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, సువ్వారి గాంధీ, చింతాడ రవికుమార్, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, బొడ్డేపల్లి జ్యోత్స్న,మాజీ జెడ్పీటిసి బొడ్డేపల్లి మాధురి, మురళీధర్,పొట్నూరు సూర్యం,గురువెల్లి దామోదరరావు, చింతాడ రామ్మోహనరావు, సువారి నేతాజీ, అక్కులపేట సర్పంచ్ బొడ్డేపల్లి వసుమతి, బొడ్డేపల్లి గౌరీపతిరావు, లక్ష్మీనారాయణ, బొడ్డేపల్లి రాజగోపాలరావు కుటుంబ సభ్యులు, అక్కులపేట గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు రోడ్డు నిర్మించాలి



కోటబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త


కురుడు గ్రామంలోని ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు రోడ్డు నిర్మించాలని ఎంపీటీసీ చుక్క లోకనాధం ఎంపీడీఓ (ఎఫ్ఎసి) ఎస్.రాజేశ్వరమ్మకు బుధవారం వినతిపత్రం అందజేశారు. సరైన రోడ్డు నిర్మాణం లేక స్మశానవాటికకు వెళ్లుటకు ఇబ్బందులు పడుతున్నామని ఆ వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. ఎవరైనా మృతి చెందితే స్మశానవాటికకు తీసుకు వెళ్లే సమయంలో రోడ్డు మొత్తం బురదమయం కావడం వలన జారి పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. స్మశాన వాటిక నిర్మాణం మౌళిక సదుపాయాలైన విద్యుత్,షెడ్, ప్రహారీనిర్మాణం మంచినీటి సదుపాయం కల్పించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు. అలాగే కాలనీలో మురికి కాలువలు నిర్మించాలని, నిర్మించిన కాలువ పైకప్పులు ఏర్పాటు చేయాలని అన్నారు. కాలనీలో సిమెంట్ రోడ్లు నిర్మించాలని, కాని రోడ్డు ఇరువైపులా మురికి కాలువలు నిర్మాణం లేదన్నారు. ఫలితంగా వర్షాకాలంలో రోడ్డుపైన నీరు నిల్వలు ఉండడం వలన దోమలు, కీటకాలు ఆవాసాలుగా మారడం వలన నీరు కాలుష్యమై కాలనీవాసులు డయేరియా, కలరా డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడుతున్నామన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు రోగాల బారిన పడుతున్నారన్నారు. అధికారులు తక్షణం స్పందించి సదుపాయాలన్నీ కల్పించాలని ఆ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతి

కోటబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

మండలంలోని వాండ్రాడ పంచాయతీ నర్సింగపల్లి గ్రామ సమీపంలో గల రాళ్ల చెరువు గట్టు వద్ద గుర్తు తెలియని మహిళ బుధవారం మృతి చెందింది. మృతురాలు వయస్సు సుమారు 50 సంవత్సరాలు కలిగి నైటీ ధరించి ఉంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గడచిన రెండు మూడు రోజులుగా కంబకాయ గ్రామం చుట్టుప్రక్కల మతిస్థిమితం లేక తిరుగుతుందని అలా తిరుగుతూ అటు నుంచి ఇటు వచ్చి ఉండవచ్చునని మృతి చెంది ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఎస్సై షేక్ మహమ్మద్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళను గుర్తించిన వారు పోలీస్‌స్టేషన్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

శ్రీకాకుళం వార్త 25



## రైతు బజారులో ఏటిబిని ప్రారంభించిన జేసీ

### గుడ్డ సంచులను అందరూ సద్వినియోగం చేసుకోవాలి -ప్లాస్టిక్ సంచులకు స్వస్తి పలికి పర్యావరణాన్ని పరిరక్షించాలి



శ్రీకాకుళం, జూన్ 7, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచులను వీలైనంత వరకు తగ్గించి గుడ్డ సంచులను ప్రతి ఒక్కరూ వినియోగించుకో వాలని సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక రైతు బజారులో ఏటిబి (ఎనీ టైం బ్యాగ్) మెషిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీన మాట్లాడుతూ ప్రజల జీవనశైలీలో మార్పులు తెచ్చేందుకు అనేక కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించేందుకు ఎటిబిని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మెషిన్ ద్వారా గుడ్డతో తయారు చేసిన 8 కేజీల సరుకులు పట్టే బ్యాగులను రూ.10లు చెల్లించి పొందవచ్చన్నారు. ఈ బ్యాగు ధర రూ.20లు అయినప్పటికీ కాలుష్య నియంత్రణ మండలి సబ్సిడీతో దీన్ని రూ.10లకే అందిస్తుందని జేసీ వివరించారు. రైతు బజారుకు వచ్చే కొనుగోలుదారులకు ఇది ఎంతో సౌలభ్యంగా ఉంటుందని, రూ.10ల నోటు, రెండు రూ.5లు నాణేలు లేదా ఫోన్‌పే ద్వారా ఈ సంచులు పొందేలా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ సంచులను అపుడే కాకుండా మరలా వినియోగించుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఇటువంటి మెషీన్లను అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, సుమారు 15 వరకు వీటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లను వీలైనంత వరకు తగ్గించి గుడ్డ సంచులను అందరూ వినియోగించుకోవాలని, తద్వారా కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతామని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్.శంకర్ నాయక్, సహాయ ఇంజనీర్ బి.కరుణశ్రీ, నగరపాలకసంస్థ కమీషనర్ చల్లా ఓబులేసు, అర్బన్ మెడికల్ ఆఫీసర్ డా.యు.వి.వెంకటరావు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు కైలాసరావు, రైతుబజార్ ఎస్టేట్ అధికారి కె.రాజశేఖర్, సంఘ సేవలకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ మంత్రి వెంకటస్వామి, విక్రయ కొనుగోలుదారులు పాల్గొన్నారు.

## విధుల నుంచి స్వచ్ఛందంగా తప్పుకుంటున్న మర్రిపాడు ఎఫ్ఎ : ఎంపీడీఓ రాజీనామా దరఖాస్తు

సంతబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో గత వారం రోజులుగా హాట్ టాపిక్‌గా మారిన మర్రిపాడు ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గున్న సుదర్శనరావు ఎట్టకేలకు విధుల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై ధనము అనే మహిళా వేతనదారు ఇటీవల 1902 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే.ఈ మేరకు డ్వామా టెక్కలి ఎపీడీ మురళీకృష్ణ గ్రామంలో దర్యాప్తు నిర్వహించగా ఇంటిలిజెన్స్ అధికారులు సైతం ఈ అక్రమాలపై ఆరా తీశారు. ఈ నేపథ్యంలో సదరు ఫీల్డ్ అసిస్టెంట్ స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకోవడం కొసమెరుపు. వృద్ధ తల్లిదండ్రులు, ఆడపిల్లలుతో ఉన్న తాను మనస్థాపానికి గురై విధుల నుంచి తప్పుకుంటున్నట్లు ఎఫ్ఎ అందులో పేర్కొన్నారు.

## మంత్రి చొరవతో చకచకా కొనసాగుతున్న సచివాలయం పనులు

పలాస, జూన్ 7, ప్రభాతవార్త

మండలం బ్రాహ్మణతర్లా గ్రామ సచివాలయం పనులను పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టిబాబు, ఎంపీడీఓ రమేష్‌నాయుడు, సచివాలయం సిబ్బంది సచివాలయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీలైనంత త్వరలో సచివాలయం ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని పాత్రికేయులకు తెలిపారు.

## ఘనంగా వినాయక దేవాలయం ప్రతిష్ట



నందిగాం, జూన్ 7, ప్రభాతవార్త


గణేష్‌కాలనీలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్మించిన సిద్ధి వినాయక దేవాలయం ప్రతిష్ట మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. గత రెండు రోజులుగా పురోహితులు రేజోటి బోసుబాబు, మేడేపల్లి రమేష్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించి బుధవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్‌కాలనీ యూత్ ప్రజలు, గ్రామస్తులు, పలువురు ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నిర్మించిన ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి దంపతులను గణేష్ కాలనీ యూత్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కాలనీ యూత్ గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం భజన కార్యక్రమం చేపట్టారు.

## యువత సహాయ సహకారాలు అందించాలి

కోటబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

ఈ నెల 10న కోటబొమ్మాళిలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం కానున్న నేపథ్యంలో యువత బాధ్యతాయుతంగా ముందుకు వచ్చి ప్రారంభోత్సవానికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం కోటబొమ్మాళిలో నియోజకవర్గం యువతతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, సిమ్మ సింహాచలం, యువకులు పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ అభినందన సభలో పాల్గొన్న రెడ్డి శాంతి



పాతపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

పాతపట్నం నీలమణి దుర్గ అమ్మవారి సప్తవర్ష ఘట మహోత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పాతపట్నం శ్రీనివాస కల్యాణ మండపంలో నిర్వహించిన విజయోత్సవ అభినందన సన్మాన సభ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించిన కలెక్టర్ శ్రీకేష్ బి.లాట్కర్, సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, అలాగే పారిశుధ్య, త్రాగునీటి బాధ్యతలు భుజస్కంధాలపై మోపి ఆహర్నిశలు శ్రమించిన బి.నారాయణ మూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వివిధ విభాగాలను సమన్వయం చేస్తూ పాతపట్నం గ్రామదేవత పెద్ద పండుగలు ఇంతటి ఘన విజయం సాధించుటకు మిక్కిలి కృషి చేసిన పలు శాఖల ఉద్యోగులు మరియు వర్కర్లను శాసన సభ్యులు రెడ్డి శాంతి దుశ్శాలువతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివిధ శాఖల ద్వారా ఈ ఉత్సవాల నిర్వహణకు 1.30 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందేలా, ఉత్సవాలు ఘనంగా పూర్తయిన వరకు విశేష సేవలందించిన స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతిని, పాతపట్నం గ్రామ ప్రజలందరి తరపున ఉత్సవ కమిటీ సభ్యులు రెడ్డి శాంతిని దుశ్శాలువతో ఘనంగా సత్కరించి నీలమణి దుర్గ అమ్మవారి జ్ఞాపకను అందజేశారు.

## నౌపడ వైద్యాధికారిణి విధులకు డుమ్మా

### డమ్మీ సెలవు చీటీలతో విధులకు టోకరా - మూడు రోజుల సంతకం ఒకే రోజు పెట్టిన వైనం



సంతబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారినిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఓ.పరిమళ ఆది,సోమ, మంగళ మూడు రోజులు డ్యూటీకి డుమ్మాకొట్టి డ్యూటీలో ఉన్నట్లుగా బుధవారం సంతకాలు పెట్టిన వైనం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే మండలంలో తీర ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు పని చేస్తున్నారు. అందులో డిడిఓగా ఉన్న వైద్యాధికారిణి ఓ.పరిమళ 3వ తేదీ శనివారం విధులకు హాజరయ్యారు. ఆదివారం ఆసుపత్రికి రానప్పటికి సోమవారం 5వ తేదీన సెలవు తీసుకుంటున్నట్లు ఒక డమ్మీ సెలవుచీటీ సమర్పించారు.ఆ సెలవు చీటీలో ఒకరోజు మాత్రమే సెలవు పెడుతున్నట్లుగా ఉన్నప్పటికీ మంగళవారం అనగా 6వ తేదీన కూడా వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ విధులకు డుమ్మా కొట్టారు. అయితే 7వ తేదీన బుధవారం వైద్యాధికారిని డాక్టర్ పరిమళ మధ్యాహ్నం విధులకు హాజరై 5వ తేదీన సెలవు పెట్టినప్పటికి 4, 5, 6, 7 తేదీల్లో సంతకాలు హాజరు రిజిస్టర్‌లో పెట్టడం విశేషం. అయితే గత కొద్దిరోజులుగా ఈ పిహెచ్‌సిలో ఇదే తంతు జరుగుతున్నట్లు తెలుస్తోంది. విధులకు డుమ్మా కొట్టి హాజరైనట్లు సంతకాలు పెట్టినప్పటికీ ఎక్కడెక్కడ నుంచో ముఖ హాజరు వేసుకున్నప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. దీనిపై వివరణకు డిప్యూటీ డిఎంహెచ్ఓ లక్ష్మీ తులసికి వివరణ కోరగా ఆమె మెడికల్ లీవ్‌లో ఉన్నట్లు తెలిపారు. విధులకు హాజరు కాకుండానే ముఖ హాజరు వేసుకోవడం, హాజరు రిజిస్టర్‌లో ఒకేసారి సంతకాలు పెట్టారా లేదని ఉన్నతాధికారులు నిర్ధారించేందుకు పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేస్తే నిజనిజాలు బయట పడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి విధులకు డుమ్మా కొడుతున్నా పేదలకు వైద్యసేవలు అందించకుండా ఉన్నప్పటికి పట్టించుకునే నాధులే కరువయ్యారని పలువురు అంటున్నారు. విధులకు రాని రోజుల్లోను హాజరు పట్టికలో విధులకు వచ్చినట్లు సంతకాలు చేసి జీతం తీసుకోవడం కొసమెరుపు. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై డిఎం అండ్‌హెచ్ఓ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సెమీస్‌కు దూసుకువెళ్లిన స్వియాటెక్

**పారిస్:** ఫ్రెంచ్‌ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో మహిళల టెన్నిస్ నెంబర్‌వన్ ఇగా స్వియాటెక్ సెమీస్‌కు దూసుకుపోయింది. హ్యాట్రిక్‌ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌పై కన్నేసిన స్వియాటెక్ దానిని సొంతంచేసుకోడానికి మరో రెండడుగుల దూరంలో ఉంది. బుధవారం క్వార్టర్‌ఫైనల్‌లో ఆరోసీడ్ అమెరికాకు చెందిన కోకోగాఫ్‌పై 6-4, 6-2 వరుససెట్లలో గెలిచింది. మ్యాచ్‌లో ఒక ఏస్ సంధించిన స్వియాటెక్ నాలుగుబ్రేక్‌పాయింట్స్ సాధించగా రెండు ఏస్‌లు సంధించడంతోపాటు రెండు డబుల్ ఫాల్ట్స్‌చేసిన కోకోగాఫ్ ఒకే ఒక్కబ్రేక్‌పాయింట్ సాధించింది. మరో క్వార్టర్‌లో బ్రెజిల్‌కు చెందిన హదాద్ మయియా ట్యునీషియాకు చెందిన జెబర్‌పై 3-6, 7-6, 6-1తో గెలిచి సెమీస్‌కు ప్రవేశించింది. గురువారం జరిగే సెమీస్‌లోబ్రెజిల్‌కు చెందిన హదాద్ మయియాతో స్వియాటెక్ తలపడుతుంది.



## సోహమ్‌ను అండర్సన్‌గా పొరబడిన హార్షాబోగ్లే

**లండన్:** క్రికెటర్లతో సమానంగా పాపులారిటీ సంపాదించిన కామెంటేటర్లలో హర్షాభోగ్లే నంబర్‌వన్ అని చెపాల్సిందే. తన వ్యాఖ్యానంతో ఆకట్టుకునే బోగ్లేకు ఇంటాబయటా కూడా ఫాన్స్ ఎక్కువే. తాజాగా ఓవల్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌కు వ్యాఖ్యాతగా వచ్చాడు. అయితే 61 ఏళ్ల హర్షాభోగ్లే జేమ్స్ ఆండర్స్ విషయంలో గందరగోళానికి గురయ్యాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్‌ప్రారంభానికి ముందు టీమిండియా బౌలింగ్‌క్యాంప్‌లో జేమ్స్ ఆండర్సన్‌ప్రత్యక్షం అంటూ పేర్కొన్నాడు. టీమిండియా బౌలర్లకు బౌలింగ్‌లో టిప్స్ ఇచ్చినట్లు వ్యాఖ్యానించాడు. కానీ రియాల్టీలో ఆతడు జేమ్స్ ఆండర్సన్‌కాదు. సోహమ్‌దేశాయ్. ప్రస్తుతం టీమిండియాకు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్‌కోచ్‌గా ఉన్నాడు. సైడ్ యాంగిల్‌లో సోహమ్ జేమ్స్ ఆండర్సన్‌లాగే ఉంటాడు. అందుకే బోగ్లే అదేంటి ఆండర్సన్ టీమిండియా క్యాంప్‌లో ఏంచేస్తున్నాడని కన్ఫ్యూజన్‌కు గురయ్యాడు. కాసేపటి తర్వాత విషయం తెలుసుకుని నాలుక కరుచుకన్న హర్షా తన తప్పిదాన్ని సరిదిద్దుకున్నాడు.



# ఒడిశా రైలుప్రమాద మృతులకు ఆసీస్, టీమిండియా జట్ల సంతాపం

### నల్లబ్యాడ్జీలు ధరించి మ్యాచ్‌కు హాజరు

**లండన్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్‌కు ముంచేతికి నల్లటి బాండ్స్ ధరించి టీమిండియా జట్టు హాజరయింది. ఒడిశా రైలు ప్రమాద మృతులకు సంతాపంగా రెండుజట్ల ఆటగాళ్లు,మ్యాచ్ అధికారులు ఇలా నల్ల బ్యాడ్జీలు, నల్లటి బాండ్లు ధరించి రైలుప్రమాద మృతులకు నివాళులర్పించారు.
మ్యాచ్‌ప్రారంభించే ముందు జాతీయ గీతం ఆలపించే సమయంలో రెండునిమిషాలపాటు మౌనం కూడా పాటించారు. ఈనెల 2వ తేదీ ఒడిశాలో మూడురైళ్ల ఢీకొన్ని ఘోర ప్రమాదంచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 288 మంది ప్రాణాలు కోల్పోగా వెయ్యిమందికిపైగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించి నివాళులర్పించి మౌనం పాటిస్తున్న టీమిండియా ఫోటోను బిసిసిఐ విడుదలచేసింది. కాగా ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్, వాతావరణపరిస్థితు లనేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నట్లు కెప్టెన్ రోహిత్‌శర్మ చెప్పాడు.
వికెట్ పేసర్లకు అనుకూలంగా ఉండటంతో ఏకైక స్పిన్నర్‌తో బరిలోకి వస్తున్నట్లు రోహిత్ చెఆప్పడు. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్‌ను జట్టుకూర్పులోభాగంగానే పక్కనపెట్టా మన్నాడు. ఎక్స్‌ట్రాపేసర్ శార్దూల్‌ఠాకూర్ బరిలోకి దిగితే మూడో పేసర్‌గా ఉమేష్ యాదవ్ తుదిజట్టులో చోటు దక్కించుకున్నాడు. కీపర్‌గా కెఎస్‌భరత్‌ను ఒకేచేసిన టీమ్ ఇషాన్‌కిషన్‌ను పక్కనపెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు మహ్మద్‌సిరాజ్ దిమ్మతిరిగే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లోనే ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను కీపర్‌క్యాచ్‌గా పెవిలియన్‌కు పంపించాడు. క్రీజులోకి వచ్చిన మార్నస్ లబుషేన్‌తో కలిసి వర్నార్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు.

## రెండుపిచ్‌లు సిద్ధం చేసిన ఐసిసి

**లండన్:** ఓవల్‌వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌కోసం ఐసిసి రెండు పిచ్‌లను సిద్ధంచేసింది. ఏదైనా అనుకోని ఘటన వల్ల మ్యాచ్‌మధ్యలో ఆగిపోతే అనే అనుమానంతోనే రెండుపిచ్‌లు తయారుచేసింది. అయితే కేవలం ముందుజాగ్రత్తకోసం మాత్రమేనని ఐసిసి చెపుతోంది. లండన్‌లోప్రస్తుతం ఆయిల్ నిరసనలు భారీ స్థాయిలో జరుగుతున్నాయి. ఈనిరసనకారులు ఓవల్‌స్టేడియంలో మ్యాచ్ ఆడే సమయంలో అడ్డంకులు కలిగిస్తే అన్న అనుమానంతో మ్యాచ్‌మధ్యలో పిచ్‌మార్చాల్సి వస్తే అందుకు అనుగుణంగా ఐసిసి రెండుపిచ్‌లు తయారుచేసింది. భారత్, ఆస్ట్రేలియా జట్లకుముందుగానే ఐసిసి వివరించింది. ఒకవేళ వేదిక మార్చాల్సివస్తే అంపైర్లు ఇద్దరు కెప్టెన్లతో చర్చించి ఒక నిర్ణయం వెల్లడిస్తారని ఐసిసివివరించింది. ఈక్రమంలో సడెన్‌గా పిచ్‌మార్చడంవల్ల ఒక జట్టుకు అనవసరంగా మేలు జరగకుండా చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. రెండు పిచ్‌లలో కొన్ని భేదాలు ఉన్నప్పటికీ దాదాపుగా ఒకేలా బౌలర్లకు సహకరిస్తాయని కూడా తెలుస్తోంది. ఐసిసి భయపడుతున్న ఘటనలు ఇక్కడ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే రెండోపిచ్ అవసరం ఉండదని అక్కడి ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. జస్ట్ స్టాఫ్ ఆయిల్ నిరసనకారులనుంచి ఇబ్బందులు రావచ్చని ముందుగానే అంచనావేస్తున్నారు. ఆసీస్‌టీమ్ బస్సు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దీనితో శిక్షణకోసం సరైన సమయానికి సైతం రాలేకపోయింది. పోలీసులు రంగంలోకి దిగిట్రాఫిక్ క్లియర్‌చేయడంతో ఆసీస్‌జట్టు ఓవల్‌కు చేరుకోగలిగింది. గతవారం ఐర్లాండ్ టెస్టుమ్యాచ్ ఆడేందుకు లార్డ్స్‌కువెళుతున్న ఇంగ్లండ్ టీమ్‌కు సైతం ఈ ఆందోళనకారులు ఇలాగే అడ్డుతగిలారు. వీటినుంచి అధిగమించేందుకే ఇపుడు రెండుపిచ్‌లను సిద్ధంచేసినట్లు సమాచారం.






## పాండ్యా కెప్టెన్సీలో కివీస్ టి20 సిరీస్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ముగిసిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళుతోంది. జులై 12నుంచి ఆగస్టు 13వరకూ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టి20లు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈపర్యటనకు సంబంధించిన షెడ్యూలును వెల్లడించారు. ముందుగా 12-16 తేదీలమధ్య తొలిటెస్టు, జులై 14-20మధ్య రెండోటెస్టు జరుగుతుంది. ఈ రెండు టెస్ట్‌మ్యాచ్‌లకు ట్రిడాడ్‌లోని డొమినికా, బ్రియాన్‌లారా క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నాయి. మూడు వన్డేల సిరీస్ జులై 27నుంచి రెండో వన్డే జులై 29, మూడో వన్డే ఆగస్టు 1న జరుగుతుంది. ఐదు టి20ల సిరీస్ ఆగస్టు 4నుంచి 13వరకూ జరుగుతుంది. ఆగస్టు నాలుగు, ఆరు, ఎనిమిది, 12, ఆగస్టు 13న టి20 మ్యాచ్‌లు జరుగుతాయి. వెస్టిండీస్ పర్యటనలోభారత్ ఆడే మూడు సిరీస్‌లను ఓటిటి ప్లాట్‌ఫామ్ జియోసినిమా ఉచితంగా ప్రసారంచేస్తుంది. ఈ ఏడాది వన్డే ప్రపంచకప్, టెస్టుఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కోసం వన్డేలు టెస్టుమ్యాచ్‌ల్లో రోహిత్ సారథ్యంలోపూర్తిస్థాయి జట్టుతో టీమిండియా బరిలోకి దిగుతుంది. అయితే టి20 సిరీస్‌కు మాత్రం హార్ధిక్‌పాండ్యా సారథ్యం తీసుకుంటాడని అంచనా.

## ఈముగ్గురూ రాణించకపోతే కెరీర్ క్లోజ్!




**లండన్:** ప్రతిష్టాత్మకంగా ఆరంభం అయిన ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో ఈముగ్గురు స్టార్లు విజృంభించి ఆడాల్సి ఉంటుంది. ముందుగా బౌలింగ్ ఎంచుకున్న ఈమ్యాచ్‌లో రాణించకపోతే ముగ్గురు టీమిండియా ప్లేయర్ల కెరీర్ ముగిసినట్లేనని క్రికెట్ పండితులు హెచ్చరిస్తున్నారు. మహ్మద్‌సిరాజ్ అద్భుతమైన ఫామ్‌తో టీమిండియాలోకి దూసుకొచ్చాడు. దీనితో ఉమేష్‌యాదవ్ స్థానం ప్రమాదంలోపడింది. అయితే టీమిండియా పేస్‌గుర్రం జస్‌ప్రీత్‌బుమ్రా గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. ఈక్రమంలో ఉమేష్‌కు ఛాన్స్ వచ్చింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో చివరి రెండు టెస్టుల్లో ఆడిన ఉమేష్ కేవలం మూడు వికెట్లే తీసుకున్నాడు. పేసర్లకు అనుకూలించే ఇంగ్లండ్‌లోకూడా ఆతడు ఫెయిలయితే ఇక బుమ్రా వచ్చాక ఆతనికి జట్టులో చోటు దక్కడం మరింత కష్టంగా మారుతుంది. అజింక్యారహానె విదేశాల్లో భారత్‌తరపున ఆడి అద్భుతంగా రాణించాడు. గత ఏడాద ఇజనవరిలో దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత ఆతడిని జట్టులోనుంచి తీసేసారు.
వరుసగా విఫలం అవుతున్న ఆతడు మళ్లీ దేశవాళీల్లో సత్తాచూపించాలి. ఈక్రమంలోనే ఇరానీ ట్రోఫీలు అదరగొట్టిన రహానే ఇటీవల ఐపిఎల్‌లో కూడా చెలరేగిపోయాడు. దీనితోమళ్లీ టీమిండియాలోకి వచ్చాడు. ఈమ్యాచ్‌లో విఫలం అయితే రహానె కెరీర్ ముగిసినట్లే. ఆస్థానం భర్తీకోసం శ్రేయస్ అయ్యర్ రెడీగా ఉన్నాడు. ఇక శార్దూల్‌ఠాకూర్ విషయానికి వస్తే 2018 టెస్టుల్లో అరంగేట్రంచేసాడు. విదేశాల్లో ఆడుతున్న సిరీస్‌లకు మాత్రమే ఆతడిని ఎంపికచేస్తూ రావడంతో ఇప్పటివరకూ కేవలం ఎనిమిది మ్యాచ్‌లే ఆడాడీ ఆల్‌రౌండర్. డబ్ల్యుటిసి ఫైనల్ జీవితంలో ఒకే ఒక్కసారి దక్కిన అవకాశం అని శార్దూల్‌చెప్పాడు. ఇప్పటివరకూ ఆతను ఓవల్‌స్టేడియంలో ఒక్కమ్యాచ్ మాత్రమే ఆడాడు. ఆ మ్యాచ్‌లో 117 పరుగులుచేయడంతోపాటుమూడు వికెట్లు తీసాడు. ఇపుడు రాణిస్తే ఆతని టెస్టుకెరీర్‌కు కావలిసినంతగా బూస్టప్ అందుతుంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ద్రవ్యోల్బణం దిగొస్తున్న నేపథ్యంలో కేంద్ర బ్యాంకు కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించే అవకాశం ఉందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. మే నెలలో చైనా ఎగుమతులు పడిపోయాయన్న వార్తల నేపథ్యంలో ఆసియా సూచీలు కూడా బుధవారం మిశ్రమంగా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 350.08 పాయింట్లు లాభపడి 63,142.96 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 127.40 పాయింట్లు పెరిగి 18,726.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ. 82.54 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు క్షీణించాయి.



గుజరాత్‌లో 40 మెగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిమిత్తం కెపిఐ ఎనర్జీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందింది. దీంతో కంపెనీ షేరు 1.88 శాతం పెరిగి రూ.539.50కి చేరింది. ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలో కలిపి 11.1 శాతం సుజ్లాన్ ఎనర్జీ షేర్లు చేతులు మారాయి. దీంతో కంపెనీ షేరు విలువ 17.62 శాతం పెరిగి రూ. 14.35కు చేరింది.

## ఆధార్‌తో గూగుల్‌పే పేమెంట్స్

**ముంబై, జూన్ 7:** గూగుల్‌పే యూజర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఆధార్‌తో యుపిఐ చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు యూజర్లు గూగుల్‌పే యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. ఆధార్ ఆధారిత యుపిఐ ఆన్‌బోర్డింగ్ విధానం ద్వారా గూగుల్‌పే యూజర్లు డెబిట్ కార్డు లేకుండానే తమ యుపిఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు. కోట్లాది మంది యుపిఐ చెల్లింపులను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇది చాలా మంది వినియోగదారులకు యుపిఐ ఐడీలను సెటప్ చేసుకునేందుకు, డిజిటల్ చెల్లింపులు చేయడానికి ఈ ఫీచర్ వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు.




ఆధార్‌తో యుపిఐ పేమెంట్ అవకాశం ప్రస్తుతానికి ఎంపిక చేసిన కొన్ని బ్యాంకుల కస్టమర్లకు మాత్రమే ఉండగా త్వరలో మరిన్ని బ్యాంకులు ఈ సదుపాయాన్ని తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆధార్ ద్వారా యుపిఐ చెల్లింపులను వినియోగించుకోవాలంటే ఆధార్, బ్యాంకులో నమోదు చేసుకున్న ఫోన్ నంబర్ ఒకటే అయి ఉండాలి. అలాగే బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. గూగుల్ పే యాప్‌లో వినియోగదారులు డెబిట్ కార్డు లేదా ఆధార్ ఆధారిత యుపిఐ నమోదును ఎంపిక చేసుకోవచ్చు. ఆధార్‌ని ఎంచుకుంటే నమోదు ప్రక్రియను ప్రారంభించడానికి వారి ఆధార్ నంబర్‌లోని మొదటి ఆరు అంకెలను నమోదు చేయాలి. ప్రామాణీకరణ దశను పూర్తి చేయడానికి ఆధార్, బ్యాంకు నుంచి వచ్చిన ఒటిపిలు నమోదుచేయాలి. తర్వాత ప్రక్రియను బ్యాంకు పూర్తి చేశాక యుపిఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు.

## కృత్రిమ మేధలో టిసిఎస్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 7:** వ్యాపారాల్లో కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతల ప్రాధాన్యం పెరుగుతోందని ఐటి దిగ్గజం టిసిఎస్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు. అలాగే క్లౌడ్, ఐఒటి వంటి వాటిలో ఉన్న శక్తిని కంపెనీలు అందిపుచ్చుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టిసిఎస్ ఆయా సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. షేర్‌హోల్డర్లకు రాసిన లేఖలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య రంగంలో అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ తెలిపారు. అయినప్పటికీ, టిసిఎస్ 17.6శాతం వృద్ధి సాధించిందని వెల్లడించారు. అలాగే 34.1 బిలియన్ డాలర్లు విలువ చేసే ఆర్డర్లతో గత సంవత్సరాన్ని బలంగా ముగించామని పేర్కొన్నారు. పరిశ్రమలు, వ్యాపారాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా టిసిఎస్ ఏఐ సాంకేతికతలో పెట్టుబడులు పెడుతోందని చంద్రశేఖరన్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్త సాంకేతికతలు, ఆవిష్కరణల్లో గణనీయ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే ఐటి ఇండస్ట్రీ వృద్ధికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏఐ ఆధారిత ఉత్పత్తులపై టిసిఎస్ దృష్టిసారించిందని పేర్కొన్నారు. 5జి, ఐఒటి, జనరేటివ్ ఏఐ, వర్చువల్ రియాలిటీ, మెటావర్స్, డిజిటల్ ట్విన్ వంటి కొత్తతరం సాంకేతికల్లో రానున్న రోజుల్లో పెట్టుబడులు భారీ ఎత్తున పెరుగుతాయని చంద్రశేఖరన్ అంచనా వేశారు. మరోవైపు వీటికి అనుగుణంగా తమ ఉద్యోగుల నైపుణ్యాలను పెంపొందిస్తామని తెలిపారు. ఇటీవలే కంపెనీని వీడిన సిఇఒ రాజేశ్ గోపీనాథన్‌కు ఈ సందర్భంగా చంద్రశేఖరన్ కృతజ్ఞతలు తెలిపారు. కంపెనీ వృద్ధిలో ఆయన పాత్రను కొనియాడారు.




## బిఎస్‌ఎన్‌ఎల్ పరిరక్షణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, జూన్ 7:** భారత టెలికం రంగంలో ప్రస్తుతం అతి పెద్ద పోటీ కొనసాగుతోంది. ఒకప్పటిలా కాకుండా ఇప్పుడు కంపెనీల సంఖ్య భారీగా తగ్గింది. ప్రధానంగా పోటీ రెండు, మూడు కంపెనీల మధ్యనే కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రైవేటు టెలికం ఆపరేట్లకు గట్టిపోటీ ఇచ్చేందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్‌ఎన్‌ఎల్ వేగంగా దూసుకొస్తోంది. ఇప్పటికే 4జి సేవలను ప్రారంభించిన సంస్థ సేవల నాణ్యతను పెంచుకునేందుకు టాటాలకు చెందిన టిసిఎస్‌తో జతకట్టింది. టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇదే క్రమంలో బిఎస్‌ఎన్‌ఎల్ ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. ఇందుకుగాను కేంద్ర మంత్రివర్గం 89,047 కోట్ల రూపాయలతో అతిపెద్ద పునరుద్ధరణ ప్యాకేజీని ఆమోదించిందని ఒక నివేదిక వెల్లడించింది. అత్యంత విశ్వసనీయమైన వ్యక్తుల నుంచి అందిన సమాచారం మేరకు ఈ వివరాలు వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు.




దీనికి ముందు అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలి కమ్యూనికేషన్స్ కంపెనీ మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్‌ని మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కూడా తెలిపింది. ఈ క్రమంలో దేశంలో బిఎస్‌ఎన్‌ఎల్ తన 4జి నెట్‌వర్క్ విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఐటిఐకి 3,889 కోట్ల రూపాయలు విలువైన ముందస్తు కొనుగోలు ఆర్డర్‌ని అందచేసింది.

## టొరెంట్ పవర్‌కు జాక్‌పాట్..

**ముంబై, జూన్ 7:** ప్రముఖ పునరుత్పాదక శక్తి సంస్థ టొరెంట్ పవర్ ఇప్పుడు స్టోరేజ్ సొల్యూషన్స్ స్పేస్‌లోకి ప్రవేశించింది. 3 హైడ్రో ప్రాజెక్టుల కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో టొరెంట్ పవర్ షేర్లు రికార్డుస్థాయిలో దాదాపు 9శాతం మేర లాభపడ్డాయి. 5,700మెగావాట్ల సామర్థ్యం గల 3 పంప్డ్ స్టోరేజీ హైడ్రో ప్రాజెక్ట్‌ల కోసం ఈ ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది. 'ఈ ప్రాజెక్టుల పెట్టుబడి సుమారు 27 వేల కోట్లు. నిర్మాణ కాలంలో సుమారు 13,500 మందికి ఉపాధిని కల్పిస్తాయి. వీటిని 5 సంవత్సరాల వ్యవధిలో అమలు చేయాలని టొరెంట్ భావిస్తోంది' అని ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ తెలిపింది. ఈ వార్తల నేపథ్యంలో టొరెంట్ పవర్ ఇంట్రాడే డీల్స్‌లో 8.8శాతం పెరిగి రికార్డు గరిష్టస్థాయి 666కి చేరుకుంది. దీంతో జనవరి 30, 2023న నమోదైన యేడాది కనిష్టస్థాయి 430.90 కంటే 54 శాతం ఎక్కువగా ఉన్నట్లయింది. గత యేడాదిలో 33శాతం, 2023 నుంచి ఇప్పటి వరకు 35శాతం స్టాక్ పురోగమించింది. మే తర్వాత జూన్‌లో ఇప్పటి వరకు 19శాతానికిపైగా పెరిగింది. రాయ్‌గఢ్ జిల్లాలోని కర్జాత్‌లో 3వేల మెగావాట్లు, పుణె జిల్లాలోని మావల్‌లో 1,200 మెగావాట్లు, జున్నార్‌లో 1,500 మెగావాట్లతో టొరెంట్ గుర్తించిన మూడు ప్రదేశాలలో ఈ ప్రాజెక్టులను అమలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రోజువారీ ప్రాతిపదికన కనీసం ఆరు గంటల ఎనర్జీ స్టోరేజ్‌ను అందించే విధంగా ఈ ప్రాజెక్టులు రూపొందించబడినట్లు వెల్లడించింది.




## భారత్ అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్

**ముంబై, జూన్ 7:** ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు వ్యాపారాలను టాటా గ్రూప్ కలిగి ఉంది. దేశంలో పురాతనమైన వ్యాపారసంస్థల్లో ఒకటిగా ఉన్న టాటాలు సమాజానికి సంపదను తిరిగి ఇచ్చేందుకు తమ లాభాలను వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో భారతదేశపు అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్ తనస్థానాన్ని నిలుపుకుంది. బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం టాటా గ్రూప్ 26.4 బిలియన్ డాలర్ల విలువతో అత్యంత విలువైన బ్రాండ్‌గా నిలిచింది. ఇదే క్రమంలో దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ రెండో స్థానాన్ని నిలబెట్టుకుంది. కరోనా తర్వాత అనిశ్చిత రాజకీయ భౌగోళ పరిస్థితుల్లో దేశంలోని టాప్-100 అత్యంత విలువైన బ్రాండ్‌లు సమిష్టిగా వృద్ధిని ప్రదర్శించాయి. టాటా గ్రూప్ బ్రాండ్ విలువ గత సంవత్సరంతో పోలిస్తే 10.3 శాతం పెరిగి 26.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంత అత్యధిక విలువను సాధించిన మొదటి కంపెనీ ఇది. ప్రపంచవ్యాప్తంగా టాప్-500 కంపెనీల జాబితాలో నిలిచిన ఏకైన భారతీయ బ్రాండ్‌గా టాటా గ్రూప్ నిలిచింది. సాంకేతిక వినియోగం ద్వారా గత రెండేళ్లలో టాటా గ్రూప్ వ్యూహాత్మక పరివర్తనకు గురైందని బ్రాండ్ ఫైనాన్స్ డైరెక్టర్ సావియో డిసౌజా తెలిపారు. ఇదే క్రమంలో దేశంలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఇన్ఫోసిస్ అనిశ్చితుల మధ్య రెండవ స్థానాన్ని కొనసాగించింది. ఇదే సమయంలో మహీంద్రా గ్రూప్ టాప్-10 అత్యంత విలువైన బ్రాండ్‌ల జాబితాలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో మహీంద్రా గ్రూప్ 7 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో ఏడవ స్థానంలో నిలిచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.